ninadam.in

# నినాదం

తెలుగు దినపత్రిక

నిఖార్సైన జర్నలిజం

శనివారం, అక్టోబర్ 18, 2025 | సంపుటి - 22 | సంచిక 28 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

# మండలానికో లైసెన్స్‌డ్ సర్వేయర్

- భూపరిపాలనలో మరో ముందడుగు
- 19న సీఎం చేతులమీదుగా లైసెన్సుల పంపిణీ
- ఖాళీ సర్వేయర్ పోస్టులు భర్తీ చేస్తాం
- అత్యాధునిక పరికరాలను అందుబాటులోకి తెస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





తెలంగాణ ప్రజలకు ముఖ్యంగా రైతాంగానికి మెరుగైన సేవలను అందించడానికి, రాష్ట్రంలో భూములకు సంబంధించిన అనేక పంచాయితీలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా గ్రామ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఇప్పటికే గ్రామపాలనాధిక(జీపీవో)ను అందుబాటులోకి తీసుకురాగా తాజాగా క్షేత్రస్థాయిలో ప్రజలకు సులభంగా భూ సేవలు అందేలా ప్రతి మండలానికి కనీసం 4 నుంచి 6 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు.

**హైదరాబాద్, అక్టోబరు17 (నినాదం):**

ఈ నెల 19వ తేదీన శిల్ప కళావేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శిక్షణ పొందిన లైసెన్స్‌డ్ సర్వేయర్లకు లైసెన్సులు పంపిణీ చేయనున్న ట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసుకువచ్చిన భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ సమయంలో భూమి సర్వే మ్యాప్‌ను జత పరచడం తప్పనిసరి చేసిన నేపథ్యంలో సర్వే విభాగం పాత్ర మరింత క్రియాశీలం కానుందన్నారు. భూభారతి చట్టంలో పేర్కొ న్నవిధంగా ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే ప్రస్తుతం ఉన్న 350 మంది సర్వేయర్లు సరిపోరని, మరికొంత మంది సర్వేయర్లు అవసరమవుతారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఒక వైపు లైసెన్స్‌డ్ సర్వేయర్లను తీసుకోవడం, మరోవైపు సర్వే విభాగంలో ఖాళీగా ఉన్న సర్వేయర్ పోస్టు లు భర్తీచేయడం, ఇంకో వైపు భూముల సర్వేకు అవసరమైన అత్యాధునిక పరికరా లను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

▸▸తరువాయి 2లో





# సిద్దిపేట గ్యాంగ్..

- రేషన్ బియ్యం స్మగ్లింగ్ • వేలాది క్వింటాళ్ల బియ్యం కామారెడ్డికి
- నిరంతర రవాణా, గుల్లవుతున్న ఖజానా • సర్కారు సన్నబియ్యం సంస్కరణకు తూట్లు
- ప్రత్యేక నిఘా పెట్టి ఆటకట్టించాలని డిమాండ్ • గన్నేరువరంలో ఓ వాహనం పట్టివేత

**సిద్దిపేట ప్రతినిధి,అక్టోబరు 17(నినాదం):**

నిరుపేదల సౌలభ్యంకోసం దొడ్డుబియ్యాన్ని సర్కారు సన్నబియ్యం పథకంగా సంస్కరించినా స్మగ్లర్ల మూలంగా ఆ సంకల్పం నేరవేరలేదు. సివిల్ సప్లై అధికారుల సహకారమో,తినటంపట్ల కొన్ని మేజర్ పట్టణ ప్రాంత లబ్దిదారుల నిరాసక్తతో గానీ ఈ రేషన్ స్మగ్లర్లకు మాత్రం సన్నబియ్యం స్కీమ్ సైతం జేబులు నింపుతోంది.గతంలోవలె కాకుండా మెజారిటీ ప్రాంతాల్లో ఈ దందా బందయినా, దీంట్లో ఆరితేరి కరుడుగట్టిన మాఫియా ఉన్న చోటమాత్రం సదరు అక్రమ రవాణా నిత్యం వర్ధిల్లుతోంది. వాటిల్లో ప్రముఖంగా సిద్దిపేట గ్యాంగ్ చాలా యాక్టివ్ గా ఉంది. ఇక్కడి తంతుపై నినాదం ప్రత్యేక కథనం..

## బయటపడని భారీదందా..

సిద్దిపేట జిల్లా కేంద్రం,దానిపరిసర ప్రాంతాల్లో సొంత రైస్ మిల్లులు గల కొందరు, మరికొందరితో కలిసి ఓ ముఠాగా ఏర్పడ్డారు. జిల్లా,దాని పరిసరాన గల భువనగిరి,గజ్వేల్,హుస్నాబాద్, హైదరాబాద్ సహా మొదలగు ప్రాంతాలనుండి తౌలుత బియ్యాన్ని సేకరిస్తారు. అలా సేకరించి పెద్ద మొత్తంలో నిల్వచేసిన బియ్యాన్ని కామారెడ్డికి తరలిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే జిల్లా సరిహద్దున గల గన్నేరువరంలో



శుక్రవారం ఉదయం 55 క్వింటాళ్ల రేషన్ బియ్యం గల ఓ వాహనం పట్టుబడింది. అందులోగల కాశింపేటకు చెందిన బొజ్జ రాజు అనే వ్యక్తి బియ్యాన్ని సిద్దిపేటకే తరలిస్తున్నానని విచారణలో తెలపటం సిద్దిపేట రేషన్ స్మగ్లింగ్ కు సాక్ష్యంగా నిలిచింది. పై పరిణామాల



శుక్రవారం గన్నేరువరంలో పట్టుబడ్డ సిద్దిపేటకు వెళ్లే వాహనం

నేపథ్యంలో సిద్దిపేట రేషన్ స్మగ్లర్లకు కేంద్రంగా మారింది. నాన్ స్టాప్ గా బియ్యం స్మగ్లింగ్ కు పాల్పడుతున్న ఈ ముఠాసభ్యులెవరు, వీరిలో ఎవరెవరి పాత్ర ఎంతా,ఎవరెవరు వీరికి సహకరిస్తున్నరు అనే మొదలగు

**మరిన్ని వివరాలు నినాదం తర్వాతి సంచికలో..**

# రూ.110 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి స్వాధీనం

## ఆక్రమణ చెరనుంచి రక్షించిన హైడ్రా



**హైదరాబాద్,అక్టోబరు17 (నినాదం):**

హైడ్రా మరో భూమికి విముక్తి కలిగించింది. గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని కుల్సుంపురాలో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. 1.30 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. రూ.110 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడిరది. ప్రజావసరాలకు ఈ భూమిని వినియోగించాలని గతంలో ప్రభుత్వం భావించింది. మరోవైపు అశోక్ సింగ్ అనే వ్యక్తి దీన్ని తన భూమిగా చెబుతున్నాడు. ఈక్రమంలో సిటీ సివిల్ కోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ భూమిలో ఇప్పటికే రెండు సార్లు రెవెన్యూ అధికారులు ఆక్రమణలను తొలగించారు. అయినా అశోక్ సింగ్ స్థలాన్ని ఖాళీ చేయడం లేదు. మరోవైపు ఖాళీ చేయించేందుకు ప్రయత్నించిన అధికారులపై దాడులకు పాల్పడ్డాడు. అశోక్ సింగ్‌పై లంగర్ హౌస్, మంగళ్‌హాట్, శాహినాయత్ గంజ్ పోలీసు స్టేషన్లలో 8కి పైగా కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో హైడ్రా అక్కడ కూల్చివేతలు చేపట్టి, భూమిని స్వాధీనం చేసుకుంది.

# స్థానిక ఎన్నికలు ఎప్పుడో చెప్పండి

- ప్రభుత్వం, ఇసిని ప్రశ్నించిన హైకోర్టు
- గడువు కోరడంతో విచారణ రెండు వారాలకు వాయిదా
- ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వానికి లేఖ
- హైకోర్టుకు వివరించిన ఇసి తరఫు లాయర్



తెలంగాణ స్థానిక ఎన్నికల నిర్వహణపై కీలక పరిణామాలు చూటుచేసుకుంటున్నాయి. తాజాగా హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. స్థానిక ఎన్నికలపై రీనోటిఫికేషన్ ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలని పిటిషన్ లో దాఖలు చేశారు. సుప్రీంకోర్టు ఈసీ నోటిఫికేషన్ ను సస్పెండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ న్యాయవాది సురేందర్ పిటిషన్ వేశారు. దీనిపై ఇవాళ అత్యున్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. వాదనలు విన్న హైకోర్టు.. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ను ప్రశ్నించింది.

**హైదరాబాద్,అక్టోబర్17(నినాదం):**

ఎన్నికలు నిర్వహణపై సమాధానం చెప్పేందుకు రెండు వారాల సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని ప్రభుత్వం, ఈసీ కోరింది. దీంతో హైకోర్టు ఇందుకు అంగీకరించి రెండు వరాల సమయం ఇచ్చింది. అనంతరం విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌ను హైకోర్టు ప్రశ్నించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచూ ప్రభుత్వం జారీచేసిన జీవోను హోకోర్టు కొట్టివేడంతో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ సస్పెండ్ చేస్తూ స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఈ నెల 9 న ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే నోటిఫికేషన్‌ను సస్పెండ్ చేయడానికి సవాలు చేస్తూ సురేందర్ అనే న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ జీవో ప్రకారమే ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే హైకోర్టు ఆ జీవోపై స్టే విధించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టకుండానే అత్యున్నత న్యాయస్థానం సైతం రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టివేయడంతో రిజర్వేషన్ల పంచాయితీ అగమ్యగోచరంగా మారింది. దీనితో స్థానిక ఎన్నికల పక్రియ తాత్కాలికంగా నిలిచిపోయింది. అటు ప్రభుత్వం నుంచి ఆర్డర్స్ రాకపోతే పార్టీ పరంగా బీసీలకు 42 శాతం

▸▸తరువాయి 2లో..

# బంద్ ఫర్ జస్టిస్..

## నేడు రాష్ట్ర బంద్

- బిసి సంఘాలకు అన్ని పార్టీల మద్దతు • బిజెపి లక్ష్యంగా కాంగ్రెస్ విమర్శలు • జాగృతి సంపూర్ణ మద్దతు • ఆర్.కృష్ణయ్య లేఖపై కవిత వెల్లడి • బంద్‌కు మద్దతుగా సంఘాల ర్యాలీ
- ర్యాలీలో పాల్గొన్న కృష్ణయ్య, కోదండరామ్

2



# బిసి బిల్లును అడ్డుకున్న పాపం బిజెపిదే

- బిల్లును అడ్డుకోవడంవల్లనే బిసి బంద్ • బంద్‌కు పూర్తి బాధ్యత బిజెపిదే
- దమ్ముంటే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి • బిజెపిని డిమాండ చేసిన డిప్యూటి సిఎం

**ఖమ్మం,అక్టోబర్17(నినాదం):**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు దేశంలో ఎక్కడా లేని విధంగా చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తొలిసారిగా సైంటిఫిక్‌గా తెలంగాణలో కులగణన నిర్వహించామని.. సర్వే ద్వారా వచ్చిన సమాచారంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చూసినట్లు తెలిపారు. చట్ట సభల్లో ఏకగ్రీవాగంగా ప్రవేశ పెట్టామని.. గవర్నర్, రాష్ట్రపతికి పంపించినట్లు తెలిపారు. అయితే తాము పాస్ చేసిన బిల్లును కేంద్రభుత్వం ఆమోదించకుండా



2

# లొంగిపోయిన మావో అగ్రనేత ఆశన్న

- ఆశన్న సహా 208మంది మావోల లొంగుబాటు
- భారీగా ఆయుధాలు అప్పగింత
- వారి పునరావాసానికి ఏర్పాట్లు చేస్తామన్న ఛత్తీస్‌ఘడ్ సిఎం





## మండలానికో లైసెన్స్‌డ్ సర్వేయర్

శుక్రవారం సచివాలయంలోని తన కార్యాలయంలో రెవెన్యూశాఖకార్యదర్శి డిఎస్ లోకేష్‌కుమార్, సర్వే విభాగం కమీషనర్ రాజీవ్ గాంధీ హనుమంత్ తో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి, మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచన మేరకు అవసరమైన సర్వేయర్లను అందుబాటులోకి తీసుకురావడానికి దరఖాస్తులను ఆహ్వానించగా పది వేల మంది దరఖాస్తు చేసుకోగా తొలివిడతలో ఏడు వేల మందికి శిక్షణ ఇచ్చామని ఇందులో 3465 మంది అర్హత సాధించారని తెలిపారు. భూ విస్తీర్ణాన్ని బట్టి ప్రతి మండలానికి 4 నుంచి 6 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమిస్తామని తెలిపారు. రెండవ విడతలో మరో మూడు వేల మందికి ఆగస్టు 18వ తేదీ నుంచి శిక్షణను ప్రారంభించామని ఈనెల 26వ తేదీన జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన వారికి 40 రోజుల పాటు అప్రెంటిస్ శిక్షణ ఉంటుందని వీరి సేవలు కూడా డిసెంబర్ రెండవ వారం నాటికి అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. రెవెన్యూ శాఖకు సర్వే విభాగానికి అవినాభావ సంబంధం ఉంటుందని భూముల కొలతలు, రికార్డులు స్పష్టంగా ఉన్నప్పుడే వివాదాలు తగ్గుతాయని సర్వే వ్యవస్థ బలపడితేనే ప్రజలకు భద్రత, న్యాయం లభిస్తుందన్నారు. గత పది సంవత్సరాలుగా సర్వే విభాగం నిర్లక్ష్యానికి గురైందని, క్షేత్రస్థాయిలో సిబ్బంది లేకపోవడం వల్ల ప్రజలకు తగిన సేవలు అందలేదని గుర్తుచేశారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో జీపీవోలు, ఇప్పుడు ప్రతి మండలంలో లైసెన్స్‌డ్ సర్వేయర్లు – ఈ రెండు చర్యలతో ప్రజలకు అవసరమైన భూ సంబంధిత సేవలు అందేలా వ్యవస్థను పటిష్టం చేయడమే లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. భూమి రికార్డులు స్పష్టంగా ఉండేలా, ప్రజలకు ఇబ్బంది లేకుండా, అవినీతి లేని సేవలు అందించడమే తమ ప్రభుత్వ సంకల్పమని " మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

## లొంగిపోయిన మావో అగ్రనేత ఆశన్న

**రాయపూర్, నినాదం:**

మావోయిస్టు అగ్రనేత, పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ రూపేష్ పోలీసుల ముందు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఆశన్న సహా 208 మంది మావోయిస్టులు ఉన్నారు. మావోయిస్టు చరిత్రలో ఇదే అతిపెద్ద లొంగుబాటు. వారిలో 110 మంది మహిళలు, 98 మంది పురుషులు ఉన్నారు. 153 ఆయుధాలు అప్పగించగా.. వీటిల్లో 19 ఏకే`47 రైఫిళ్లు, 17 ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, 23 ఇన్సాస్‌లు, 1 ఇన్సాస్ ఎల్ఎంజీ, 303 రైఫిళ్లు, 11 బీజీఎల్, నాలుగు కార్బైన్‌లు, 41 బోర్ షాట్‌గన్‌లు, పిస్తోళ్లు ఉన్నాయి. ఈ లొంగుబాటుపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ మాట్లాడారు. ఇది ఛత్తీస్‌గఢ్‌కే కాదు దేశం మొత్తానికి చరిత్రాత్మకమైన రోజు. హింసను వీడి జన జీవన స్రవంతిలో కలిసిపోవాలని మేం వారిని కోరుతూ వచ్చాం. ఇప్పుడు వారికి నైపుణ్యాలు కల్పించి, పునరావాసానికి ఏర్పాటు చేస్తాం అని వెల్లడిరచారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి జనజీవన స్రవంతిలో కలిసిన గంటల వ్యవధిలోనే ఆశన్న లొంగుబాటు ప్రకటన వచ్చింది. ఇద్దరు అగ్రనేతలు పోరాటాన్ని వీడటంతో మావోయిస్టు పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఆశన్న స్వస్థలం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామం. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్‌వార్ ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. వాసుదేవరావు ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. అనంతరం అప్పటి హనుమకొండ మండలం కాజీపేటలోని ఫాతిమా స్కూల్‌లో సెకండరీ విద్యనభ్యసించారు. కాకతీయ వర్సిటీలో డిగ్రీ చదువుతూ రాడికల్ స్టూడెంట్ యూనియన్(ఆర్ఎస్‌యూ)కు నాయకత్వం వహిస్తూ ఆ తర్వాత పరిణామాల నేపథ్యంలో 25 ఏళ్ల వయసులోనే అజ్ఞాతంలోకి వెళ్లారు. ప్రస్తుతం వాసుదేవరావు వయసు 60 ఏళ్లు పైబడి ఉంటుందని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. కీలక దాడులకు ఆశన్న వ్యూహకర్త. దండకారణ్య సబ్‌జోనల్ బ్యూరో కార్యదర్శిగా రూపేశ్ పేరుతో వ్యవహరించిన ఆశన్న.. ఏపీ సీఎం చంద్రబాబు, మాజీ సీఎం నేదురుమల్లి జనార్దనరెడ్డిలపై బాంబులు పేల్చి హత్యాయత్నం, 1999లో ఐపీఎస్ అధికారి ఉమేశ్‌చంద్ర హత్య, 2000లో నాటి హోంమంత్రి మాధవరెడ్డి హత్య లాంటి ఘటనలకు నేతృత్వం వహించినట్లు చెబుతారు.

## ఆదివాసీ న్యాయ మహా అభియాన్‌లో అవార్డులు

**రాష్ట్రపతి ముర్మునుంచి అవార్డు అందున్న సెక్రటరీ గౌరవ్ ఉప్పల్**

**న్యూఢిల్లీ, నినాదం:**
ప్రధాన మంత్రి జన్‌జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్‌లో తెలంగాణ రాష్ట్రం ఉత్తమ ప్రతిభ కనబర్చి.. అవార్డులు సాధించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా తెలంగాణ ప్రభుత్వం తరపున సెక్రెటరీ కోఆర్డినేషన్ డా. గౌరవ్ ఉప్పల్ అవార్డులను స్వీకరించారు. న్యూఢల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో శుక్రవారం ఆది కర్మయోగి జాతీయ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి జన్‌మన్, ఆది కర్మయోగి అభియాన్ కింద ఉత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, జిల్లాలు, మండలాలు, గ్రామ స్థాయి అధికారులను రాష్ట్రపతి సత్కరించారు. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ జాతీయ స్థాయి సన్మాన కార్యక్రమం జరిగింది. గిరిజన సాధికారత కార్యక్రమాలు `ఖఓ`ఏంఔఓంఔ, ఆది కర్మయోగి అభియాన్, జనభాగిరధి, ధర్తి ఆబా జన్ భగీదరి అభియాన్ కింద ఉత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, జిల్లాలు, మంత్రిత్వ శాఖలు, అధికారులకు భారత రాష్ట్రపతి అవార్డులను ప్రదానం చేశారు. ప్రధాన మంత్రి జన్జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్‌లో తెలంగాణ ఉత్తమ పనితీరు కనబరిచింది. జాతీయ ర్యాంకింగ్‌లో 3వ స్థానంలో నిలిచింది. ముఖ్యంగా గిరిజన సమూహాలకు న్యాయం చేయడం, వారు నివసించే ప్రాంతాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పని చేసి.. మూడో స్థానంలో నిలిచింది. అలాగే.. తెలంగాణలోని గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ పద్మ పి.విని సూపర్ కోచ్‌లు/రాష్ట్ర మాస్టర్ ట్రైనర్‌లలో ఒకరిగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డా.గౌరవ్ ఉప్పల్ తో పాటు భద్రాద్రి కొత్తగూడెం,ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు జితేష్ వి పాటిల్, వెంకటేశ్ ధోత్రే లు, ఆదిలాబాద్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మత్, ఐటీడీఏ ఏటూరునాగారం ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా, ట్రైబల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ సముజ్వల పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఫారెక్స్ సంస్థలపై ఇడి దాడులు

హైదరాబాద్ : నగరంలోని విదేశీ నగదు మార్పిడి (ఫారెక్స్) సంస్థలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (అధికారులు దాడులు నిర్వహించారు. ఆర్‌బీఐ లైసెన్స్ లేకుండానే సంస్థలు నిర్వహిస్తున్నారనే ఫిర్యాదులపై ప్రిజమ్, గరుడ, విక్టరీ, విమల్‌నాథ్ ఫోరెక్స్ సంస్థల్లో ఈడీ అధికారులు తనిఖీలు చేశారు. గతంలో ఆర్‌బీఐ అధికారులు నిర్వహించిన దాడుల్లోనూ ఆయా సంస్థల్లో అవకతవకలు బయటపడ్డాయి. దీంతో ఈడీ కూడా దాడులు చేసింది. అయితే, ఆర్‌బీఐ అనుమతి లేకుండానే బోగస్ పత్రాలతో సంస్థలు నడిపిస్తున్నట్టు బయటపడింది.

# స్థానిక ఎన్నికలు ఎప్పుడో చెప్పండి



**మొదటిపేజీ తరువాయి**

రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. గురువారం సుప్రీంకోర్టు కూడా ఎన్నికలకు వెళ్లమని చెప్పింది కదా అంటూ వ్యాఖ్యానించింది. ఎన్నికలు పెట్టుకోవచ్చని ఓరల్‌గా మాత్రమే చెప్పిందని.. ఆర్డర్‌లో ఎక్కడా చెప్పలేదని ఎలక్షన్ కమిషన్ తరఫు న్యాయవాది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కూడా లేఖ రాశామని కోర్టుకు తెలిపారు. బీసీ రిజర్వేషన్లలను 42 శాతానికి పెంచుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చాం కాబట్టే దాన్ని సస్పెండ్ చేశాం. మళ్లీ రిజర్వేషన్లను గూర్చి ప్రభుత్వంతో చర్చించాకే రీ నోటిఫికేషన్ ఉంటుందని పేర్కొన్నారు. రెండు వారాల సమయం కావాలని రాష్ట్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వం కోర్టును కోరడంతో తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది.

### ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వానికి లేఖ

బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అంశంపై ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది విద్యాసాగర్ హైకోర్టుకు తెలిపారు. ప్రభుత్వం నుంచి సమాధానం వచ్చిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలంటూ సురేందర్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘాన్ని గత విచారణ సందర్భంగా ఆదేశించినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఇటీవల విడుదల చేసిన స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌ను నిలుపుదల చేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం రిజర్వేషన్లను మరోసారి ఖరారు చేయాల్సి ఉందన్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి లేఖ కూడా రాశామని.. సమాధానం వచ్చిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామని వివరించారు. ప్రభుత్వం నిర్ణయం చెప్పడానికి 3 వారాల సమయం కావాలని ప్రభుత్వం తరఫు న్యాయవాది కోర్టును కోరారు. ఈక్రమంలో ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు 2 వారాల గడువు ఇచ్చి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# బంద్ ఫర్ జస్టిస్.. నేడు రాష్ట్ర బంద్

**హైదరాబాద్,అక్టోబరు17 (నినాదం):**
బంద్ ఫర్ జస్టిస్ పేరుతో18వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతిస్తోంది. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, లెఫ్ పార్టీలు కూడా బంద్‌ఉ మద్దతు ఇచ్చాయి. బంద్‌ను విజయవంతం చేయడం ద్వారా ఆవేదనను తెలియచేయాలని ఆర్ .కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఇప్పటికే అన్ని పార్టీలను నేరుగా కలిసి కోరారు. బిసి బంద్‌కు అందరి మద్దతు ఉందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ బిల్లును అడ్డుకునే వాళ్లు కూడా ఈ బంద్‌లో పాల్గొంటున్నారని చెప్పుకొచ్చారు. శుక్రవారం మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తాను కూడా బంద్‌లో పాల్గొంటానని ఉద్ఘాటించారు. ఈ బంద్‌లో కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొంటారని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ పేటెంట్ హక్కు అని ఉద్ఘాటించారు. తాము అధికారంలో ఉన్నప్పటికీ ఉన్నతంగా ఆలోచించి ఈ బంద్‌లో పాల్గొంటున్నామని వివరించారు. బీజేపీ నేతలు ఎన్ని మాటలు చెప్పినా బీసీల హృదయాల్లో చోటు సంపాదించుకోలేరని విమర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఈ బంద్‌లో పాల్గొనాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. బీసీల బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతిస్తోందని ఆ పార్టీ భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రేపటి బీసీ బంద్‌ని జయప్రదం చేయాలని సూచించారు. రేపటి బీసీ బంద్‌కి అన్ని రాజకీయ పార్టీలు ఒకే వేదికపైకి వచ్చి బీసీలకు న్యాయం చేయాలని కోరారు. బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉందని ఉద్ఘాటించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశంలో జనగణనలో భాగంగా కులగణన జరగాలని కోరారని పేర్కొన్నారు. కాంగ్రెస్ డెడికేషన్ కమిషన్ పెట్టి శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేసిందని గుర్తుచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ వేశామని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలని ఆర్. కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్ కలిసి బీసీ బంద్‌కి మద్దతు కోరారని గుర్తుచేశారు. ఆర్. కృష్ణయ్యపై గురుత్వర బాధ్యత ఉందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఆర్. కృష్ణయ్య తెలంగాణలో చేసే ప్రయత్నం ఢల్లీలో కూడా చేయాలని కోరారు. బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లని ఆర్. కృష్ణయ్య ఢల్లీకి తీసుకెళ్లి బీసీ రిజర్వేషన్ బిల్లుపై ప్రధాన మంత్రి నరేంద్రమోదీతో చర్చించాలని సూచించారు. కేబినెట్‌లో బీసీ రిజర్వేషన్ బిల్లుకి ఆమోదం తెలిపి గవర్నర్‌కి పంపించామని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రి కొండా సురేఖ అంశంపై ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ చర్చిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్‌లో స్వాతంత్రం ఉంటుందని ఉద్ఘాటించారు. అప్పుడప్పుడూ సమస్యలు వస్తాయని.. అవి సద్దుమనుగుతాయని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌లో నియంత పాలన ఉండదని.. సమస్యలన్నీ సద్దుమనుగుతాయని తెలిపారు. ఇవన్నీ చిన్న చిన్న సమస్యలేనని, టీ కప్పులో తుఫాన్ లాంటివేనని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

**బీసీ బంద్‌కు జాగృతి సంపూర్ణ మద్దతు**

బీసీ బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించారు. బీసీల రిజర్వేషన్ల కోసం తాను పోరాడతానని ఉద్ఘాటించారు. బంద్ ఫర్ జస్టిస్ పేరుతో 18వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మద్దతు తెలపాలని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. అయితే, ఆర్. కృష్ణయ్య లేఖపై స్పందించారు కవిత. తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండిరగ్‌లో పెట్టిన బీజేపీ ఇప్పుడు బంద్‌లో పాల్గొంటోందని... అంటే బీసీ రిజర్వేషన్ల బిల్లులు పాస్ చేసినట్లు భావించాలా..? అని ప్రశ్నించారు. అసెంబ్లీ, కౌన్సిల్‌లో బిల్లులు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వంపై కొట్లాడకుండా బీసీ రిజర్వేషన్లపై ఉత్తుత్తి జీవో ఇచ్చిన కాంగ్రెస్ తామే ముందుండి బంద్ చేయిస్తామనడం హాస్యాస్పదంగా ఉందని కవిత విమర్శించారు.

### బంద్‌కు మద్దతుగా సంఘాల ర్యాలీ

బీసీ రిజర్వేషన్ల పరిరక్షణెళి ధ్యేయంగా ఈనెల 18న తెలంగాణ బంద్‌కు బీసీ సంఘాల ఐకాస పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో బంద్‌కు మద్దతుగా అఖిలపక్ష, బీసీ సంఘాలు హైదరాబాద్‌లో ముందస్తు సంఘీభావ ర్యాలీ నిర్వహించాయి. బషీరాబాగ్ కూడలి నుంచి ట్యాంక్ బండ్‌పై ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. బీసీ ఐకాస చైర్మన్ ఆర్.కృష్ణయ్య, తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షుడు కోదండరాం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, బీసీ ఐకాస వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, రిజర్వేషన్ల అంశాన్ని 9వ షెడ్యూల్లో చేర్చి చట్ట సవరణ చేయాలని ఈ సందర్భంగా నేతలు డిమాండ్ చేశారు. జనాభాలో సగభాగానికి పైన ఉన్న బీసీలకు తప్పకుండా రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు.

## బిసి బిల్లును అడ్డుకున్న పాపం బిజెపిదే


అడ్డుకట్ట వేసి రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతోందని ఆరోపించారు. ఇది బీజేపీ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనమని భట్టి మండిపడ్డారు. ఢల్లీ జంతర్ మంతర్ దగ్గర కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై ధర్నా చేశామని.. బీజేపీ పార్టీ తప్ప అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు పాస్ చేయడమే కాకుండా న్యాయస్థానాలకు కూడా వెళ్తోందన్నారు. ఓబీసీపై సుప్రీం కోర్టులో ప్రముఖ న్యాయవాదులు పోరాడుతున్నారని తెలిపారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లును కేంద్రం పార్లమెంట్‌లో పెట్టక పోవడం వల్లే... ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్ కష్టమని సుప్రీం కోర్టు చెప్పే పరిస్థితి వచ్చిందన్నారు. బీజేపీ పార్టీ వల్లనే బీసీ రిజర్వేషన్ల అంశం ఇంకా పెండిరగ్‌లో ఉందన్నారు. దీని వల్ల రాష్ట్రంలో ఓబీసీ సంఘాలన్నీ కూడా రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. రేపు జరిగే ఓబీసీ బంద్‌కు ప్రధాన కారణం బీజేపీ అని అన్నారు. ఓబీసీల బంద్‌లో అన్ని పార్టీల సంఘాలు ఆమోదం తెలిపాయని డిప్యూటీ సీఎం వెల్లడిరచారు. ఓబీసీ బిల్లుపై ఎందుకు మొండి వైఖరి చూపిస్తున్నారని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిసంజయ్‌లను ప్రశ్నించారు. ప్రధానితో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఓబీసీ బిల్లును ఎందుకు పాస్ చేయించడం లేదని నిలదీశారు. బిల్లులకు అడ్డుపడుతూ మళ్ళీ కాంగ్రెస్ పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక్క బీసీలే కాదు అన్ని వర్గాల ప్రజలు కూడా.. బీజేపీకి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. బీజేపీ చేస్తున్న ఆగడాలను అందరూ గమనిస్తున్నారని.. కమలం పార్టీ విధానాలకు వ్యతిరేకంగా ఈ బంద్ జరుగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడిరచారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించి పంపినా కేంద్ర ప్రభుత్వం పెండిరగ్‌లో పెట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ విషయంపై ప్రధానిని కలిసేందుకు సీఎం రేవంత్ లేఖ రాసినా ఆయన సమయమివ్వలేదని చెప్పారు. ఈ అంశంలో రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు చొరవ తీసుకుని అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలని భట్టి విక్రమార్క కోరారు. ప్రధాని సమయం ఇస్తే.. అఖిలపక్షంతో కలిసి వచ్చేందుకు సీఎం రేవంత్ సిద్ధమని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టిన విషయాన్ని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. బీసీ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించేందుకు భాజపా ఎందుకు అడ్డుపడుతోందని ఆయన ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై బీసీ సంఘాలు చేపట్టిన తెలంగాణ బంద్ భాజపా వైఖరికి వ్యతిరేకంగా జరుగుతోందన్నారు. దీనికి కాంగ్రెస్ శ్రేణులతో పాటు అందరూ మద్దతు తెలపాలని కోరారు. ఇకపోతే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు డిప్యూటీ సీఎం. సింగరేణి కార్మికులకు దీపావళికి 400 కోట్ల రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని ప్రకటించారు. సింగరేణి ఖమ్మం జిల్లా నుండే మొదలైందని.. ఇక్కడ మొదలై రాష్ట్రం అంతటా వ్యాపించిందన్నారు.

# రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా గన్ కల్చర్

**పూర్తిగా తగ్గిపోయిన పెట్టుబడులు**
**రాష్ట్రానికి రావాలంటేనే భయపడుతున్న పరిశ్రమలు**
**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

**హైదరాబాద్, నినాదం:**

రేవంత్ రెడ్డి హయాంలో పెట్టుబడులు తగ్గడంతో పాటు, తెలంగాణకు గన్ కల్చర్ వచ్చిందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. నివేదికల ప్రకారం తమ హయాంలో కన్నా పెట్టుబడులు పూర్తిగా తగ్గిపోయాయని అన్నారు. బెదరింపులు, వసూళ్లే ఇందుకు కారణమని అన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డిపై కేబినెట్ మంత్రి కుటుంబ సభ్యులే ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. మంత్రి కుటుంబ సభ్యుల ఆరోపణలపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రే తుపాకీ పంపించారని, తమ్ముళ్ల కోసం ఫైల్స్ ఆపుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కేబినెట్ దండుపాళ్యం ముఠా మాదిరిగా తయారైందని ఎద్దేవా చేశారు. శుక్రవారం )తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. వ్యాపారవేత్తలకు తుపాకులు పెట్టే సంస్కృతిని రేవంత్ హయాంలో తీసుకొచ్చారని ఆక్షేపించారు. రేవంత్‌రెడ్డి హయాంలో మాత్రం అవినీతి వాటాల కోసం కొట్లాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పారిశ్రామికవేత్తలు, సినిమా ఇండస్ట్రీ, కాంట్రాక్టర్లను కాంగ్రెస్ నేతలు బెదిరించి లొంగదీసుకుంటున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య అక్రమ సంబంధం ఉందని భావించాల్సి ఉంటుందని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి సన్నిహితులే తుపాకీ పెట్టి బెదిరించే పరిస్థితులు వచ్చాయని విమర్శించారు. రాష్ట్రంలో ఇంత జరుగు తుంటే కేంద్రం ఎందుకు మౌనంగా ఉంటుందని ప్రశ్నల వర్షం కురిపించారు. దీనిపై కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఎందుకు నోరు మెదపటం లేదు..? అని నిలదీశారు. మంత్రుల పంచాయితీలు పరిష్కరించడానికే కేబినెట్ సమావేశాలు పెడుతున్నారని సెటైర్లు గుప్పించారు మాజీ మంత్రి హరీశ్‌రావు. కేబినెట్ భేటీలో మంత్రులు తిట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కేబినెట్ ఆరడజను వర్గాలుగా విడిపోయిందని దెప్పిపొడిచారు. రాష్ట్ర ప్రభుత్వం అతుకుల బొంతలాగా మారిందని స్వయానా కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి హయాంలోని 23 నెలల్లో ఏం సాధించారని విజయోత్సవాలు జరుపుతారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దు కోవాలన్న చందంగా.. కాంగ్రెస్ నేతలు అందిన కాడికి దోచుకుంటున్నారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో నీళ్లు, నిధుల వాటాలు సాధించామని అన్నారు. హ్యామ్ మోడల్‌పై బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విచారణ జరుపుతామని హెచ్చరించారు. హ్యామ్ మోడల్ బోగస్ అని.. కమీషన్లు దండుకోవటానికే ఈ మోడల్ తీసుకువస్తున్నారని ఆరోపించారు. దీపావళికైనా హామీలు అమలు చేస్తారని ఎదురుచూసిన ప్రజలకు మళ్లీ నిరాశే ఎదురైందని మాజీమంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



## బీహార్ మహాఘట్‌బంధన్ సిఎం అభ్యర్థిగా తేజస్వీ యాదవ్

**కాంగ్రెస్ ఎంపి అఖిలేష్ ప్రసాద్ సింగ్ ప్రకటన**
పాట్నా, : బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ దగ్గర పడుతుండగా విపక్ష మహాకూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనే దానిపై స్పష్టత వచ్చింది. కూటమి ప్రధాన భాగస్వామ పక్షమైన ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ 'మహాఘట్‌బంధన్' ముఖ్యమంత్రి అభ్యర్థి అని కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుడు అఖిలేష్ ప్రసాద్ సింగ్ అధికారికంగా శుక్రవారం నాడు ధ్రువీకరించారు. పాట్నాలో మీడియాతో ఆయన మాట్లాడుతూ, సీట్ల పంపకాలకు సంబంధించిన చర్చలు కొనసాగుతున్నాయని, బీజేపీ`జేడీయూ కూటమికి వ్యతిరేకంగా విపక్ష ఐక్య కూటమి పోటీకి కట్టుబడి ఉందని చెప్పారు. 'తేజస్వి యాదవ్ మహాఘట్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి. సీట్ల షేరింగ్ ప్రక్రియ త్వరలోనే ఖరారవుతుంది' అని సింగ్ తెలిపారు. సింగ్‌తోపాటు ఇంతకు ముందు కాంగ్రెస్ ఎంపీ తారిఖ్ అన్వర్ సైతం సీఎం అభ్యర్థిత్వంపై తేజస్వి యాదవ్‌కు మద్దతుగా మాట్లాడారు. అయితే భాగస్వామ్య పక్షాలతో విభేదాలు ఇంకా సమసిపోలేదు. వికాస్‌షీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ) చీఫ్ ముఖేష్ సహాని సీట్ల షేరింగ్‌పై అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తోందని తారిఖ్ అన్వర్ తెలిపారు. తాము కూడా పొరపాటు చేశామని, తగినంత సమయం చేతిలో ఉన్నా ముందే సీట్ల షేరింగ్‌పై ఒక అవగాహనకు వచ్చి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. కాగా, సీట్ల పంపకాల విషయంలో ఎలాంటి అసంతృప్తులకు తావీయకుండా ఎన్డీయే వ్యూహాత్మకంగా వ్యవహరించింది. జేడీయూ, బీజేపీలు చెరో 101 సీట్లలో పోటీ చేసేందుకు నిర్ణయించాయి. చిరాగ్ పాశ్వాన్ లోక్ జన్‌శక్తి పార్టీ (రామ్ విలాస్) 29 స్థానాల్లోనూ, కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఠిa సారథ్యంలోని హిందుస్థాన్ అవామ్ మోర్చా (సెక్యూలర్), రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహ రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం) చెరో 6 స్థానాల్లోనూ పోటీ చేసేందుకు అవగాహన కుదిరింది. బిహార్‌లోని 243 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 6, 11 తేదీల్లో పోలింగ్ జరుగనుండగా, నవంబర్ 14న ఎన్నికల ఫలితాలు వెలువడతాయి.

# గ్రీన్ కార్డ్ లాటరీలోనూ భారత్‌పై ఆంక్షలు

**తక్కువ వలసలు ఉన్న దేశాలకు ప్రాధాన్యం**
**2028 వరకు యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీకి దూరం**
**భారతీయులు లక్ష్యంగా అమెరికా మరో నిర్ణయం**

**వాషింగ్టన్, నినాదం:**

ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటినుంచి అమెరికా వీసా నిబంధనలను మరింత కఠినతరం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భారతీయులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీలో పాల్గొనేందుకు భారతీయులకు 2028 వరకు అవకాశం లభించదని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రీన్ కార్డ్ లాటరీ కార్యక్రమంలో గత ఐదేళ్లలో అమెరికాకు తక్కువ వలసలు ఉన్న దేశాల దరఖాస్తుదారులను ఎంచుకుంటున్నట్లు తెలిపాయి. ఏటా 50 వేల మంది లోపు అమెరికాకు వలసవచ్చే దేశాలకే అవకాశం ఇస్తున్నట్లు సమాచారం. అమెరికాలో అన్ని దేశాలకు చెందిన వలసదారులకు అవకాశం ఇవ్వాలనే లక్ష్యంతో ఇలాంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. వీసా లాటరీలో పాల్గొనడానికి అనుమతి ఉన్న దేశాలకు తాజా వీసా కేటాయింపులను ప్రకటించారు. గత కొన్నేళ్లుగా భారత్ నుంచి అమెరికాకు అధికంగా వలసలు ఉండడంతో భారతీయులకు ఈ వీసా కార్యక్రమానికి కావాల్సిన అర్హత పరిమితి మించిపోయిందని.. అందువల్లే ఈ లాటరీలో పాల్గొనడానికి వారికి అవకాశం ఇవ్వట్లేదని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. యూరోపియన్ (75,610) వలసదారుల సంఖ్య కంటే ఎక్కువ. 2023లో 78,070 మంది భారతీయులు అమెరికాకు వలస వచ్చారు. ఈ రికార్డుల ఆధారంగా 2028 వరకు భారతీయులను యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీలకు అనర్హులుగా నిర్ణయించినట్లు తెలిపింది. ఇప్పటికే ఇమిగ్రేషన్ విధానంలో అమెరికా తీసుకుంటున్న కఠిన చర్యలతో సమస్యలు ఎదుర్కొంటున్న భారతీయులకు ఇది మరో ఎదురుదెబ్బగా మారింది. ఈ లాటరీకి 2026 వరకు అర్హత సాధించని ఇతర దేశాల్లో చైనా, దక్షిణ కొరియా, కెనడా, పాకిస్థాన్ ఉన్నాయి. పెరోల్ ఫీజుపై అమెరికా సిటిజన్ షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీస్ తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. అందులో కొన్ని రకాల వలసదారులకు అవసరమయ్యే పెరోల్ ఫీజును 1,000 డాలర్లకు పెంచుతున్నట్లు ప్రకటించింది. వీసా లేదా ఇతర అధికారిక పత్రాలు లేకుండా అమెరికాలో ప్రవేశించడానికి, ఉండటానికి పెరోల్ అనేది తాత్కాలిక అనుమతి. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే దీనిపై విదేశీయులను అమెరికాలోకి అనుమతిస్తారు. ఇటీవల ట్రంప్ ప్రవేశపెట్టిన బిగ్ బ్యూటిఫుల్ బిల్లులో ఈ పెరోల్ ఫీజును తప్పనిసరి చేశారు. ప్రస్తుతం దీని ఆధారంగా అమెరికాలోకి ప్రవేశించాలంటే విదేశీయులు 1,000 డాలర్ల పెరోల్ రుసుమును చెల్లించాలి. వీటిలో ప్రారంభ పెరోల్, రీ`పెరోల్, పెరోల్ ఇన్ ప్లేస్ లేదా డీహెచ్ఎస్ కస్టడీ నుంచి పెరోల్ వంటివి ఉంటాయి. ఈ రుసుము ఇప్పటికే ఉన్న ఏదైనా ఇతర ఇమిగ్రేషన్ సర్వీస్ ఫైలింగ్ లేదా బయోమెట్రిక్ రుసుముకు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఇమిగ్రేషన్ అధికారులు సూచించిన సమయం లోపు ఈ రుసుమును చెల్లిస్తేనే పెరోల్ పొందడానికి అనుమతినిస్తారు. ఈ తరహా ఆంక్షలపై ఎన్నారైలు మండిపడుతున్నారు.



# మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ దీపావళి ఆఫర్‌లు విడుదల

MALABAR GOLD & DIAMONDS
CELEBRATE THE BEAUTY OF LIFE

హైదరాబాద్, (నినాదం): ప్రపంచంలో అతిపెద్ద నగల సమూహాలలో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న దీపావళి 2025 పండుగ ఆఫర్లను ప్రకటించింది. తమ వినియోగదారులకు విలువ, విశ్వాసం, శ్రేష్ఠతను అందించే తమ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, ఈ శుభ సందర్భాన్ని మరింత గుర్తుండిపోయేలా చేసేందుకు మలబార్ ప్రత్యేక డీల్‌లను ప్రవేశపెట్టింది.

**ముఖ్య ఆఫర్లు.. ప్రయోజనాలు**

దీపావళి వేడుకల్లో భాగంగా, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వినియోగదారులకు అన్ని బంగారం, అన్‌కట్, రత్నాల ఆభరణాల తయారీ ఛార్జీలపై 30శాతం వరకు , వజ్రాల విలువపై 30శాతం వరకు తగ్గింపు అందిస్తోంది. ఈ ఆఫర్ అక్టోబర్ 31 వరకు ఉంటుంది. ఈ పండుగ ఆఫర్లు చేకూరినంత విలువ రెండింటిని మిళితం చేసే ఆభరణాలలో పెట్టుబడి పెట్టడానికి అద్భుతమైన అవకాశాన్ని అందిస్తున్నాయి.

**అడ్వాన్స్ బుకింగ్.. ధరల రక్షణ పథకం**

కొనుగోలు అనుభవాన్ని మరింత లాభదాయకంగా మార్చేందుకు, మలబార్ ఆభరణాలను ముందస్తుగా బుక్ చేసుకున్న వారికి ఉచిత వెండి నాణెం అందిస్తోంది. వినియోగదారులు తమ ఆభరణాలను ముందుగానే బుక్ చేసుకొని బంగారం ధరల పెరుగుదల నుండి రక్షణ పొందవచ్చు. బుక్ చేసుకున్న ధర లేదా ఆ రోజు మార్కెట్ ధర, ఈ రెండింటిలో ఏది తక్కువైతే అదే తుది ధరగా నిర్ణయించబడుతుంది. తద్వారా వినియోగదారులకు సాధ్యమైనంత ఉత్తమమైన డీల్ లభిస్తుంది.

**మలబార్ గ్రూప్ ఛైర్మన్ సందేశం**

ఈ పండుగ ఆఫర్ల గురించి మలబార్ గ్రూప్ ఛైర్మన్ ఎం.పి. అహమ్మద్ మాట్లాడుతూ, వినియోగదారుల సంతోషానికి లోతుగా కట్టుబడి ఉన్న ఒక ఆభరణాల వ్యాపారంగా, మేము మా ప్రత్యేకమైన దీపావళి 2025 వేడుకలను 100శాతం నిజమైన ఆఫర్లు, 100శాతం ఆనందంతో అందించడం పట్ల సంతోషిస్తున్నాం. రేట్ ప్రొటెక్షన్ పథకం, పారదర్శక ధర నిర్ణయం వంటి ప్రయోజనాలతో, ఈ పండుగ సీజన్‌ను నిజంగా గుర్తుండిపోయేలా చేయాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. మా నిరంతర ప్రపంచ వృద్ధి , నాయకత్వం, మా విలువైన కస్టమర్లు ఏటా మాపై ఉంచే విశ్వాసం విధేయతకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

**పారదర్శకత .. న్యాయత హామీ**

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ 'వన్ ఇండియా వన్ గోల్డ్ రేట్' చొరవతో సరసమైన ధరల పట్ల తమ నిబద్ధతను గర్వంగా కొనసాగిస్తోంది. ఈ ప్రత్యేక హామీ దేశంలోని అన్ని స్టోర్లలో బంగారం ఒకే ధరకే విక్రయించబడుతుందని, ప్రాంతీయ వ్యత్యాసాలను తొలగిస్తుందని పారదర్శకతను ప్రోత్సహిస్తుందని భరోసా ఇస్తుంది. ప్రతి ఆభరణం బాధ్యతాయుతంగా సేకరించబడింది, హెచ్‌యూఐడీ హాల్‌మార్క్ చేయబడింది. నాణ్యత తనిఖీ చేయబడింది. దీపావళి అనేది శ్రేయస్సు, ఆనందం కొత్త ప్రారంభాలకు స్వాగతం పలికే సమయం. ఆలోచనాత్మకంగా రూపొందించిన ఆఫర్లు.. అనువైన బుకింగ్ ఎంపికలతో, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఈ పండుగ సందర్భంగా వినియోగదారులు విలువైన క్షణాలను జరుపుకోవడానికి వీలు కల్పిస్తూ, సంప్రదాయ ప్రాముఖ్యతకు అనుగుణంగా ఉండాలని లక్ష్యం పెట్టుకుంది.

# సర్వేంద్రియానాం నయనం ప్రధానం

**కంటి చూపును కాపాడుకోవడానికి పోషకాహారం అవసరం**
**స్క్రీన్ సమయాన్ని తగ్గించి సరైన లైటింగ్‌లో పనిచేయాలి**
**ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్**
**జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు అధికారులకు, సిబ్బందికి ఉచిత కంటి పరీక్షల శిబిరంలో పాల్గొన్న ఎస్పీ**




భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్17 (నినాదం) : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ అధికారులు,సిబ్బంది, వారి కుటుంబాలకు ఉచితంగా కంటి పరీక్షల వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శరత్ మాక్సి విజన్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది కొరకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషికి శరీరంలోని అన్ని అవయవాలలో కళ్ళు చాలా ప్రధానమైనవన్నారు. ప్రస్తుతం మొబైల్ ఫోన్ వినియోగం ఎక్కువ కావడం ద్వారా మన కంటి చూపులో సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వీలైనంత తక్కువగా మొబైల్ ఫోన్ వాడుతూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్యులు సూచించినట్లుగా పరీక్షలు చేయించుకుని కంటి చూపు లోపాలు లేకుండా చికిత్సలు చేయించుకోవాలని తెలిపారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కంటిచూపును ఎప్పటికప్పుడు సరిగ్గా కాపాడుకోగలిగితేనే మన దైనందిన కార్యక్రమాలను సరిగ్గా చేసుకోగలమని తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 150 మందికి పైగా కంటి పరీక్షలు (స్క్రీనింగ్, డిస్టెన్స్ విజిబిలిటీ టెస్ట్) చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణతో పాటు ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు, లాల్ బాబు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పశు సంరక్షణపై ప్రభుత్వ ప్రత్యేక చొరవ

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం): పశు సంరక్షణ, పాడి సంపదపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. జిల్లాలో పశువుల గాలికుంటు వ్యాధి నివారణార్థం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఉచిత టీకా కార్యక్రమాన్ని శుక్రవారం మొరంచపల్లి గ్రామంలో ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం రైతు కుటుంబాల ఆర్థిక స్థిరత్వానికి ముడిపడి ఉందని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఆవులు, గేదెలు, దూడలు, ఎడ్లకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా వేయబడతాయని, ఈ కార్యక్రమం నవంబర్ 14 వరకు కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలోని పాడి రైతులు, రైతు సోదరులు తమ పశువులకు తప్పక టీకాలు వేయించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి , జిల్లా వెటర్నరీ అండ్ అనిమల్ హస్బండ్రీ ఆఫీసర్ కుమారస్వామి అసోడా , అసిస్టెంట్ డైరెక్టర్లు టీ గోపాల కృష్ణ మూర్తి, జి. వెంకన్న పశువైద్యులు డా. జె.తిరుపతి, డా. ఎస్. బాలకిషన్, డా. బి.రాజబాబు, డా.కె.ప్రశాంత్, గోపాలమిత్ర సూపెర్వైసర్ ప్రకాశ్ రెడ్డి గోపాల మిత్రులు,పశు వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మెరీడియన్ బ్రాంచ్‌లో వైభవంగా దీపావళి సంబురాలు




సిద్దిపేట (నినాదం): దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల నుండి చీకట్లు పారద్రోలి వెలుగులు నింపాలని, అందరూ సంతోషంగా పర్యావరణానికి హాని కలిగించకుండా ఎకో ఫ్రెండ్లీ దీపావళి జరుపుకోవాలని పాఠశాలలో నిర్వహించిన దీపావళి సంబరాలలో భాగంగా ప్రిన్సిపల్ అంబటి మహేందర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దీపావళి పండుగ ఎందుకు జరుపుకుంటారో పిల్లలకు సవినయంగా వివరించి చెప్పారు. పిల్లల చేత ఆధ్యాత్మికతను ఉట్టిపడేలా ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు చాలా బాగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్లు దేవేందర్ రెడ్డి, రాజ వెంకటరెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జోనల్ స్థాయి క్రీడలను ప్రారంభించిన హెచ్ఎం ఎల్ రవి



దమ్మపేట, అక్టోబర్ 17(నినాదం): మండల పరిధిలోని పార్కలగండి ఏహెచ ఎస్ పాఠశాలలో జరిగిన జోనల్ స్థాయి క్రీడలను పోటీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ రవి అధ్యక్షతన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల నుండి సుమారు 200 మంది బాలురను వివిధ క్రీడాంశాలకు సంబంధించిన ఎంపికలను నిర్వహించడం జరిగినది. నవంబర్ లో జరిగే జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక ప్రక్రియ నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ రవి తెలిపారు. ఏఎస్ఓకే వెంకట నారాయణ, పార్కలగండి పిడి ఎల్ బద్రు, పిఈటి అశోక్ కుమార్, పిడి వి వెంకన్న, హాథిరాం రామారావు, నాగేంద్ర మ్మ, పిఈటి లు నాగమణి, ప్రత్యూష, రాధ బాపనమ్మ, భాస్కర్ నాయక్, ప్రసాద్ హెచ్ఎస్ పార్కలగండి పాఠశాల ఉపాధ్యా యులు ఈ క్రీడల ఎంపికలో పాల్గొనడం జరిగినది.

# బీసీ బంద్‌కు సంపూర్ణ మద్దతు



**శాసనసభ్యులు కాలే యాదయ్య**

చేవెళ్ల అక్టోబర్ 17 (నినాదం): లిస్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధనకై నేడు తలపెట్టిన "బీసీ బంద్" కు కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం, చేవెళ్ళ నియోజకవర్గంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొని,విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య పిలుపునిచ్చారు.

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా
ONGOLE - COURT CENTRE
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
17.01.2026 నుండి మార్చబడు
తుంది. నూతన చిరునామా క్రింద
ఇవ్వబడినది;

Muthoot Finance Ltd
Ground Floor, D.No.24-1-20/1,
Court Street, Revenew Ward No.8,
Ongole, Prakasam District,
Andhra Pradesh State, Pin - 523001.
Phone No - 8138911398.
Email id : mgong4220@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే
దయచేసి 0484 4804074
కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు
మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

# సీసీ రోడ్డు నిర్మాణ పనుల నాణ్యతలో రాజీ పడొద్దు

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**





శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) : సీసీ రోడ్డు నిర్మాణ పనుల నాణ్యతలో రాజీ పడొద్దని, ప్రజలకు మెరుగైన సుఖవంతమైన ప్రయాణానికి సీసీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం శేరిలింగంపల్లి డివిజన్ లోగల శ్రీరామ్ నగర్ బీ బ్లాక్ కాలనీలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతీ కాలనీలో మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామని అన్నారు. సిసి రోడ్ల నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని సూచించారు. పాదచారులకు ప్రజలకు ఇబ్బంది లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, జగన్మోహన్ రెడ్డి, క్రాంతి కిరణ్, నాగరాజు, నర్సింగ్ రావు, మోహన్ రెడ్డి స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అంబటి ఆధ్వర్యంలో ఆలయ మహోత్సవం



**భక్తాంజనేయ ఆలయంలో పునరుద్ధరణ కార్యక్రమం**
**అంబటిసంతోష్ రావు అర్చన దంపతులచే నిర్వహణ**
**హాజరైన అధికార,రాజకీయ పుర ప్రముఖులు**





గోదావరిఖని,అక్టోబరు 17(నినాదం): పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఐ.బి. కాలనీలోని శ్రీ విఘ్నేశ్వర భక్తాంజనేయ దేవాలయ పునరుద్ధరణ మహోత్సవం గత రెండురోజులుగా ఘనంగా జరిగింది. కాగా 26 ఏళ్ల క్రితం స్థాపితమైన శ్రీ భక్తాంజనేయ స్వామివారి ఆలయాన్ని ప్రముఖ కాంట్రాక్టర్ అంబటి సంతోష్ రావు అర్చన దంపతులు సొంత ఖర్చులతో నూతన రూపంలో పునరుద్ధరించారు. ఇది అత్యంత అభినందనీయమని ఆహుతులతో పాటు కాలనీ వాసులు తెలిపారు. గురువారం సాయంత్రం ఉత్సవ మూర్తుల విగ్రహాలతో పల్లకి సేవ, నగర సంకీర్తన నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుండి స్వామివారికి అభిషేకాలు, హెూమాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.నేడు సుందరకాండ పారాయణం తో పాటు మహా పూర్ణాహుతి నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మంచిర్యాల డిసిపి భాస్కర్, బీఆర్ ఎస్ రామగుండం సీనియర్ నేత కౌశిక హరి,లత దంపతులు,బీజేపీ నేతలు సోమారపు అరుణ్,లావణ్య పట్టణంలోని అన్నివర్గాల ప్రజలు కుటుంబ సమేతంగా హాజరయ్యారు.అదేవిధంగా శ్రీ ఆంజనేయ స్వామివారి కృపకు అందరూ పాత్రులై ఆశీస్సులు పొందాలని ఆలయ అర్చకులు భాస్కర శర్మ తెలిపారు.

# శత్రువులోనూ స్వామిని దర్శించే గొప్ప గుణం కలది అయ్యప్ప దీక్ష

**పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) : అయ్యప్ప దీక్ష అంటే శత్రువులోనూ 'స్వామి'ని దర్శించే గొప్ప గుణం కలదని, మండల దీక్షతో మనసును పునీతం చేసుకునే క్రతువు అని, శరణు ఘోషతో దయాంతరాల్లోని కరుణను వెలికితీసే సాధన అని, భక్తులు భక్తితో ఒక ముడి, శ్రద్ధతో మరోముడి వేసి ఇరుముడితో వడివడిగా శబరిమల చేరుకుని అయ్యప్ప స్వామిని దర్శించుకుంటారని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలిపారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లిలో గల శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో శుక్రవారం శబరిమల మహా పాదయాత్ర ప్రారంభోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో, వేద మంత్రోచ్చారణలు, భజనల మధ్య పాదయాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో పిఎసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి ప్రత్యేక పూజలు చేసి, స్వాములకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాగరాజు అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

**SHRIRAM Finance**
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేది: 07.01.2022 | డిమాండ్ నోటీసు తేది: 26.09.2025 |
|---|---|---|
| (1) మెస్సర్స్ వెంకట సాయి ట్రేడర్స్ ప్రతినిధిగా దాని ప్రొప్రైటర్ కావలి రాజ్ కుమార్ తండ్రి కావలి కనకయ్య, వయస్సు 38 సంవత్సరాలు, వృత్తి: సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ బిజినెస్, నివాసం: ఇంటి నెం. 7-95/5, బండ వెల్కిచెర్ల రోడ్, కులకచెర్ల (గ్రా॥) & (మం॥), వికారాబాద్ జిల్లా - 509335, ఫోన్: 9603653180. **(2) కావలి మణిమాల భర్త కావలి రాజ్ కుమార్**, వయస్సు 26 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం. 1-108/ఎ, జిన్నారం (గ్రా॥), గండీడ్ (మం॥), వికారాబాద్ జిల్లా- | రావలసిన బకాయి మొత్తం రూ. 40,89,265/- | రుణము మొత్తం రూ. 15,00,000/- |

509339, ఫోన్: 9440024114. **(3)ఎం. దశరథ్ నాయక్ తండ్రి ఎం. పట్నా నాయక్**, వయస్సు 53 సంవత్సరాలు, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 3-2/1, రత్న నాయక్ తాండ, శివారెడ్డిపల్లి (గ్రా॥), పరిగి (మం॥), వికారాబాద్ జిల్లా - 501502, ఫోన్: 9014888241. **(4) కావలి రాజ్ కుమార్ తండ్రి కావలి కనకయ్య**, వయస్సు 38 సంవత్సరాలు, వృత్తి: సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ బిజినెస్, నివాసం: ఇంటి నెం. 1-108/ఎ, జిన్నారం (గ్రా॥), గండీడ్ (మం॥), వికారాబాద్ జిల్లా - 509339, ఫోన్: 9603653180.

....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు

**VIKRBTG2101250005 - స్థిరాస్తి యొక్క వివరణ:** మహబూబ్‌నగర్ జిల్లా, మహబూబ్‌నగర్ ఆర్.ఓ. అధికార పరిధి క్రింద, మహబూబ్‌నగర్ జిల్లా, గండీడ్ మం॥, జిన్నారం గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద సర్వే నెం. 187/ఎలో 4840-00 చ॥గ॥ల విస్తీర్ణములో ఉన్న భూమి యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఎం.పి. రాములు భూమి, **దక్షిణం:** హరిజన్ రామయ్య భూమి, **తూర్పు:** కుర్వ అంజిలమ్మ భూమి, **పడమర:** సర్వే నెం. 187/ఎలోని మిగిన భూమి.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును. **సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 26.09.2025
ప్రదేశం: కులకచెర్ల (మం॥), వికారాబాద్ (జిల్లా)
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**MANAPPURAM HOME FINANCE LTD.**
**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093. సంప్రదించు నెం. 022-68194000/022-66211000

**డిమాండ్ నోటీసు**

భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ వారిచే జారీ చేయబడిన నోటిఫికేషన్ నెం. S.O. 3466 (E) తేది: 18 డిసెంబర్, 2015తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట సదరు చట్టముగా వ్యవహరించబడును) లోని సెక్షన్ 2 యొక్క సబ్ సెక్షన్(1)లోని క్లాజ్ (m)లో సబ్-క్లాజ్ (iv) పరిధిలో ఆర్థిక సంస్థగా మరియు కంపెనీల చట్టము 1956 క్రింద నమోదైన కంపెనీగా భారత దేశములోని వివిధ ప్రదేశాల వద్ద బ్రాంచీలు మరియు నమోదిత కార్యాలయము IV/470A (పాతది) w/638A (కొత్తది), మణప్పురం హౌస్, వలపద్, త్రిస్సూర్, కేరళ-680567 కలిగిన మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకమీదట 'MAHOFIN'గా వ్యవహరించబడును) వారి అధీకృత అధికారి నివాస యూనిట్‌ల కొనుగోలు మరియు/లేదా నిర్మాణం కొరకు ముందస్తు రుణముల యొక్క వ్యాపారమును చేపట్టినారు. దిగువ తెలిపిన చార్ట్‌లోని కాలమ్ నెం.2లో తెలిపిన విధముగా రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు MAHOFIN నుండి రుణమును పొందినారు. SARFAESI చట్టము క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన MAHOFN సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 2తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ నోటీస్‌లలో తెలిపిన మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీతో సదరు నోటీస్ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీస్ జారీ చేసినారు. కానీ నోటీస్‌లు వివిధ కారణముల వలన వారిలోని కొందరికి అందజేయబడలేదు. అదనముగా దిగువ తెలిపిన సదరు రుణగ్రహీతల సమాచార ప్రయోజనార్థం కొరకు ఈ బహిరంగ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత పేరు/ LAN/ బ్రాంచ్ | ఇంటరెస్ట్ కల్పించబడిన వాటికి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | ఎన్‌పిఎ తేది | నోటీస్ పంపిన తేదీ/ బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | హుమేరా బేగం మహమ్మద్ ఫసియుద్దీన్/ MHL01090025735 /కరీంనగర్ | తెలంగాణ-505001, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిమితులలో, కరీంనగర్ టౌన్ ప్రాపర్‌లోని షాష మహల్లా లొకాలిటీ వద్ద 218.95 చ.గ.ల విస్తీర్ణముతో డోర్ నెం. 1-1-79 గల ఇంటి యావత్తు. సరిహద్దులు: తూర్పు: పార్ట్ నెం. 1 మహమ్మద్ తాజుద్దీన్‌కు కేటాయించిన ఇ.నెం. 1-1-78, పడమర: ఇతరుల ఖాళీ భూమి, దక్షిణం: పార్ట్ నెం. 4 మహమ్మద్ వజీరుద్దీన్‌కు కేటాయించిన ఇ.నెం. 1-1-144, ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు. | 14-09-2025 | 04-10-2025 & Rs.742357/- |

కావున ఈ నోటీస్ ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ నోటీస్ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీతకు వ్యతిరేకముగా పైన చూపించిన విధముగా రావల్సిన పూర్తి బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని పైన తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరడమైనది. పూర్తి బకాయి మొత్తము మరియు తదుపరి వడ్డీతో సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత చెల్లించుటలో విఫలమైతే, MAHOFIN వారు పైన తెలిపిన విధముగా ఆస్తులపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలు చేయుట కొరకు సెక్షన్ 13(4) క్రింద ముందుకు సాగెదరు, చట్టము మరియు అందులో ఏర్పడిన రూల్స్ క్రింద పేర్కొన్న విధముగా ఇతర పద్ధతులలో నోటీస్ సర్వీస్ కొరకు చర్యలు తీసుకొనబడును. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8)లో వివరించిన విధముగా అమ్మకం రూపములో బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందం లేదా బహిరంగ వేలం కొరకు నోటీస్ ప్రచురణ తేదిలోగా ఏ సమయంలోనైనా పూర్తి బకాయి మొత్తము మరియు వ్యయాలు, చార్జీలు, ధరలు & MAHOFIN వారిచే వెచ్చించిన ఖర్చులతో మీరు చెల్లించినచో సదరు తనఖాను విడిపించుకొనగలరని మీకు ఈ నోటీస్ ద్వారా తెలియజేయడమైనది.
SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం అమ్మకం, లీజు లేదా వేరే ఇతర పద్ధతులలో సెక్యూర్డ్ ఆస్తులను బదిలీ చేయుట మరియు/లేదా వ్యవహరించుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.

తేది: 18.10.2025, ప్రదేశం: తెలంగాణ
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

बैंक ऑफ़ इंडिया BOI
Bank of India
**ఖైరతాబాద్ బ్రాంచ్**
గ్రౌండ్ ఫ్లోర్, పి.టి.ఐ. బిల్డింగ్, ఎ.సి. గార్డ్స్, మసాబ్ ట్యాంక్, హైదరాబాద్-500004, ఫోన్: 040-23323923, 23323924.

**స్వాధీనతా ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు **తేది: 19.07.2025తో** జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం **రుణగ్రహీతలు మెస్సర్స్ గోల్డ్ ఫిష్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్, దాని డైరెక్టర్లు, హామీదారులు మరియు తనఖాదారులు అనగా బి రమేష్ రెడ్డి, బి దినేష్ రెడ్డి, జయలక్ష్మి భీమిరెడ్డి, శ్రీమతి బిందు భీమిరెడ్డి మరియు లేట్ శ్రీమతి బి సాంబ్రాజ్యం యొక్క చట్టబద్ధ వారసులను** నోటీసులో తెలిపిన రుణ బకాయి మొత్తం **రూ. 1,04,89,176.83 (రూ. ఒక కోటి నాలుగు లక్షల ఎనభై తొమ్మిది వేల నూట డెబ్బై ఆరు పైసలు ఎనభై మూడు మాత్రమే) ప్లస్** సాలుకు 11.17% వంతున వడ్డీ ప్లస్ 2% అపరాధ వడ్డీ, నెలవారి వాయిదాలతో ఖర్చులు, వ్యయాలు, మొ॥వాటితో సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
రుణగ్రహీత, హామీదారు మరియు / తనఖాదారు రుణ బకాయి చెల్లించుటలో విఫలమైనందున, రుణగ్రహీత మరియు హామీదారు / తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8తో చదువబడుచూ చట్టంలోని సెక్షన్ 13 లోని సబ్ సెక్షన్ 4 క్రింద అతనికి సంక్రమించిన అధికారమును వినియోగించుకొనుచూ దిగువ వివరించిన ఆస్తిని క్రింది సంతకందారు తేది: **15 అక్టోబర్, 2025న** స్వాధీనము చేసుకోవడమైనది.
ప్రత్యేకించి రుణగ్రహీత, మరియు హామీదారు, తనఖాదారు, మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులపై ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసిన రుణబకాయి మొత్తం **రూ. 1,04,89,176.83** మరియు దానిపై వడ్డీ మరియు ఖర్చులు వ్యయాలు మొదలైన వాటిక్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తుల వివరణ**

**1) లేట్ శ్రీమతి సాంబ్రాజ్యం బీమ్ రెడ్డి భర్త లేట్ శ్రీ రామకోటి రెడ్డి బీమ్ రెడ్డి, మరియు రమేష్ రెడ్డి బీమ్ం రెడ్డి తండ్రి లేట్ శ్రీ రామకోటి రెడ్డి బీమ్ రెడ్డి,** పేరున ఉండి ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, నూటక్కి గ్రామం వద్దగల బ్లాక్ సం.5లో సం.5-2 గల ఇంటితో 328.70 చ.గ.ల విస్తీర్ణం గల భూమి చట్టబద్ధమైన తనఖా. **సరిహద్దులు: ఉత్తరం:** పంచాయతి రోడ్డు, **దక్షిణం:** కొల్లి సత్యనారాయణ రెడ్డి ఆస్తి, **తూర్పు:** ఇమని సత్యనారాయణ రెడ్డి ఆస్తి, **పడమర:** కొల్లి ముత్తా రెడ్డి ఆస్తి.
**2) లేట్ శ్రీమతి సాంబ్రాజ్యం బీమ్ రెడ్డి భర్త లేట్ శ్రీ రామకోటి రెడ్డి** పేరున ఉండి ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, మంగలగిరి మండలం, నూటక్కి గ్రామం వద్దగల బ్లాక్ సం.4లో ఇం. సం.4-171 & 406/2 తో 333.33 చ.గ.ల విస్తీర్ణం గల భూమి చట్టబద్ధమైన తనఖా. **సరిహద్దులు: ఉత్తరం:** కొల్లి రామి రెడ్డి యొక్క ఆస్తి. **దక్షిణం:** కోట నాగేంద్రం యొక్క ఆస్తి. **తూర్పు:** కొల్లి రామి రెడ్డి యొక్క ఆస్తి. **పడమర:** కొల్లి సుబ్బా రెడ్డి యొక్క ఆస్తి.

తేది: 15.10.2025,
ప్రదేశం: హైదరాబాద్,
అధీకృత అధికారి,
ఖైరతాబాద్ బ్రాంచ్,

**SHRIRAM Finance**
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
హెడ్ ఆఫీస్: లెవల్-3, వోకార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రాకుర్ల కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబయి-400051, టెలి: 022 4241 0400, 022 4060 3100, వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction.
బ్రాంచ్ ఆఫీస్ చిరునామా: ఇం.నెం. 5-1 & 5-2, శ్రీ దుర్గా కాంప్లెక్స్, దుర్గా నగర్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్

**అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)**
**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6)**

దిగువవారికి,
**1) మహేందర్ సౌద్ తండ్రి లేట్ జయ సింగ్ సౌద్,** వయస్సు: 34 సంవత్సరాలు, నివాసం: స్వయం ఉద్యోగి, **చిరునామా-1:** నివాసం: ఇంటి నెం. 4-1-569, 3వ అంతస్తు, ఫ్లాట్ నెం. 209, రిలయన్స్ కాంప్లెక్స్, ట్రూప్ బజార్, నాంపల్లి, హైదరాబాద్-500001, **చిరునామా-2:** 5-4-790/డి/1, నాంపల్లి స్టేషన్ రోడ్, ఎంసిహెచ్ కాలనీ, అబిడ్స్, హైదరాబాద్-500001, బి/ఓ. "మెస్సర్స్ దీపాలి ఫాస్ట్ ఫుడ్ సెంటర్" యొక్క యజమాని, నెం. 18-14-268, ఫ్లాట్ నెం. 268, హనుమాన్ నగర్, రోడ్డు నెం. 7ఎ, కర్మన్‌ఘాట్, సరూర్‌నగర్, హైదరాబాద్, 8143705900.
**2) భజన సౌద్ భర్త మహేందర్ సౌద్ తండ్రి కలుసింగ్ సౌద్,** వయస్సు: 26 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం. 4-1-569, 3వ అంతస్తు, ఫ్లాట్ నెం. 209, రిలయన్స్ కాంప్లెక్స్, ట్రూప్ బజార్, అబిడ్స్, నాంపల్లి, హైదరాబాద్-500001, 7013465950.
**3) లలిత సౌద్ భర్త లేట్ జయ సౌద్,** వయస్సు: 66 సంవత్సరాలు, నివాసం: గృహిణి, నివాసం: ఇంటి నెం. 4-1-569, 3వ అంతస్తు 209, రిలయన్స్ కాంప్లెక్స్, ట్రూప్ బజార్, అబిడ్స్, నాంపల్లి, హైదరాబాద్-500001, 9705752222.
**4) నారాయణ్ సౌద్ తండ్రి పవిత్ర సౌద్,** వయస్సు: 42 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం: 16-9-76, పద్మా నగర్, మలక్‌పేట, హైదరాబాద్-500036, "నైస్ ఫాస్ట్ ఫుడ్ కోర్ట్" యొక్క యజమాని, చిరునామా: నెం. 8-4-242/4, కర్మన్‌ఘాట్, హైదరాబాద్, 9573588987.
**విషయం:** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కు రావలసిన బకాయి వసూలు చేసుకునే నిమిత్తం **ఖాతా నెం. DLSKNTF2211300009** కలిగిన **శ్రీ మహేందర్ సౌద్ మరియు శ్రీమతి భజన సౌద్ (రుణగ్రహీత/హామీదారు)కి చెందిన ఆస్తి అమ్మకం.**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్ వారికి రావలసిన బకాయి రూ. 36,85,984/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల ఎనభై ఐదు వేల తొమ్మిది వందల ఎనభై నాలుగు మాత్రమే)**లను నిర్ణీత సమయంలోగా చెల్లించవలసిందిగా కోరుతూ **23.01.2024న** డిమాండ్ నోటీసు జారీ చేసియున్నారు, మీరు సదరు నోటీసులో ఇచ్చిన సమయములోపల చెల్లించడములో విఫలమైనందున అధీకృత అధికారి & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడే చట్టములోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను **తేది: 27.07.2024న లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు.**
అందుచేత ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు** చెందిన బకాయి మొత్తము, తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారిచే ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్ణీత గడువులోగా మీ ఆస్తిని విడిపించుకొనవచ్చును.
**ఆస్తి యొక్క షెడ్యూల్:** (శ్రీ మహేందర్ సౌద్ మరియు శ్రీమతి భజన సౌద్ పేరున తనఖాపెట్టబడినది, తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: **02.12.2022,** తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **11983/2022,** ఎల్‌బి నగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది). రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ రెవెన్యూ మం॥, దావూద్‌ఖాన్‌గూడ గ్రా॥ వద్ద సర్వే నెం. 4 లో 167.5 చ॥గ॥లు లేదా 140.04 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 04 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** ప్లాట్ నెం. 3, **పడమర వైపు:** ప్లాట్ నెం. 4 పడమటి భాగము, **ఉత్తరం వైపు:** 25' వెడల్పు రోడ్డు, **దక్షిణం వైపు:** పొరుగువారి భూమి.
**గమనిక:** "చెన్నైలోని NCLT వారి ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"ను "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"గా విలీనం చేయబడింది. తదనంతరం 30.11.2022 నాటి పేరు మార్పు సర్టిఫికెట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం 30.11.2022 నుండి "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది.

తేది: 16.10.2025
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# విద్యుత్ఇన్‌ఫ్రా బలోపేతం విజన్-2047 దిశగా అడుగులు

### తెలంగాణ రైజింగ్ - 2047 అమలులో విద్యుత్ శాఖ కీలకం: డిప్యూటీ సీఎం బట్టి

### ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ శాఖ పనితీరుపై సమీక్ష సమావేశం






**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 17(నినాదం):** తెలంగాణ రైజింగ్ విజన్-2047 అమలులో విద్యుత్ శాఖ కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. డిప్యూటీ సీఎం ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ శాఖ అధికారులతోసమీక్ష సమా వేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గృహ, వ్యవసాయ, పారిశ్రామిక వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడానికి అవసరమైన చర్యలపై ప్రతీ సలహా నోట్ చేసుకోవడం జరగిందని తెలిపారు. ఖమ్మం కలెక్టర్ కోరిన విధంగా భవిష్యత్ అవసరాల దృష్ట్యా సబ్ స్టేషన్ ఏర్పా టుకు స్టడీ చెసి ప్రతిపాదనలు తయారు చేయాలని తెలిపారు. జిల్లాలో పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచి రెండు 400 కేవీ సబ్ స్టేషన్లు మంజూరు చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రతి యంగ్ ఇండియా సమీకృత గురుకులం సమీపంలో విద్యుత్ సరఫరా ఇబ్బందిలేని విధంగా సబ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ స్తంభాలు, వైర్లు లూజుగా ఉండకూడదని, ప్రతి వారం పొలంబాట కార్యక్రమం ద్వారా పరిశీలించి నివారణ చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం అన్నారు ప్రజల నుండి వచ్చే సమస్యల కోసం డయల్ 1912ను మరింత విస్తృతంగా ప్రచారం చేయాలని, సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఇందిరా సౌర గిరిజన వికాసం పథక కింద సోలార్ పంప్ సెట్లు, ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులు, దేవాదాయ భూములలో సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటు వంటి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. పైలట్ ప్రాజెక్ట్ కింద ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాల కొన్ని గ్రామాల్లో పూర్తి స్థాయి సోలార్ విద్యుత్ సరఫరా కోసం చర్యలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద లబ్ధిదారులకు జీరో బిల్లులు అందిస్తూ, నెలలో ప్రభు త్వం చెల్లించే మొత్తం వివరాలను కూడా చూపించనుందని, విద్యుత్ సిబ్బందికి యూనిఫామ్, ప్రమాద బీమా, విద్యుత్ అంబులెన్స్ వంటి సౌకర్యాలను కూడా అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యంతో విద్యుత్ సంబంధిత ఇన్‌ఫ్రా పెంపు కీలకమని అన్నారు. ఖమ్మం నగరంలో మయూరి సెంటర్, బస్టాండ్ ప్రాంతాల్లో పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని కొత్త ఇండోర్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో విద్యుత్‌శాఖ డైరెక్టర్లు, ఎస్ఈ., డిఈ,ఏడీఇలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫైర్ స్టేషన్‌ను సందర్శించిన 'నారాయణ' విద్యార్థులు





**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 17 (నినాదం) :** నారాయణ స్కూల్ విద్యార్థులను అనుభవపూర్వక అభ్యాసాన్ని అందించే ప్రయత్నంలో భాగంగా ఈ-టెక్నో విద్యార్థుల కోసం జిల్లా కేంద్రంలోని ఫైర్ స్టేషన్ సందర్శన నిర్వహించింది. ఈసందర్శనకు ఏజీఎం శివాజీ, ప్రిన్సిపాల్ చందన, ఈకిడ్స్ జెడ్ సీఓ కల్పన, ఏవో రామ కృష్ణ,వైస్‌ప్రిన్సిపాల్ తిరుమల నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చందన మాట్లాడుతూ అగ్నిమాపక భద్రత, నివారణ చర్యల గురించి పిల్లలలో అవగాహన కల్పించడం ఈ సందర్శన లక్ష్యమని, విద్యార్థులను అగ్నిమాపక కేంద్రం పర్యటనకు తీసుకువచ్చినట్లు తెలిపారు. అగ్నిమాపక శాఖ ఉపయోగించే వివిధ పరికరాలు, వాహనాల గురించి వారికి వివరించారు. అగ్నిమాపక భద్రత ప్రాముఖ్యత, అత్యవసర పరిస్థితుల్లో అగ్నిమాపక సిబ్బంది పాత్ర గురించి తెలుసుకోవడానికి ఈ సందర్శన విద్యార్థులకు ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందించిందన్నారు.

విద్యార్థులు ఉత్సాహంగా, సందర్శన అంతటా నిమగ్నమై, ప్రశ్నలు అడిగి తెలుసు కున్నట్లు తెలిపారు. అగ్నిమాపక భద్రత గురించి అవగా హన కల్పించడంలో అగ్నిమాపకశాఖ చేసిన కృషికి పాఠశాల అధికారులు తమ ప్రశంసలను వ్యక్తం చేశారు.

# బీసీ బంద్‌కు ఆమ్ ఆద్మీ పార్టీ పూర్తి మద్దతు



**పాలేరు అక్టోబర్.17( నినాదం):** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం. తెలంగాణా లో శుక్రవారం తలపెట్టిన బీసీ 42% రిజర్వేషన్‌కు మద్దతుగా ఆమ్‌ఆద్మీ పార్టీ రాష్ట్ర కమిటీ పూర్తిమద్దతు ప్రకటించింది. ఆమ్ ఆద్మీపార్టీ అధ్యక్షులు పసుమర్తి శ్రీనివాస్,బీసీ నాయకులుతో సమావేశంలో రాష్ట్రనాయకులు బంద్‌కు పూర్తిమద్దతు పార్టీ నుండీ ఉంటుందని ఖమ్మం జిల్లా ఆమ్‌ఆద్మీపార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు స్వర్ణసుబ్బారావు, పసుమర్తి శ్రీనివాస్ శుక్రవారం బంధుకు కార్యకర్తలు, బంద్‌లో పాల్గొని అభిమానులు బంద్‌ను విజయవంతం చేయాలి అని పిలుపు నిచ్చారు.

# సెపక్ తక్రా రాష్ట్ర జట్టుకు ఎంపికైన జిల్లా క్రీడాకారులు





**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 17 (నినాదం) :** గోవాలో జరిగే 35వ జాతీయస్థాయి టోర్నమెంట్ కు తెలంగాణ జట్టుకు జిల్లా నుండి ముగ్గురు క్రీడాకారు ఎంపిక కావడం జరిగింది. పురుషుల విభాగంలో ఉదయ్ కుమార్, మహిళల విభాగంలో పూజిత, లాస్య ప్రియ ఎంపికైనట్లు జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గాదరి సంజీవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 21,22వ తేదీలలో వనపర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగినటువంటి టోర్నమెంట్లో జిల్లా జట్టు మహిళల విభాగంలో మొదటి స్థానం కైవసం చేసుకుంది. పురుషుల విభాగంలో జిల్లా జట్టు మూడోస్థానం తీసుకొని రాష్ట్రజట్టుకు ఉదయ్ కుమార్ ఎంపికయ్యాడు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 23 నుంచి 27 వరకు గోవాలో జరిగే 35వ సెపక్ తక్రా సీనియర్ నేషనల్ టోర్నమెంట్‌లో పాల్గొంటారు. రాష్ట్ర జట్టుకు క్రీడాకారులు ఎంపికపట్ల జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ అధ్యక్ష,,కార్యదర్శులు కేశ వేణు, గాధరి సంజీవ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

# పత్తి సిసిఐ ద్వారా అమ్మకాలపై రైతులు అవగాహన కల్పించుకోవాలి

**- డివిజన్ వ్యవసాయ సంచాలకులు కొంగర**



**ఖమ్మం, అక్టోబర్ 17(నినాదం):** రైతులు పండించిన పత్తి పంటను సీసీఐ ద్వారా ఏ విధంగా అమ్ముకాలు చెయ్యాలో వ్యవసాయ అధికారులు తెలిపిన విధంగా అవగాహన పెంపొందించుకోవాలని ఖమ్మం డివిజన్ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలం రాంక్యా తండా గ్రామం నందు జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులు యొక్క పత్తి పంట సీసీఐ కు అమ్ముకోవడానికి కపాస్ కిసాన్ ఆప్ నందు స్లాట్ బుకింగ్ గురించి మరియు దాని యొక్క వాడకం గురించి రైతులకు వివరించడం జరిగినది. యాసంగి విత్తన మెళకువలు పండించే రైతులు రిజిస్టర్ కంపెనీ నుంచి విత్తనం తీసుకోవాలని అలాగే విత్తనం తీసుకునే ముందు కంపెనీ ద్వారా బిల్ తీసుకోవాలని, నకిలీ కంపెనీల విత్తనాల కొనుగోలు నుండి గ్రామాలలో రైతులకు జాగ్రత్తగా ఉండాలని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వి సాయి వేదవ్యాస్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కార్యకర్తల అభిప్రాయం మేరకే అధ్యక్షున్ని ఎన్నుకోవడం సంతోషం

### ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి






**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 17 (నినాదం) :** నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షున్ని ఎన్నికల్లో కార్యకర్తల అభిప్రాయం సేకరణలో భాగంగా డిచ్‌పల్లి, ధర్పల్లిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సంఘటన్ శ్రీజన్ అభియాన్ సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో కార్యకర్తల చే జిల్లా అధ్యక్షున్ని ఎన్నుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. ఇతర పార్టీల్లాగా పై అధికారుల నిర్ణయం కాకుండా,కార్యకర్తలే నాయకుని ఎన్నుకోవడం కాంగ్రెస్ ప్రత్యేకత అన్నారు. నిజామాబాద్ జిల్లాకు అగ్రికల్చర్ కళాశాల కేటాయించినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. అగ్రికల్చర్ కళాశాల నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఏర్పడేందుకు తాను వర్షాకాల శాసనసభ సమావేశాల్లో చేసిన కృషిఫలించిందని చెప్పారు. 42 శాతం బీసీ రిజర్వేషన్‌పై కాంగ్రెస్ కట్టుబడి ఉందని, కానీ బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు దానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయన్నారు. బీసీ సంఘాలు పిలుపునిచ్చిన రాష్ట్రబంద్‌కు కాంగ్రెస్ పూర్తిమద్దతు ఇస్తుందని ఎమ్మెల్యే భూపతిరెడ్డితెలిపారు. అలాగే త్వరలో నిజామాబాద్ జిల్లాకు వెటర్నరీ కాలేజ్ కూడా కేటాయించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరినట్లు తెలిపారు.

**కాంగ్రెస్ సేవాదారులకే ప్రాధాన్యత**
**కర్ణాటక ఎమ్మెల్యే, ఏఐసీసీ పరిశీలకుడు రిజ్వాన్ అర్షద్**

కాంగ్రెస్ పార్టీకి కనీసం 5 సంవత్సరాలుగా నిష్కళంకంగా సేవలందించిన, ప్రజలతో కలిసి పనిచేసే కార్యకర్తకే జిల్లా అధ్యక్ష పదవి దక్కేలా చర్యలు తీసుకుంటామని కర్ణాటక ఎమ్మెల్యే,ఏఐసీసీ పరిశీలకుడు రిజ్వాన్‌అర్షద్ అన్నారు.గ్రామాల వారీగా, మండలాల వారీగా కార్యకర్తల అభిప్రాయాలను సేకరించి ఏఐసీసీకి పంపిస్తామని తెలిపారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలో ఈనియామక ప్రక్రియ జరుగుతోందన్నారు. గతంలో పార్టీలో రైతులు, మైనార్టీలు, బలహీన వర్గాలు నష్టపోయారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు ఐక్యంగా పని చేసి పార్టీ విజయాన్ని సాధించాలని పిలుపునిచ్చారు.సమావేశంలో పార్లమెంటరీ అబ్జర్వర్ బల్మూరి వెంకట్, నర్సింగ్‌రావు, మాజీ మేయర్ పరిజతంరెడ్డి,ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, శేఖర్ గౌడ్, మునిపల్లి సాయి రెడ్డి, నగేష్ రెడ్డి, మారా చంద్రమోహన్‌రెడ్డి, వేణుయాదవ్‌తోపాటు పలు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు,సొసైటీచైర్మన్లు,డైరెక్టర్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ల అమలులో కేంద్రం అడ్డంకులు

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్17 (నినాదం)** రాజకీయ పరమైన వక్రబుద్ధితోనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 42శాతం బిసి రిజర్వేషన్ల బిల్లు అమలులో అడ్డంకులు సృష్టిస్తోందని, దీన్ని తెలంగాణ సమాజం తిప్పికొట్టి కేంద్రానికి బుద్ధి చెప్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. రాష్ట్ర బిసి జేఏసీ పిలుపుమేరకు 18న జరగనున్న బంద్ జయప్రదం చేయాలనీ, బంద్ విజయవంతంకోసం చేపట్టాల్సిన కర్తవ్యాలపై రాజకీయ పక్షాలు, బిసి, సామాజిక, జర్నలిస్టు, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. సాబీర్ పాషా మాట్లాడుతూ బిసి వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుచేస్తేనే వారికి సముచిత న్యాయం జరుగుతుందని, దీనిపై రాష్ట్ర సభల్లో ఆమోదం చేసి పంపితే బిల్లుకు ఆమోదం లభించకుండా కేంద్రం కుట్ర చేస్తోందని విమర్శించారు. తెలంగాణ చట్టసభలు, రాష్ట్ర ప్రజలు సంపూర్ణంగా మద్దతు తెలుపుతుంటే కేంద్రానికి వచ్చిన ఇబ్బందేమిటనీ ప్రశ్నించారు. రాష్ట్రంలో బిసి వర్గాల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ వారికి సామజిక, ఆర్థిక, రాజకీయ ప్రతినిధ్యంలో తీరని అన్యాయం జరుగుతోందని, అక్కడి ప్రజల ఆకాంక్షలను, మనోభావాలను కేంద్రం గుర్తించకుండా బిసి వర్గాల హక్కులను కాలరాసేవిధంగా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. కేంద్రం స్పందించి బిల్లు ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలనీ, లేనిపక్షంలో ఉద్యమాల ద్వారా కేంద్రానికి కునుకులే కుండా చేస్తామని హెచ్చరించారు. 18న జరిగే బందు, నిరసన ఉద్యమాల ద్వారా కేంద్రానికి తెలంగాణ ప్రజల ఐక్యతను, పోరాట సత్తాను చవిచూపించాలని పిలుపునిచ్చారు. దీటి లక్ష్మీపతి అధ్యక్షత జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో విపక్ష పార్టీలు, బిసి, మైనార్టీ, సామజిక, జర్నలిస్టు సంఘాల నాయకులు కంచర్ల జమలయ్య, గొల్లపల్లి దయానంద్, రజాక్, అనుదీప్, కాసుల వెంకట్, వంగ వెంకట్, మద్దెల శివకుమార్, జక్కుల రాములు, యూసుఫ్, అబిద్, కురుమెళ్ళ శంకర్, భూపతి శ్రీను, కోడి లింగయ్య, డి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారునికి కళ్యాణ చెక్కును అందజేత



**ఖమ్మం, అక్టోబర్ 17(నినాదం):** లబ్ధిదారుడికి కళ్యాణ్ లక్ష్మి చెక్కును అందించారు. శుక్రవారం ఖమ్మం నియోజకవర్గం పరిధిలోని రఘునాధపాలెం మండలం వేపకుంట్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో పాలె వెంకన్న కూతురికి కళ్యాణలక్ష్మి చెక్కును మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు మంజూరు అయిన చెక్కును పాల వెంకన్నకి అందించారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరరావు చవగాని రామారావు చల్లగుండ్ల శ్రీనివాసరావు రెంటాల దానయ్య బానోతు నాగేందర్ నాయక్ బానోత్ వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు

### శంకర్ భవన్ పాఠశాలను

# తనిఖీ చేసిన దక్షిణ మండల ఎంఈవో



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 17 (నినాదం) :** ఎఫ్‌ఎల్‌ఎన్‌లో భాగంగా ప్రతి ఒక్క విద్యార్థి చదవడం రాయడం నేర్చుకునే విధంగా బోధించాలని నిజామాబాద్ దక్షిణ మండల విద్యాధికారి సాయి రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని జిపిఎస్ కోటగల్లి శంకర్ భవన్ పాఠశాలను ఎంఈవో శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐదో తరగతి ఇంగ్లీష్ బోధనను తరగతి గదిలో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ను పరిశీలించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచందర్ గైక్వాడ్, ఉపాధ్యాయులు ప్రసన్న, లక్ష్మి ,మమత, సౌందర్య, ముకుంద్, నందిని, సంతోష్ ఉన్నారు.

# బహిరంగ సభకు సిపిఐ శ్రేణులను సిద్ధం చేయండి

### 60 రోజుల పాటు వాడవాడలా శతాబ్ది ఉత్సవ ప్రచారం

### సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్




**ఖమ్మం, అక్టోబర్ 17(నినాదం):** సిపిఐ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో డిసెంబర్ 26న జరిగే భారీ బహిరంగ సభకు సంబంధించి పార్టీ క్యాడర్ను సిద్ధం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కోరారు. ఖమ్మం నగరంలోని ప్రతి ఇంటికి శతాబ్ది ఉత్సవాల సందేశాన్ని అందించాలన్నారు. సిపిఐ నగర సమితి సమావేశం శుక్రవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో నగర కార్యదర్శి ఎస్కె జానిమియా అధ్యక్షతన జరిగింది. సమావేశంలో దండి సురేష్ మాట్లాడుతూ వందేళ్ల కమ్యూనిస్టు పార్టీ ప్రస్థానంలో అనేక పోరాట విజయాలు ఉన్నాయని వాటన్నింటిని నేటి తరానికి తెలియజేయాల్సి ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో మహత్తర పోరాటాలకు కమ్యూనిస్టు పార్టీ వేదికగా నిలిచిందని నాటి సాయుధ తెలంగాణ రైతాంగ పోరాటం నుంచి నిన్న మొన్నటి తెలంగాణ ఉద్యమం ఆ తర్వాత ప్రజా సమస్యల పరిష్కారం వరకు కమ్యూనిసు పార్టీ ప్రజల పక్షాన -నిలిచిందన్నారు. ఖమ్మం జిల్లాలో గ్రామ గ్రామాన సిపిఐ పోరాట గుర్తులు ఉన్నాయని యావత్ చరిత్రను నేటి తరానికి తెలియజేసే లక్ష్యంతో శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకత్వంతో పాటు 40 దేశాల నుంచి విదేశీ కమ్యూనిస్టు ప్రతినిధులు హాజరయ్యే ఈ సభ ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని సురేష్ కోరారు. సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ -సభ్యులు పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, ఏనుగు గాంధీ, జిల్లా సమితి సభ్యులు నూనె శశిధర్, తాటి నిర్మల, వరదా నర్సింహారావు, బోడా వీరన్న, సైదా, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య చికిత్స కోసం విద్యార్థినికి ఎల్ఓసి అందించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 17: (నినాదం):** రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తన క్యాంపుకార్యాలయంలో శుక్రవారం ఇంటర్ విద్యార్థిని పి. శ్లోక వైద్య చికిత్స నిమిత్తం లక్ష రూపాయల ఎల్ఓసి అందజేశారు. ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన ఇంటర్ విద్యార్థిని పి. శ్లోక ఐదేళ్లుగా ఎముకలకు వచ్చిన ట్యూమర్ కారణంగా ఇబ్బంది పడుతోందని, ఇప్పటికే ఎడమ చేయి తొలగించగా, వెన్నెముక సర్జరీ కూడా జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఊపిరితిత్తుల్లో కూడా ట్యూమర్ ఏర్పడిందని, తండ్రి కూడా లేకపోవడంతో, చికిత్స కోసం ఆర్థిక సాయం చేయాలంటూ మంత్రి తుమ్మల ను శ్లోక కుటుంబ సభ్యులు ఆశ్రయించగా, ప్రభుత్వం ద్వారా రూ. లక్ష మంత్రి తుమ్మల ఎల్ఓసి ఇప్పించారు. కృత్రిమ చెయ్యి ఏర్పాటుతో పాటు, పై చదువుల విషయంలో సాయం చేస్తానని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు. ప్రస్తుతం శ్లోక ఖమ్మంలోని సాహితి ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతోంది. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, తదితరులు పాల్గొన్నారు.

### బీసీ సంఘాల బంద్‌కు బిజెపి పార్టీ పూర్తి మద్దతు



**మధిర, అక్టోబర్ 17 (నినాదం):** బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని ఈనెల 18న బీసీసంఘాల నాయకులు తలపెట్టిన తెలంగాణ రాష్ట్రబంద్‌కు బిజెపి పార్టీ పూర్తి మద్దతునిస్తుందని ఖమ్మం జిల్లా కార్యదర్శి కుంచం కృష్ణారావు తెలిపారు. ఈ బంద్ కు విద్యాసంస్థలు, వాణిజ్య సంస్థలు, హొటల్స్, వివిధ ప్రైవేట్ సంస్థలు అందరూ బంద్‌కు సహకరించాలని బిజెపి పార్టీ తరఫున కోరారు. కార్యక్రమంలో మధిర టౌన్ అధ్యక్షుడు శివరాజు సుమంత్, జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు చిలువేరు సాంబశివరావు, దోసపాటి వెంకట నాగ సోమేశ్వరరావు, రావులపల్లి కృష్ణ, చిట్యాల శేష్ కుమార్, మండల నాయకులు బియ్యవరపు రామకృష్ణ,పెరుమాళ్ళపల్లి మోహన్‌రావు, పగడాల నాగేంద్రబాబు, రవీంద్ర,మాధవ్, దినకర్, రామకృష్ణ, రమేష్, గౌసుద్దీన్, ప్రభుదాస్, రఘురాం తదితరులు పాల్గొన్నారు.

# బంద్‌కు నరసింహారావు గౌడ్ మద్దతు



**మధిర, అక్టోబర్ 17 (నినాదం):** బీసీలకు 42% రిజర్వేషన్ కోసం బీసీల సంఘాల జేఏసీ 18న చేపట్టే బంద్ కు మద్దతు ప్రకటించిన తెలంగాణ గౌడ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ నరసింహారావు గౌడ్. శనివారం ఖమ్మం జిల్లాలో జరిగే బంద్‌కు గౌడ సోదరులందరూ పాల్గొని బంద్‌ను విజయవంతం చేయవలసిందిగా పిలుపునివ్వడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శరత్ గౌడ్, జిల్లా నాయకులు యార్లగడ్డ రమేష్, మరీదు పరమయ్య మరియు కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

# మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిపిఆర్ ప్రోగ్రాం




**మధిర, అక్టోబర్ 17(నినాదం):** మధిర ప్రభుత్వ జూనియర్‌కళాశాలలో అక్టోబర్ 17న టెలిమానస్ ప్రోగ్రామ్‌ను డాక్టర్ రాములు నాయక్, డాక్టర్ పృథ్వీరాజ్, ప్రిన్సిపల్ బిజ్జ దాస్ కండక్ట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలోవిద్యార్థులకు సిపిఆర్ అనగా శ్వాసకోస పునర్జీవన చర్య ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో మన చుట్టుపక్కల ఎవరికైనా హార్ట్ ఎటాక్ వచ్చి ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఉంటే వారికి వెంటనే సిపిఆర్ ద్వారా ప్రాణాలను రక్షించవచ్చునని ఇదే కాక టెలిమానస్ హెల్ప్ లైన్ నెంబర్ 14416 ద్వారా మరెన్నో విషయాలను తెలుసుకోవచ్చని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్‌పిఓబి తౌరియా, ఆర్ లత, ఎస్కె షహీనా బేగం, యు.కృష్ణ, జి.కృష్ణ, ఆర్‌సి హెచ్ సాంబయ్య, జి.విక్రం, బి.ఉపేందర్, ఎం.లాలయ్య, టి నాగరాజు, టి దేవదాస్ అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఎం నుంచి కటారి రాములు, పిట్ల నరేష్‌ల బహిష్కరణ




**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 17 (నినాదం) :** పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న కటారి రాములు, పిట్ల నరేష్ లను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు సిపిఎం నగర కార్యదర్శి బెజ్జం సుజాత తెలిపారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సిపిఎం పార్టీలో క్రమశిక్షణగా, పార్టీ నిబంధనకు అనుగుణంగా ఉండే వారిని మాత్రమే కొనసాగిస్తామని, వారు క్రమశిక్షణను ఉల్లంఘించి నిబద్ధతకు వ్యతిరేకంగా వ్యవహరించిన వారిని పార్టీ నుండి బహిష్కరించడం జరుగుతుందన్నారు. సిపిఎం పార్టీ నగర కమిటీ, సాధారణ సభ్యత్వం నుండి కటారి రాములు, పిట్ల నరేష్ లను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఇకపై వారికి సిపిఎం పార్టీకి వారికి ఎలాంటి సంబంధం ఉండదని తెలిపారు. ఈ సమావేశంలో నగర నాయకులు నల్వాల నరసయ్య, బొప్పని అనసూయ, అడివాల అనిత సిర్ప లింగం తదితరులు పాల్గొన్నారు.

### బంద్‌ను విజయవంతం చేయగలరు

**- కాంగ్రెస్ నాయకుడు పూర్ణచంద్రరావు**



**ఖమ్మం, అక్టోబర్ 17(నినాదం):** నేడు జరుగు రాష్ట్ర బంద్‌ను ప్రతిఒక్కరు విజయవంతం కృషి చేయాలని కోయచిలుక మాజీఉపసర్పంచ్ చెరు కూరి పూర్ణచంద్రరావు అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల కొరకు కులగణన నిర్వహించి బీసీలఅభ్యున్నతికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సామా జిక. ఆర్థిక.విద్య. ఉపాధి. రాజకీయం బీసీలు చైతన్య వంతం కావాలని అన్నిరంగాల్లో రాణించాలని రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు 42% రిజర్వేషన్ బిల్లు క్యాబినెట్లో ఆమోదం పొందింది. కానీ కేంద్రలో BJP ప్రభుత్వం బీసీల పట్ల చిత్తశుద్ధి లేక వారి అభ్యున్నతికి అడ్డుప డుతుంది కావున బీసీ సోదర సోదరీమణులారా నేడు జరుగు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బీసీబిల్లు 42% రిజర్వేషన్ కేంద్రంలో ఆమోదం పొందాలని బంద్‌కు పిలుపునివ్వడం బీసీ సోదర సోదరీమణులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# బీసీ బంద్.. మరో తెలంగాణ ఉద్యమానికి నాంది పలకనుందా ?

### నేడే బంద్‌కు అన్ని పార్టీలు, కుల సంఘాలు సంపూర్ణ మద్దతు







**మణుగూరు అక్టోబర్ 17 (నినాదం):** బీసీ రిజర్వేషన్లు న్యాయస్థానాలు కొట్టి వేయడాన్నినిరసిస్తూ శనివారం తెలంగాణ బంద్ పిలుపునిచ్చారు. దీంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలో అన్ని రాజకీయ పార్టీలు కుల సంఘాలు కార్మిక సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. నేడు జరిగే తెలంగాణ బంద్ బీసీ రిజర్వేషన్లను 42 శాతం అమలు చేయాల్సిందేనని అన్ని వర్గాల ప్రజలు సంపూర్ణ మద్దతుతెలుపుతున్నారు. దీంతో తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలో జరిగిన సకల జనుల సమ్మె కా నున్నదా ? అని ప్రతి ఒక్కరికి అనుమానం కలిగిస్తుంది. గత తెలంగాణ విభజన సమయంలో అన్ని కుల సంఘాలు అన్ని జాతుల వారు కార్మికులు కర్షకులు రోడ్డుపైకి రావడంతో అప్పుడు జరిగిన సకల జనుల సమ్మె తో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందనేది తెలంగాణ ప్రజలు జగమెరిగిన సత్యం. బీసీరిజర్వేషన్లున్యాయస్థానాలు వ్యతిరేకించడంతో 42% శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సిందేనని రాష్ట్ర ప్రభుత్వాన్ని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రేపు సకల జనుల సమ్మె జరగనున్నదని పరిశీలకులు భావిస్తున్నారు. అప్పుడు జరిగిన తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్రం నీళ్లు నిధులు నియామకాలు లాంటి సమస్యలపై అన్యాయం జరుగుతుందని తెలంగాణ ప్రజలు గొంతు ఎత్తారు. ఇప్పుడు బీసీసంఘాలకు జరుగుతున్న అన్యాయంపై అన్ని కుల సంఘాలు అన్ని పార్టీలు రోడ్డు ఎక్కేందుకు సిద్ధమవడం పెద్ద చర్చ నీయాంశంగా మారింది. బీసీ రిజర్వేషన్ అనేది కేవలం వెనుకబడిన కులాలకు చెందిన వారిదికాదని ఇదికేవలం ప్రజాసమస్యగా భావించాలని ప్రతిఒక్కరూ మద్దతు ఇవ్వటం ఆశ్చర్యం కలిగిస్తుంది. బిసి రిజర్వేషన్లు వ్యతిరేకిస్తే తెలంగాణ రాష్ట్రంలో ఆ పార్టీని ఎండ కట్టడం ఖాయమని అన్ని పార్టీలకు ఒక భయం ఏర్పడినట్లు సమాచారం. ఇందుకోసమే సకల జనులు సమ్మెను మైమరిపించే విధంగా రోడ్డుపై బైఠాయించేందుకు ఎవరికి వారు నిర్ణయాలు తీసుకొని రేపు బందుకు సంపూర్ణ మద్దతు తెలిపే అవకాశం ఉన్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎన్ని బందులు హర్తాలు,అరెస్టులు జరిగిన అప్పటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగి రాలేదు ఆ తర్వాత సకల జనుల సమ్మెతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగి వచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించడం ప్రజలకు ఆ అనుభవాన్ని వెన్నతో పెట్టిన విద్యగా మారిపోయింది. సమ్మెంటు చేస్తే సంపూర్ణ మద్దతుతో చేయాలి తప్ప అరక కొరకగా చేయకూడదని నిర్ణయం తెలంగాణ ప్రజల్లో ఆలోచనలు బలమైన నిర్ణయం గాఏర్పడినట్లు తెలుస్తుంది. బీసీ రిజర్వేషన్ 42 శాతాన్ని ప్రభుత్వం రేవంత్‌రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి కుల గణన నిర్వహించి బీసీలు, శాతం ఎక్కువగా ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిసింది. ఆ తర్వాత శాసన సభలో బిల్లు ఆమోదించి రాష్ట్రపతికి గవర్నర్‌కి నివేదించిన ఆమోదించకపోవడంతో, న్యాయస్థానాలను ఆశ్రయించాల్సి వచ్చింది. న్యాయస్థానాలు కూడా బీసీ రిజర్వేషన్ను కొట్టు వేయడంతో ఒక్కసారిగా జనాల్లో ఉక్రోశం పెరిగింది. ఆవేదనతో రేపు సకల జనుల సమ్మెలో పాల్గొన్నట్లు సమాచారం. అయినా సమ్మెకు అన్ని పార్టీలు మద్దతు ఇచ్చిన బిజెపి చివరి నిమిషంలో బందుకు మద్దతు ఇవ్వడం ప్రజల్ని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. బిజెపి పార్టీ వ్యవహార శైలి చూస్తుంటే అన్ని వడ్డించేవాడే అడుక్కునే వాడిగా మారిపోయిందా అనే సామెత తెలంగాణ ప్రజలకు గుర్తొస్తుంది. తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఐదు కోట్ల మందిలో సుమారు నాలుగు కోట్ల మంది బీసీ రిజర్వేషన్ మద్దతు తెలుపుతు న్నట్లు ప్రభుత్వ సర్వే లెక్కల ద్వారా తెలుస్తుంది. కానీ బీసీ రిజర్వేషన్ను న్యాయస్థానాలు కొట్టివేయటం తెలంగాణ ప్రజలకు మింగుడు పడటం లేదు. రేపు పినపాక నియోజకవర్గంలో జరిగే బందులో సకల జనులు బందులో పాల్గొన్నట్లు ఇంటిలిజెంట్ ,మేధావి వర్గాల సమాచారం బట్టి తెలుస్తుంది. రేపు జరగబోయే బందు ఏ విధంగా ఉంటాదో వేచి చూడాల్సిందే.

# ఆత్మనూన్యత భావాన్ని విడనాడండి..

**ప్రతి విద్యార్థి జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి..**

**ప్రతిబంధకాలను అధిగమించినప్పుడే**

**అశించిన స్థాయికి ఎదుగుతాం..**

**ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో**

**ఉన్నత శిఖరానికి చేరండి..**

**కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**



**విజయవాడ, అక్టోబర్17(నినాదం):** ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యార్థులు ఆత్మనూన్యత భావాన్ని విడనాడి, జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ప్రతిబంధకాలను అధిగమించి ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఉత్తమ విద్యను అభ్యశించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ విద్యార్థులకు సూచించారు. సంక్షేమ వసతి గృహాల నిర్వహణ పరిశీలించేందుకు శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ గుణదల గంగిరెద్దుల దిబ్బలో గల సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థినీ, విద్యార్థులతో కలసి అల్పాహారం చేశారు. తొలిత జిల్లా కలెక్టర్ గంగిరెద్దుల దిబ్బలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాన్ని తనిఖీ చేశారు. 128 మంది ఇంటర్, పీజి విద్యార్థులకు గాను 114 మంది విద్యార్థులు హాజరయ్యారు. మెను ప్రకారం పెసరపప్పుపొంగలి, పుట్నాల చెట్నీ, కోడిగుడ్డు, మిల్లెట్ చిక్కీ విద్యార్థులకు అందించే తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసి నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలలో వసతి పొంది విద్యనభ్యశించే విద్యార్థులు ఆత్మనూన్యత భావాన్ని విడనాడాలన్నారు. పేద విద్యార్థులు ఉత్తమ విద్యను అభ్యశించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి అధునాతన మౌలిక వసతులు. పౌష్టికాహారాన్ని అందించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. చిన్నతనంలో తాను కూడా హాస్టల్‌లో ఉంటూ విద్యను అభ్యశించి ఈ స్థాయికి ఎదిగిన వాడినేనన్నారు.. అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు ఎదురయ్యే ప్రతిబంధకాలను అధిగమించాలని అప్పుడే అనుకున్న ఫలితాలు సాధించగలుగుతామన్నారు. ఎంతో మంది మహానుభావాలు వసతి గృహాలలో ఉండి చదువుకుని అత్యంత ప్రతిభావంతులయ్యారని వారిని ఆదర్శంగా తీసుకుని కష్టాన్ని ఇష్టంగా చేసుకుని శ్రమించాలని సూచించారు. విద్యార్థులకు స్టార్టప్, స్కిల్ డవలప్‌మెంట్ గురించి వివరించి వినూత్నంగా ఆలోచించేలా చర్యలు తీసుకోవాలని, ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ హబ్‌ను విద్యార్థులకు సందర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టల్ సంక్షేమ అధికారి విద్యార్థుల భవిష్యత్ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరచాలన్నారు. ముఖ్యంగా ఆరోగ్యం, క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు చైతన్యంతులను చేసి పట్టుదలతో మంచి విద్యను అభ్యశించేందుకు కృషి చేయాలన్నారు. సంక్షేమ వసతి గృహాలకు ప్రత్యేక అధికారులను నియమించి వారానికి ఒక రోజు హాస్టల్స్‌ను సందర్శించి నిర్వహణలో లోపాలను గుర్తిస్తే సరిచేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యంగా విద్యార్థుల ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, కాచి చలార్చిన నీటిని వినియోగించాలన్నారు. హాస్టల్స్‌కు సరఫరా చేసే మినరల్ వాటర్ ప్లాంట్లను వాటర్‌ను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలన్నారు. వసతి గృహ నిర్వహణలో పచ్చదనం, పరిశుభ్రత, పారిశుధ్యానికి అత్యంత ప్రాదాన్యతనిచ్చి నిర్వహించినప్పుడు విద్యార్థులలో మానసిక ఉల్లాసం పెరిగి ఆరోగ్యంతో పాటు మెరుగైన విద్యను అభ్యశించేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. వసతి గృహాలలో కిచెన్ షెడ్ల నిర్వహణను నిశితంగా పరిశీలించాలన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతిగృహంలో లివింగ్ రూమ్, డైనింగ్ కిచెన్ షెడ్ నిర్వహణకు సరిపోవడం లేదని, సాంఘీక సంక్షేమ బాలికల హాస్టల్ కంపౌండ్ వాల్ పై ఇనుప కంచెను ఏర్పాటు చేయాలని ఆయా వసతి గృహాల సంక్షేమ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అవసరమైన చర్యలు చేపట్టేలా జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సంక్షేమ వసతి గృహ తనిఖీలలో వెనకబడిన తరగతుల వసతి గృహ సంక్షేమ అధికారిణి ఎ. విజయదుర్గ, సిబ్బంది ఎం. రాజశేఖర్, రెహమాన్, పి. రాజశేఖర్, సాంఘిక సంక్షేమ వసతి గృహ సంక్షేమ అధికారిణి ఎ.వనజా రమణి, సిబ్బంది ఎం.సమాదానం, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

## రాజకీయాల్లో యువతకు భాగస్వామ్యం

**సేనతో సేనాని పేరిట వినూత్న కార్యక్రమం**

**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడి**



**అమరావతి, అక్టోబర్17(నినాదం):** రాజకీయ వ్యవస్థలో నవతరం యువతను భాగస్వామ్యం చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. సమాజంలో మార్పు కాంక్షించే ప్రతీ ఒక్కరికీ వారి వంతు సేవలు మాతృభూమికి అందించే అవకాశం కల్పించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా 'సేనతో సేనాని – మన నేల కోసం కలిసి నడుద్దాం' అంటూ ఒక వినూత్నమైన కార్యక్రమాన్ని జనసేన నిర్వహించనుందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ఔత్సాహిక యువతీ, యువకులు తమకు నచ్చిన అంశాన్ని ఎంచుకుని సేవలు అందించే అవకాశాన్ని ఈ వేదిక కల్పించనుందని తెలిపారు. మార్పు కోరుకుంటే రాదని.. మార్పు కోసం ప్రయత్నిస్తే వస్తుందని ఉద్ఘాటించారు. ఈ ప్రయత్నంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకునేందుకు ఖీఖీ కోడ్ స్కాన్ చేసి, లేదా లింక్ మీద క్లిక్ చేసి ఇప్పుడే రిజిస్టర్ చేసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు.

## తిరుపతి కలెక్టరేట్‌కు..
# బాంబు బెదిరింపు




**తిరుపతి, అక్టోబర్17(నినాదం):** తిరుపతి కలెక్టరేట్‌ను బాంబులతో పేల్చేస్తామంటూ గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో రంగంలోకి దిగిన బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందం కలెక్టరేట్‌లోని వివిధ విభాగాలు, పరిసర ప్రాంతాలను పరిశీలించింది. కలెక్టర్ ఛాంబర్‌తో పాటు కార్యాలయంలోని వివిధ శాఖలకు చెందిన గదులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని నిర్ధరించారు. తిరుపతి కలెక్టర్ కార్యాలయ అధికారిక మెయిల్‌కు తమిళనాడు నుంచి బెదిరింపు మెయిల్ వచ్చినట్టు గుర్తించారు. గడచిన 15 రోజులుగా బాంబు బెదిరింపుల మెయిల్స్ వరుసగా రావడం కలకలం రేపుతోంది.

## ఆర్థిక సాయం మాత్రమే..
# పేదరిక నిర్మూలన కాదు

**ఆత్మగౌరవంతో వారు ఎదిగేలా చేయాలి**

**అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవంపై బాబు**



**అమరావతి, అక్టోబర్17(నినాదం):** పేదరిక నిర్మూలన అంటే కేవలం ఆర్థిక సాయం చేయడం కాదని... వారి ఆత్మగౌరవాన్ని కాపాడటం, ఎదగడానికి అవకాశాలను కల్పించడమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం స్పందించారు. పేదరిక నిర్మూలన కోసం కూటమి ప్రభుత్వం తొలిరోజు నుంచి పనిచేస్తోందన్నారు. అనేక సంక్షేమ పథకాలు ఇస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. అలాగే పేదరిక నిర్మూలనే లక్ష్యంగా చేపట్టిన పీ4 కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లోని ప్రధాన లక్ష్యం పేదరిక నిర్మూలన. ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు కూటమి ప్రభుత్వం మొదటి రోజు నుంచి పనిచేస్తోంది. 16 నెలల్లో 1 లక్ష కోట్ల రూపాయలకు మించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. దేశంలో ఎక్కడా లేనటువంటి విధంగా నెలనెలా రూ.2,758 కోట్లతో 'ఎన్టీఆర్ భరోసా పింఛన్లు' అందిస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా 207 'అన్న క్యాంటీన్లు' పునఃప్రారంభించి 5 రూపాయలకే పేదల ఆకలి తీరుస్తున్నాం. 'దీపం 2.0' పథకంతో పేదింటి మహిళలకు ఏడాదికి 3 ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. పేదింటి పిల్లలు చదువుకుని వృద్ధిలోకి రావాలన్న లక్ష్యంతో ఇంట్లో ఎంత మంది చదువుతుంటే అంతమందికి 'తల్లికి వందనం' కింద ఏడాదికి రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నాం. 'స్త్రీ శక్తి' పథకం ద్వారా ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. రైతులకు 'అన్నదాత సుఖీభవ' పథకం కింద మొదటి విడతగా రూ.7,000లు జమ చేశాం. 'మత్స్యకారుల సేవలో' పథకం కింద రూ.246 కోట్లు, ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమం కింద రూ.435 కోట్లు ఇచ్చాం. ఇలా సంక్షేమ పథకాలు ఇస్తూనే పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎంచుకున్న మార్గమే 'పి-4 జీరో పావర్టీ' కార్యక్రమం. అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం సందర్భంగా ఈ లక్ష్యానికి మనందరం పునరంకితమవుదాం అని పిలుపునిస్తూ.... పి-4 కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను' అంటూ సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు చేశారు.

# పీపీపీ మోడల్‌లో మెడికల్ కళాశాలల నిర్మాణం

**వైద్యరంగం అభివృద్ధికి మంచి అవకాశం**

**ఎలాంటి నష్టం లేదన్న మంత్రి సత్యకుమార్**



**విజయవాడ, అక్టోబర్17(నినాదం):** పీపీపీ మోడల్‌లో మెడికల్ కళాశాలల నిర్మాణం వల్ల నష్టం లేదని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మరోసారి స్పష్టం చేశారు. వైసీపీ అసత్య ప్రచారంతో రాద్ధాంతం చేస్తుందని మండిపడ్డారు. మెడికల్ కళాశాలలను అందుబాటులోకి తెస్తే ప్రజలకు మంచి జరుగుతుందని వెల్లడించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. 33 యేళ్ల తరువాత మళ్లీ ప్రభుత్వానికి ఆ కళాశాలు చెందుతాయని.. మెడికల్ కళాశాలలు పూర్తి అయితే 1500 సీట్లు వస్తాయని.. ఇందులో 725 సీట్లు పూర్తిగా ఉచితమని ప్రకటించారు. ఎన్టీఆర్ వైద్య సేవల కింద కార్పొరేట్ ఆస్పత్రిలో వైద్యం అందిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలనే అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రజలకు ప్రతి చోటా మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు మంత్రి. జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు ఏదో మాట్లాడుతూ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 108, 104లను ప్రైవేటు వ్యక్తులతో నడిపారని గుర్తుచేసిన మంత్రి.. మెడికల్ కళాశాలలను ప్రైవేటు పార్టనర్ షిప్‌తో చేస్తే తప్పేంటి అని ప్రశ్నించారు. అసెంబ్లీ కి రా చర్చిద్దాం అంటే వచ్చే ధైర్యం లేదని విమర్శించారు. రిషికొండలో వందల కోట్లు తో భవనాలు నిర్మించారని.. మరి ఈ మెడికల్ కళాశాలలు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ప్రజలు చదవకుండా యువత మేదో సంపత్తిని జగన్ నాశనం చేశారని మండిపడ్డారు. నర్సీపట్నంలో మెడికల్ కళశాలను జగన్ నిర్మించలేదని.. ఐదు వందల కోట్లు అయితే జగన్ ఖర్చు పెట్టింది ఇరవై కోట్లు మాత్రమే అని తెలిపారు. మెడికల్ కళాశాలకు ఆయన ఇచ్చే నిర్వచనం ఏమిటో జగన్‌కే అర్థం కాదంటూ దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాతే ఈ మెడికల్ కాలేజీల నిర్మాణ పనులు మొదలయ్యాయని పేర్కొన్నారు. ప్రజలను తక్కువ అంచనా చేసిన జగన్‌కు తగిన గుణపాఠం చెప్పారని.. అయినా ఇంకా పాత పద్ధతిలోనే జగన్ వెళుతున్నారని విమర్శించారు. సెల్ఫ్ ÷నాన్స్ స్కీం తెచ్చింది జగనే అని.. ఇప్పుడు ఆయనే విమర్శిస్తున్నారని అన్నారు. బీజేపీ అధికార ప్రతినిధులపై గురుతర బాధ్యతలు ఉన్నాయన్నారు. ఏ అంశం మాట్లాడినా ఆ విషయంపై పరిజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. ఆగ్రహం, ఆనందం, ఆవేదన అయినా మీడియా సమావేశాల్లో, సభల్లో ముఖంలో కూడా కనిపించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.

## తిరుమల లడ్డూ ధరల పెంపు అబద్ధం

**దుష్ప్రచారాలను భక్తులు నమ్మవద్దు**

**మండిపడ్డ టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు**



**తిరుమల, అక్టోబర్17(నినాదం):** శ్రీవారి లడ్డూ ప్రసాదాల ధరలను పెంచుతున్నట్లు కొందరు అబద్ధాలు ప్రచారం చేయడంపై టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే కుట్రతో ఇలాంటి అవాస్తవాలను ప్రచారం చేయడం తగదన్నారు. లడ్డూ ప్రసాదం ధరల పెంపు వార్తలు పూర్తి అసత్యాలని, ఆధారాలు లేనివని ఆయన ఖండించారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. లడ్డూ ప్రసాదాల ధరలను పెంచే ఆలోచనేలేదని ఆయన స్పష్టం చేశారు. గత కొద్ది రోజులుగా తిరుమల లడ్డూ ప్రసాదం ధరలను పెంచుతారనే ప్రచారం జోరుగా జరుగుతోంది. తిరుమల లడ్డూను పెంచేందుకు టీటీడీ ప్రయత్నాలు చేస్తోందంటూ వార్తలు వచ్చాయి. తాజాగా ఈ ప్రచారంపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పందిస్తూ... ధరల పెంపుపై క్లారిటీ ఇచ్చారు. శ్రీవారి లడ్డూ ధరలను పెంచే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. లడ్డూ ధరల పెంపు వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు. కావాలనే కొన్ని ఛానళ్లు పని గట్టుకొని టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. లడ్డూ ధరల పెంపు అంటూ నిరాధార వార్తలను ప్రసారం చేస్తున్నారని అన్నారు. టీటీడీపై కొన్ని ఛానళ్లు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నాయని ఫైర్ అయ్యారు. లడ్డూ ధరలను పెంచే ఉద్దేశం టీటీడీకి లేదని స్పష్టం చేశారు. టీటీడీ, ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. తప్పుడు వార్తలు ప్రసారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని నాయుడు పేర్కొన్నారు.

# ఎంపి మిథున్ రెడ్డి అమెరికా పర్యటనకు అనుమతి

**షరతులతో కూడిన**

**అనుమతి ఇచ్చిన ఎసిబి కోర్టు**

**విజయవాడ, అక్టోబర్17(నినాదం):** వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఊరట లభించింది. ఈనెల 23వ తేదీ నుంచి వచ్చే నెల నాలుగో తేదీ వరకు న్యూయార్క్ వెళ్లడానికి షరతులతో కూడిన అనుమతిని విజయవాడ ఏసీబీ కోర్టు మంజూరు చేసింది. రూ.50,000 విలువచేసే రెండు జామీన్లను కోర్టులో సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. న్యూయార్క్‌లో ఎక్కడ బస చేస్తున్నారనే వివరాలను అందజేయాలని ఆజ్ఞాపించింది న్యాయస్థానం. మిథున్ రెడ్డి ఈమెయిల్ ఐడీ, ఫోన్ నెంబర్లను కోర్టుకు వెంటనే తెలియజేయాలని ఆదేశించింది. మిథున్ రెడ్డి న్యూయార్క్ పర్యటన ముగించుకుని వచ్చిన వెంటనే పాస్ పోర్టుని సిట్ అధికారులకు అప్పగించాలని షరతులు విధించింది. న్యూయార్క్ వెళ్లడానికి బుక్ చేసిన విమానం టికెట్ల ఫొటో కాపీలను కోర్టులో సమర్పించాలని విజయవాడ ఏసీబీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.



# బిసి రిజర్వేషన్ల కోసం ఆంధ్రాలో జెఎసి

**బిసి బిల్లుపై మోడీతో బాబు మాట్లాడాలి**

**26న మరోమారు సమావేశమై**

**జెఎసి ఏర్పాటుకు నిర్ణయం**

**విజయవాడ, అక్టోబర్17(నినాదం):** పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఆంధ్రప్రదేశ్‌లో జేఏసీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సీఎం చంద్రబాబు బీసీ బిల్లుపై ప్రధాని మోడీతో చర్చించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీల కోసం పోరాటం చేయటంపై హర్షం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఎంపీ ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు బీసీ కుల సంఘాలు భేటీ అయ్యాయి. డాక్టర్ ఎన్. మారేష్ నేతృత్వంలో బీసీ కుల సంఘాల నేతలు, ప్రతినిధులు శుక్రవారం కీలక సమావేశం నిర్వహించారు. ఈ నెల 26న అన్ని బీసీ కుల సంఘాలు కలసి జేఏసీ ఏర్పాటుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ.. బీసీలకు రాజ్యాధికారం బీసీ బిల్లుతోనే సాధ్యమని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీ బిల్లుపై ప్రధాని మోడీతో చర్చించాలని కోరారు. టీడీపీ బీసీల పార్టీ స్థాయి నుంచి ఓబీసీల పార్టీగా ఎదగాలన్నారు. కేంద్రంలో నిర్ణయాత్మక శక్తిగా ఉన్న చంద్రబాబు బీసీ బిల్లుపై దృష్టి సారించాలని వినతి చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో దేశ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీల మద్దతు కోరుతామన్నారు. చంద్రబాబు బీసీలపై తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు చంద్రబాబుతోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఓబీసీల గుండెల్లో చిరస్థాయిగా చంద్రబాబు మిగిలిపోతారని తెలిపారు. బీసీ బిల్లు కోసం యుద్ధాలు అక్కర్లేదని.. లక్షల కోట్ల బ్జడెట్లో అవసరం లేదన్నారు. జనాభాపరంగా బీసీలకు రావాల్సిన వాటా కేటాయిస్తే చాలని చెప్పుకొచ్చారు. జేఏసీ ఆధ్వర్యంలో దశలు వారీగా పార్లమెంటులో బీసీ బిల్లు సాధన ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఎన్ మారేష్ పేర్కొన్నారు.

## 19న విడుదల కానున్న
# టిటిడి జనవరి కోటా

**ఆర్జిత సేవలకు ఆన్‌లైన్‌లో విడుదల**



**తిరుమల, అక్టోబర్17(నినాదం):** వచ్చే ఏడాది జనవరి నెలకు సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవల కోటా టికెట్లు, అంగ ప్రదక్షిణ టోకెన్లను ఈ నెల 19వ తేదీ ఉదయం 10 గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం అక్టోబర్ 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందినవారు అక్టోబర్ 21 నుంచి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ సేవా టికెట్లను ఈనెల 23న ఉదయం పది 10 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నట్లు టిటిడి ప్రకటించింది. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటా కూడా 23 మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్ అందుబాటులో ఉండనుంది. శ్రీవాని ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 24న ఉదయం 11 గంటలకు, వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శనం టోకెన్ల కోటాను 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నారు. ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 25న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను 25న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. శ్రీవారి ఆర్జిత, దర్శన టికెట్లను వెబ్‌సైట్ ద్వారా బుక్ చేసుకోవచ్చని తితిదే ఓ ప్రకటనలో తెలిపింది.

# ప్రధాని కర్నూలు పర్యటన విజయవంతం

**అధికారులను అభినందించిన సిఎం చంద్రబాబు**

**అమరావతి, అక్టోబర్17(నినాదం):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్నూలు జిల్లా పర్యటన విజయవంతమైందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మంత్రులు, వివిధ శాఖల అధికారులను సీఎం చంద్రబాబు అభినందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో ప్రధాని నాలుగోసారి పర్యటించారని తెలిపారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని వివిధ కార్యక్రమాల్లో మోదీ పాల్గొన్నారని చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీ పర్యటనలో భాగంగా కర్నూలు జిల్లాలో నిర్వహించిన సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ అయ్యిందని ఉద్ఘాటించారు. ఈ సభ మంచి మెసేజ్ ఇచ్చిందని నొక్కిచెప్పారు. ప్రధాని మోదీ పర్యటనలో అన్ని శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేశారని ప్రశంసించారు. ప్రధాని మోదీ సైతం పర్యటనను ఎంతో ఆస్వాదించారని పేర్కొన్నారు.

## శాస్త్రీయ పురాతన పద్ధతుల్లో లీకేజీ నివారణ

**సింహాచలం, అక్టోబర్17(నినాదం):** సింహాచలం ఆలయం పైకప్పు మరమ్మతు పనులను పురాతన శాస్త్రీయ విధానంలో చేపట్టడం వల్ల మరో 200 ఏళ్లపాటు లీకేజీ సమస్యలు ఉత్పన్నం కావని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. సంప్రదాయ పద్ధతిలో చేపడితేనే మంచి ఫలితాలు వస్తాయన్నారు. దేవాలయాల్లో ఇలాంటి పద్ధతులే అవలంబిస్తారని గంటా అభిప్రాయపడ్డారు. పైకప్పు లీకేజీల నివారణ ప్రాజెక్టు పనులు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఆయన ఆలయాన్ని సందర్శించారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పుణెకు చెందిన లార్డ్ వెంకటేశ్వర చారిటబుల్ అండ్ రిలిజియన్ ట్రస్టు.. రూ.5 కోట్ల వ్యయంతో ఫిబ్రవరిలో ప్రారంభించిన పనులను.. నిర్దేశించిన గడువు కంటే ముందుగానే పూర్తి చేసిందని తెలిపారు.

# లోకేశ్‌ని ఎదిరించినందుకు హత్య కేసులో ఇరికించారు

**వైఎస్సార్‌సీపీ దుగ్గిరాల జెడ్పీటీసీ భర్త దాసరి వీరయ్యపై అక్రమ కేసు**

**నకిలీ మద్యానికి వ్యతిరేకంగా ధర్నా చేసినందుకూ కేసులు**

**వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మలసాని మనోహర్‌రెడ్డి ఆగ్రహం**




**తాడేపల్లి, అక్టోబర్17(నినాదం):** వైఎస్సార్‌సీపీలో యాక్టివ్‌గా ఉంటూ, పార్టీ నిర్వహిస్తున్న నకిలీ లిక్కర్ వ్యతిరేక ఉద్యమాన్ని ముందుకు తీసుకెళుతుంటే తట్టుకోలేక వైఎస్సార్‌సీపీ దుగ్గిరాల జెడ్పీటీసీ మేకతోటి అరుణ భర్త దాసరి వీరయ్యపై పోలీసులు అక్రమంగా హత్య కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మలసాని మనోహర్‌రెడ్డి ధ్వజమెత్తారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గతంలో జరిగిన ఒక హత్య కేసుతో సంబంధం లేకపోయినా కూడా దాసరి వీరయ్యను ఆ కేసులో నిందితుడిగా చేర్చారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ కుటుంబాలతో వీరయ్యకు ఏమాత్రం సంబంధం లేకపోయినా తప్పుడు వాంగ్మూలం తీసుకుని దొంగ సాక్ష్యాలతో ఒక కట్టు కథ అల్లారని చెప్పారు. మంత్రి నారా లోకేష్ ప్రాతినిథ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గంలో వ్యతిరేక గళం వినిపించకూడదన్న నియంత ఆలోచనలతో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని మనోహర్‌రెడ్డి చెప్పారు. నకిలీ మద్యం తయారీకి వ్యతిరేకంగా గళమెత్తినందుకు మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, ఆయన భార్యతోపాటు మరో 13 మంది వైయస్సార్సీపీ నాయకులపై హత్యాయత్నం కేసు నమోదు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇదే నకిలీ మద్యం గురించి వార్తలు రాసినందుకు సాక్షిమీడియాపై 17 అక్రమ కేసులు నమోదు చేశారని, ములకలచెరువు నకిలీ మద్యం తయారీ రాకెట్ గుట్టు ఎలా తెలిసిందో సోర్స్ చెప్పాలని వేధించడం రాజ్యాంగం ఇచ్చిన మీడియా స్వేచ్ఛను కాలరాయడమేనని స్పష్టం చేశారు.

**కుట్రపూరితంగా దాసరి వీరయ్యపై కేసు బనాయించారు**

చట్టాన్ని, శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీస్ యంత్రాంగం కూటమి నాయకుల ప్రయోజనాలు కాపాడటమే లక్ష్యంగా పనిచేస్తోంది. కూటమి నాయకుల అడుగులకు మడుగులొత్తుతూ పోలీసులు రోజురోజుకీ దిగజారి వ్యవహరిస్తున్నారు. ఇటీవల బాపట్ల జిల్లా అమల్తూరు మండలం యడవూరు గ్రామానికి చెందిన నాగ గణేశ్, కొలకలూరు గ్రామానికి చెందిన కీర్తి వీరాంజనాదేవి అనే యువతి వారి కుటుంబసభ్యులకు ఇష్టం లేకపోయినా కోటిలింగాల గుడిలో ప్రేమ వివాహం చేసుకున్నారు. అనంతరం నల్లపాడు పోలీస్‌స్టేషన్‌కి వెళ్లి పోలీసుల రక్షణ కోరారు. ఇరువురు తల్లిదండ్రులను పోలీసులు పిలిపించగా అమ్మాయి తల్లిదండ్రులు నచ్చలేదని వెళ్లిపోయారు. దీంతో నవ దంపతులు కొత్త కాపురం పెట్టుకుని జీవిస్తుండగా, ఇటీవల కీర్తి వీరాంజనాదేవి అన్న కాపు కాసి ఆమె భర్త నాగ గణేశ్‌ను మరికొందరితో కలిసి తండ్రి ముందరే నరికి చంపేశాడు. దీనిపై ప్రత్యక్ష సాక్షి, మృతుడు నాగ గణేశ్ తండ్రి స్టేట్‌మెంట్ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు అంతటితో ఆగకుండా ఈ కేసుకి ఏమాత్రం సంబంధం లేని వైఎస్సార్‌సీపీ నాయకుడు, దుగ్గిరాల జెడ్పీటీసీ మేకతోటి అరుణ భర్త అయిన దాసరి వీరయ్యని నిందితుడిగా చేర్చారు. మంగళగిరి నియోజకవర్గంలో మంత్రి లోకేశ్‌ని ఎదిరించి నిలబడిన కారణంగా ఆయనపై పోలీసులు ఈ విధంగా అక్రమ కేసు బనాయించారు. ఎవరో ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా మొన్న అర్థరాత్రి అరెస్ట్ చేసి నిన్న రాత్రి కోర్టులో హాజరు పరిచారు. ఈ వాంగ్మూలం కాపీలో పేర్లు, చిరునామా దగ్గర నుంచి చంపిన ఘటన వరకు వారే ప్రశ్నలు వేసినట్టు, వారే సమాధానాలు రాసుకున్నారు. నాగ గణేశ్‌ని చంపడం వెనుక మాస్టర్ మైండ్ దాసరి వీరయ్య అన్నట్టుగా ఆయన అండదండలతోనే హత్య చేసినట్టుగా ఒక కథనం అల్లారు. దాన్ని ధ్రువీకరిస్తూ ఇద్దరు మధ్య వ్యక్తులతో సాక్షి సంతకాలు చేయించుకున్నారు. మధ్యవర్తుల సమక్షంలో సంతకం చేయడానికి దాసరి వీరయ్య సంతకం చేయడానికి నిరాకరించినట్టు మళ్లీ మధ్యవర్తులతో సంతకాలు చేయించుకున్నారు. చేయని నేరాన్ని అంగీకరించాలంటూ దాసరి వీరయ్యను పోలీసులు ఒత్తిడి చేస్తున్నారు. తనపై అన్యాయంగా అక్రమ కేసు బనాయించి వేధిస్తున్నారని, ఎలాంటి సంబంధం లేకపోయినా 302 కేసులో ఇరికించారని దాసరి వీరయ్య స్వయంగా మెజిస్ట్రేట్‌కి వివరించారు. ప్రేమ పెళ్లి వ్యవహారంలో జరిగిన పరువు హత్య ఘటనలో ఆ ఊరితో సంబంధమే లేని దాసరి వీరయ్యను పోలీసులు అక్రమంగా ఇరికించారు. ప్రమోషన్ల ఆశ చూపించి కొంతమంది పోలీసులను రాజకీయ ప్రతీకార దాడులకు కూటమి నాయకులు వాడుకుంటున్నారు.

**ధర్నా చేసినందుకు 13 మందిపై హత్యాయత్నం కేసు**

నకిలీ మద్యం వ్యవహారంలో రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్సీపీ పిలుపునివ్వడంతో పలాస నియోజకవర్గంలో మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు నేతృత్వంలో పార్టీ నాయకులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులను పోలీసులు అడ్డుకోవడంతో కొంచెం పెనుగులాట జరిగింది. కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరగ్గా మహిళా కానిస్టేబుల్ ఫిర్యాదుతో ఒకరిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి జైలుకు పంపించారు. నిరసనలో పాల్గొన్నందుకు మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, ఆయన భార్యతోపాటు మరో 13 మందిపై పోలీసులను చంపడానికి ప్రయత్నం చేశారంటూ 307 కింద అక్రమంగా హత్యాయత్నం కేసు పెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఘటనలు నిత్యకృత్యమైపోయాయి. ఎక్కడ చూసినా అక్రమ కేసులే. విచారణ పేరుతో పదే పదే పిలిపించడం వంద ప్రశ్నలు రాసుకొచ్చి వాటికి సమాధానాలు చెప్పాలని వేధించడం పోలీసులు అలవాటుగా మార్చుకున్నారు. నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.

**మీడియాపై 17 అక్రమ కేసులు**

నకిలీ లిక్కర్ గుట్టురట్టు చేయడమే నేరమన్నట్టు సాక్షి మీడియాపై కూటమి ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోంది. విచారణ పేరుతో సాక్షి ఎడిటర్‌ను పిలిపించి గంటలకొద్దీ కూర్చోబెట్టి ఇబ్బంది పెడుతున్నారు. నకిలీ లిక్కర్ దందా వెలికితీసిన వ్యవహారంలో వార్తలు రాయడానికి దొరికిన సోర్స్ వివరాలు చెప్పాలని వేధిస్తున్నారు. సోర్స్ చెప్పే అవసరం లేని పత్రికా స్వేచ్ఛ ఉందని తెలిసీ, ఇది రాజ్యాంగం ప్రసాదించిన హక్కు అని తెలిసీ పోలీసులు సాక్షి కార్యాలయాన్ని చుట్టుముట్టి వార్త ఎవరు రాశారు? ఎవరు ఎడిట్ చేశారు? వార్తకు సోర్స్ ఏంటి చెప్పాలంటూ వంద ప్రశ్నలు రాసుకొచ్చారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేసే వారికి ఖచ్చితంగా బుద్ధి చెబుతాం' అని హెచ్చరించారు,

ఎడిటోరియల్

## కాంగ్రెస్ ముసుగు తొలగుతోంది.!

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తోంది. త్వరలోనే అంటే డిసెంబర్‌లో రెండేళ్ల వార్షికోత్సవాలు ఘనంగా జరుపుకోవాలని నిర్ణయించింది. ఈ క్రమంలో పార్టీలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ప్రభుత్వంలో,పార్టీలో ఎవరికి వారే యమునాతీరే అన్నచందంగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ అసలురంగు మెల్లగా బయటకు వస్తోంది. అధికారంలో ఉంటే అవినీతి అన్నది [illegible] మంత్రుల అవినీతిపై ఆరోపణలు గుసగుసలు ఎక్కువవుతున్నాయి. బీఆర్‌ఎస్ అవినీతి గురించి తిట్టిపోస్తున్నా... రెండేళ్ల కాలంలో ఒక్కటీ రుజువు చేయలేదు. ఒక్కరిపైనా చర్య తీసుకోలేదు. ప్రచారం కోసం మాత్రం అవినీతిని వాడుకుంటున్నారు. ఇకపోతే సిఎం రేవంత్ రెడ్డి కూడా [illegible] పాలన చేసుకుంటూ పోతున్నట్లుగా ఉంది. ఇదివరకు మంత్రుల మధ్య కులపంచాయితీ మొదలయ్యింది. పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ కుమార్ మధ్య పంచాయితీ సద్దుమణిగిందని అనిపించినా, అడ్లూరి, వివేక మధ్యన కూడా గొడవలు ఉన్నాయి. మంత్రుల్లో ఒకరంటే ఒకరికి గిట్టడం లేదు. ఇకపోతే బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో [illegible] అయ్యారు. అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన తరవాత జీవో ఇవ్వడం, హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో కేసుల వేయడం ద్వారా కాంగ్రెస్ అపరిపక్వ విధానాలు తేటతెల్లం అయ్యాయి. ఓ రకంగా పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తూ ముందుకు సాగివుంటే ఇంత పంచాయితీ వచ్చేది కాదు. ఈ విషయంలో కోట్ల రూపాయిల ప్రజాధనాన్ని వృథా చేశారు. [illegible] ప్రజలకు చెప్పాలి. హైకోర్టు, సుప్రీంకోర్టు, లాయర్లు, మంత్రుల ఢిల్లీ పర్యటనల ఖర్చులు [illegible]

[illegible]

రేవంత్‌రెడ్డి బుధవారం పరామర్శ పేరుతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులందరూ హాజరైనా మంత్రి కొండా సురేఖ మాత్రం ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే పనుల్లో ఆమె ప్రమేయం లేకుండా ఇన్‌ఛార్జ్ మంత్రి పేరుతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నీ తానై వ్యవహరిస్తుండటం మంత్రి సురేఖకు ఆగ్రహం తెప్పించిందని అంటున్నారు. దీనికి తోడు మేడారం టెండర్ల లీకు వ్యవహారంలో సురేఖ ఓఎస్డీ సుమంత్ పాత్ర ఉన్నదనే అనుమానంతో ప్రభుత్వం అతణ్ని ఆ పోస్టు నుంచి తొలగించింది. సుమంత్ కొండా సురేఖ నివాసంలోనే ఉన్నాడన్న సమాచారంతో బుధవారం రాత్రి టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంత్రి ఇంటికి వెళ్లారు. ఈ పరిణామాలన్నింటి వెనుక సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఉన్నారని కొండా సురేఖ కుమార్తె సుస్మితాపటేల్ ఆరోపించారు. ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున కుటుంబంపై సురేఖ చేసిన వ్యాఖ్యల నుంచి ఆమె ఓఎస్డీ తొలగింపు వరకు చోటుచేసుకుంటున్న పరిణామాలు సంచలనంగా మారాయి. అయితే, ప్రతి ఘటనను తనకు అనుకూలంగా మలుచుకున్న కొండా సురేఖ ఈసారి మాత్రం తమను 'రెడ్డి' సామాజికవర్గం టార్గెట్ చేసిందని ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి ముసుగు [illegible] చర్చ సాగుతోంది. [illegible] మంత్రుల మధ్య వివాదాలు, కొండా సురేఖ [illegible] పొంగులేటి, మేడారం టెండర్లు.. ఇలా [illegible] మాత్రమే. కానీ, తెరవెనుక అవినీతి అనకొండలు ఉన్నట్లు మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్ వ్యవహారంతో [illegible]. మేడారం టెండర్ల నేపథ్యంలో మంత్రుల మధ్య విభేదాలు బయటపడినట్లు కనిపిస్తున్నా.. ఈ వ్యవహారం కొండా సురేఖ చుట్టే తిరిగిందని ప్రచారం జరుగుతున్నది. సూర్యాపేట జిల్లాలోని సున్నపురాయి గనులను నిబంధనలకు విరుద్ధంగా రెండు సిమెంట్ కంపెనీలకు కట్టబెట్టడంతో వచ్చిన ముడుపుల వ్యవహారమని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇకపోతే దక్కన్ సిమెంట్ కంపెనీపై అక్రమ మైనింగ్ వ్యవహారంలో భారీ జరిమానా పడినట్లు సమాచారం. మైనింగ్ గనులతో పాటు అటవీ శాఖకు కూడా సంబంధం ఉంటుంది. కంపెనీల వ్యవహారంపై కొంతకాలం కిందట మంత్రి కొండాకు [illegible] ప్రత్యేక దృష్టిపెట్టినట్లు తెలుస్తున్నది. ఈక్రమంలోనే సుమంత్ రంగంలోకి దిగి [illegible] ఆరోపణలున్నాయి. ఈ పరిణామాల వల్లే మేడారం పనుల్లో సురేఖను దూరం పెట్టడం, ఓఎస్డీని తొలగించి [illegible] రాత్రి కొండా నివాసానికి పోలీసులు [illegible] స్పష్టమవుతున్నది. ఇప్పుడు కొండా సురేఖ వ్యవహారం ఒక్కటే కనిపిస్తున్నా.. అనేక విభాగాల అవినీతి గుప్పుమంటోంది. [illegible] కూడా అలా తయారయ్యారన్న ప్రచారం సాగుతోంది. పనులకు, బిల్లులకు పర్సెంటేజీలు లేనిదే రావడం లేదంటున్నారు. కాంగ్రెస్ అవినీతి ఎప్పటికైనా బద్దలు కాక తప్పదు. [illegible] బీఆర్‌ఎస్ ధీమాగా ఉంది. తమ అవినీతి వ్యవహారం ఇక బయటకు రాదన్న భరోసా కూడా ఉంది.

# దేశంలో ఆహార భద్రత.. ప్రభుత్వ చర్యలు పథకాలు

**భారతదేశంలో వ్యవసాయ రంగం స్వాతంత్ర్యం సముపార్జించు కునే నాటికే వెనుకబడి ఎకరా మరియు తలసరి శ్రామికులు ఉత్పాదితం అతి స్వల్పంగా ఉండేది. ఉత్పత్తిలో వినియోగించే పద్ధతులు చాలా పురాతన మైనందువల్ల తక్కువ ఉత్పత్తి వల్ల వ్యవసాయదారుల ఆదాయం చాలా తక్కువగా ఉండేది. జీవనాధారానికి పరిమితమైన మన దేశ ఆర్థిక అభివృద్ధిలో వ్యవసాయ రంగం కీలకపాత్ర పోషిస్తుంది. ఈ రంగమే ప్రజలకు కావలసిన ఆహారాన్ని అందిస్తుంది. దేశంలో 70 శాతానికి పైగా జనాభాకు ప్రత్యక్షంగాను పరోక్షంగాను వ్యవసాయ రంగమే ఉపాధిని కల్పిస్తుంది. పారిశ్రామిక రంగం అభివృద్ధికి పరిశ్రమలకు అవసరమైన ముడి సరుకులను అందిస్తుంది. భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న వ్యవసాయక దేశాలలో వ్యవసాయ రంగం దీర్ఘకాలిక అభివృద్ధి సాధనలో అత్యంత కీలకపాత్ర పోషిస్తుంది. "గున్నార్ మిర్డల్ "ప్రకారం ప్రతి దేశం దీర్ఘకాల అభివృద్ధి పునాదులను వ్యవసాయ రంగంలోనే చేయాలి.**



ఆర్థిక అభివృద్ధిలో వ్యవసాయ రంగం నాలుగు అంశాలకు ప్రాధాన్య ఇస్తుంది. అవి ఒకటి ఉత్పత్తిని సమకూర్చుకోవడం రెండు మార్కెట్ ను సమకూర్చడం,మూడు ఉత్పాదకాలను సమకూర్చడం, విదేశీ మారక ద్రవ్యాన్ని సమకూర్చడం.ఉత్పాదక అంటే ఒక హెక్టార్ విస్తీర్ణం సాగు భూమికి సాధించే దిగుబడి ఇతర దేశాలలోని వ్యవసాయ ఉత్పత్తులతో పోలిస్తే భారతదేశంలో వ్యవసాయ ఉత్పాదన చాలా తక్కువగా ఉంది. వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదన గల కారణాలు వ్యవసాయ రంగంపై జనాభా ఒత్తిడి ఎక్కువగా ఉండడం. నిరుత్సా హపరిచే గ్రామీణ వాతావరణం పరపతి సంస్థలు అవస్థాపన సదుపాయాల కొరత నీటి పారుదల వ్యవస్థ. భారతదేశంలో రెండో పంచవర్ష ప్రణాళిక నాటికి ఆహార ధాన్యాలకు తీవ్ర కొరత ఏర్పడి దాని కారణంగా ద్రవ్యోల్బన పరిస్థితులు చోటుచేసుకున్నాయి. ఈ పరిస్థితులలో మన దేశంలో ఉన్న వనరులను పరిశీలించి ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచడానికి అవసరమైన సూచనలు చేసేందుకు గాను 1959లో భారత ప్రభుత్వం "ఫోర్డ్ " ఫౌండేషన్ నిపుణులు ను ఆహ్వానించింది .భారత ప్రభుత్వం వ్యవసాయ రంగంలో నూతన ఉత్పాదకాలను పెద్ద మొత్తంలో ఉపయోగించి సాంద్ర వ్యవసాయ పద్ధతులను చేపట్టాలనీ ఫోర్డ్ ఫౌండేషన్ నిపుణులు సూచన ఆధారంగా దేశం మొత్తం మీద ఎంపిక చేసిన ఏడు జిల్లాలలో 1960 నుంచి19 61 సంవత్సరంలో సాంద్ర వ్యవసాయ అభివృద్ధి పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. సాంద్ర వ్యవసాయ జిల్లాల కార్యక్రమాన్ని దేశంలోని ఎన్నుకున్న ఏడు జిల్లాల్లో ప్రారంభించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని పశ్చిమగోదావరి జిల్లా ఇందులోని ఒకటి.

భారతదేశంలో ఆహార భద్రత: ప్రజలందరికీ వారికి కావాల్సిన మౌలిక ఆహారం అన్ని కాలాలలోనూ భౌతికంగానూ ఆర్థికంగానూ తప్పనిసరిగా అందుబాటులో ఉంచడం ఆహార భద్రత ముఖ్య ఉద్దేశం. ప్రపంచ అభివృద్ధి నివేదిక 1986 ప్రకారం ఆహార భద్రతకు ఆరోగ్యవంతమైన చురుకైన జీవన విధానాన్ని కొనసాగించడానికి ప్రజలందరికీ చాలా మందికి అన్ని కాలాల తో పాటు అందుబాటులో ఆహారాన్ని భద్రంగా ఉంచడం ఆహార భద్రత యొక్క ముఖ్య ఉద్దేశం. 1996లో జరిగిన ప్రపంచ ఆహార సమావేశం ప్రకారం అందుబాటులో ఉన్న ఆహారాన్ని కొనుగోలు చేయడానికి అవసరమైన ఆర్థిక స్తోమతను ప్రజలు కలిగి ఉండడమే ఆహార భద్రత అన్నారు. ఆరోగ్యవంతమైన జీవనానికి అవసరమైన పోషక విలువలు కలిగిన ఆహారం ప్రజలందరికీ లభించాలి. అటువంటి ఆహారం చాలినంత పరిణామములో లభించాలి. ఆహార లభ్యత దీర్ఘకాలిక ప్రాతిపదిక మీద కొనసాగాలి. పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తమకు అవసరమైన అంత పరిణామములు కొనడానికి అవసరమైన ఆర్థిక స్తోమత కొనుగోలు శక్తి ప్రజలందరూ కలిగి ఉండాలి. ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందే కొద్దీ ఆహార భద్రత భావనలు విస్తృతపరచాలి. ఆహారం అంటే ఆహార ధాన్యాలు మాత్రమే కాదు పాలు పాల పదార్థాలు కూరలు పండ్లు చేపలు, గుడ్లు మాంసం కూడా. ఈ ఆహార భద్రత కిందకి వస్తాయి మానవునికి శక్తినిచ్చే పోషక ఆహారంలో పిండి పదార్థాలు మాంసకృత్తులు కొవ్వు ముఖ్యమైనవి. భారతదేశంలో ప్రజలకు ఆహార ద్వారా లభించే శక్తి వినియోగంలో పిండి పదార్థాల వాటా 71% మాంసకృత్తుల వాటా 10% కొవ్వు వాటా 19 శాతం దీనిని బట్టి పిండి పదార్థాల వాటా ఎక్కువగా ఉందని మనం గమనిం చాలి. తృణదా న్యాల వల్ల పిండి పదాలతో ఎక్కువగా లభిస్తాయి. పప్పు ధాన్యాలు మాంసం గుడ్లు మొదలైన వాటి వల్ల మాంస కృత్తులు లభిస్తాయి. ఆహార ధాన్యాల తలసరి భారతదేశంలో ఆహార ధాన్యాల రోజు వారి తలసరి లభ్యత వివరాలు ఆహార వ్యవసాయ సంస్థ సిఫా రసు ప్రకారం ఆహారాల ధాన్యత తలసరి వినియోగం రోజుకు 440 గ్రాములు ఉండాలి. భారతదేశంలో వీటి తలసరి నికర పట్టి 10.8% లభ్యం అవుతుంది.ఈసందర్భంగా దేశంలో నాలుగవ వంతు జనాభా పేద రికం కింద నివసిస్తున్న విషయం మనము మర్చి పోకూడదు. వారికి పోషక పదార్థాలతో ఆహారం కొరత తీవ్రంగానే ఉంది.వారికి ఆహార భద్రత లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రపంచంలోని అనేక దేశాలలో లాగానే భారతదేశంలో కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఆహార భద్రత కలిగించే విషయానికి అధిక ప్రాధాన్య ఇస్తున్నాయి. ఈ లక్ష్యంతోనే ఆహార భద్రతకు అనేక చర్యలు తీసుకుంటున్నాయి.

భారతలో ఆహార భద్రత వ్యవస్థ: పెరుగుతున్న జనాభా అవసరాలకు తగినంతగా ఆహార ధాన్యాన్ని ఉత్పత్తి పెంచడం రైతులకు ప్రోత్సాహకంగా ఉండటానికి కనీసం మద్దతు ధరలు నిర్ణయించడం ఆహార ధాన్యాలు ఇతర సంబంధిత ఉత్పత్తులను సేకరించి మిగులు నిల్వలు ఏర్పాటు చేయడం. దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు అన్ని రకాల అన్ని కాలాలతో ఆహార ధాన్యాలు లభించే విధంగా ప్రజా పంపిణీ వ్యవస్థను ఏర్పాటు చేసి వాటిని నిర్వహించడం. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా డిపోలు నిర్వహించి ఆహార ధాన్యాలను ఇతర పోషక ఉత్పత్తులను తక్కువ ధరకే విక్రయించేటట్లు ఏర్పాటు చేయడం. ప్రకృతి వైపరీత్యాల వల్ల గాని మరే ఇతర తాత్కాలిక కారణాలవల్ల గాని ఆహార కొరత ఏర్పడకుండా ఆహార ధాన్యాల మిగులు నిల్వలు ఉపయోగించడం. నల్ల బజారులో అధిక ధరలు అరికట్టడం. దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచడానికి 1960లో నూతన వ్యవసాయ విధానాన్న ప్రవేశపెట్టి రెండు దశాబ్దాలు వృద్ధి సాధించింది. 1961 లో 82 మిలియన్ టన్నుల నుండి 19991 నాటికి 176 మిలియన్ టన్నుల కు మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగింది. వరి ఉత్పత్తిలో 35 మిల్లీ టన్నులు నుండి 75 మీ ల వరకు గోధుమ ఉత్పత్తిలో 11 మిల్లీ టన్నుల నుండి 55 మీ ట వరకు పెరిగింది. అయితే పప్పు ధాన్యాల పంటల్లో హరిత విప్లవం రాలేదు. వీటి ఉత్పత్తి మూడు దశాబ్దాలలో 13 మీట నుంచి 14 మిల్లీ టన్నులు మాత్రమే పెరిగింది. 2009 నుండి 2010 మధ్యన వరి ఉప్పత్తిలో 89 మిల్లు టన్నులు, గోధుమ ఉత్పత్తి 81మిల్లీ టన్నులు. 1960 లోనే ప్రజా పంపిణీ వ్యవస్థ ఏర్పాటు చేసి క్రమంగా ఆహార ధరలను స్థిరీకరిస్తూ వచ్చారు. ఆహార భద్రత విషయంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరుగుదలతో పాటు దానితో సమాన ప్రాతినిధ్యం కలిగిన పంపిణీ సమస్యను పరిష్కరించడానికి ఈనాటికి కూడా ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉంది.

భారతదేశంలో ఆహార భద్రత గురించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలు. 1. జాతీయ ఆహార భద్రత మిషన్ (ఎన్ ఎఫ్ ఎస్ ఎం) 2. జాతీయ ఆహార భద్రతా బిల్లు (2012బి 2013). 3. ప్రజా పంపిణీ వ్యవస్థ. 4. పేదరికపు గీత పైన వారు ఎబో పవర్ టి లైన్. 5. బిపిఎల్ బిలో పావర్టీ లైన్. 6. పునర్నిర్మిత ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్). 7. లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ (టార్గెటడు పిడిఎస్) 8. ఆహార కూపన్లు 9. ఆహార సబ్సిడీ. 10. సబ్సిడీ బియ్యం పథకం 11. జన కిరోసిన్ పరియోజన 12. ఐరిష్ ఆధారిత రేషన్ కార్డులు. ఈ విధంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం సబ్సిడీ ధరల వద్ద ఆహార ధాన్యాలు పంపిణీ చేయడం ఆహార భద్రతకు సంబంధించిన చర్యల్లో ముఖ్య అంశం. ఆహార సబ్సిడీ మీద కేంద్ర వ్యయం 1981లో 680 కోట్ల నుంచి 2009 నుంచి 2010 మధ్యన 58,240 కోట్లకు పెరిగింది. ఈ విధంగా ఆహార సబ్సిడీ వ్యయం గణనీయంగా పెరిగినప్పటికీ కేంద్ర ప్రభుత్వ మొత్తం ఆహార భారత గురించి అధిక ప్రాధాన్యత ఇస్తూనే ఉంది. దీనికి అనేక రాష్ట్ర ప్రభుత్వాలు సహకరిస్తూనే ఉన్నాయి. ఈ విధమైన భారతదేశంలో వ్యవసాయక పరపతి విధానంతోపాటు ఆహార భద్రతకు కేంద్ర ప్రభుత్వమే కాక రాష్ట్ర ప్రభుత్వాలు ఆహార భద్రత గురించి సహాయ సహకారాలు అందిస్తూనే ఉన్నాయి అనడంలో అతిశయోక్తి లేదు.



**పందిరి: శ్రీనివాసులు,**
**ఎంఏ (జాగ్రఫీ,) బిఈడి,**
**ఎంసీజే (జర్నలిజం), పిజిడిసిజే**
**( జర్నలిజం,)**
**(ఉస్మానియా యూనివర్సిటీ).**

# అఫ్గాన్, భరత్‌లతో ఏకకాలంలో యుద్ధం చేస్తాం

## మరోమారు మాటలు తూలిన పాక్ రక్షణ మంత్రి

ఇస్లామాబాద్,అక్టోబర్17(ఆర్ఎన్ఎ): ఆపరేషన్ సిందూర్‌లో చావుదెబ్బతిన్నా పాక్ బుద్ధి మారడం లేదు. ప్రేలాపనలు ఆగడగం లేదు. అఫ్గాన్‌తో సరిహద్దె సమస్య, భారత్‌కు అఫ్గాన్ చేరువ కావడాన్ని పాక్‌జీర్ణించుకోవడం లేదు. అవసమైతే ఈ రెండు దేశాలతో ఏకకాలంలో యుద్ధం చేస్తామని మరోమారు పాక్‌రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ మాటలు తూలారు. ఈ రకంగా భారత్‌పై పాకిస్థాన్ మరోసారి పిచ్చి ప్రేలాపనకు దిగింది. అఫ్గానిస్థాన్ మనకు దగ్గరవడం జీర్ణించుకోలేక అక్కసు వెళ్లగక్కుతోంది. సరిహద్దు వెంట భారత్ డర్టీ గేమ్స్ ఆడేందుకు అవకాశాలున్నాయని దాయాది రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ నోటికొచ్చి నట్లు వ్యాఖ్యలు చేశారు. తాలిబన్‌తో సరిహద్దు ఉద్రిక్తతలు నెలకొన్న వేళ..ఖ్వాజా ఆసిఫ్ ఓ టీవీ ఇంటర్వ్యూలో మాట్లాడారు. భారత్‌తో కూడా సరిహద్దు ఉద్రిక్తతలు తీవ్రమైతే ఎలా? అని మంత్రికి ప్రశ్న ఎదురుకాగా... అవును.దానిని కొట్టిపారే యలేం. ద్విముఖ యుద్ధానికి పాకిస్థాన్



సిద్ధంగా ఉంది. అందుకు మా వద్ద వ్యూహాలు ఉన్నాయి. వాటి గురించి నేను చర్చించను అని చెప్పనంటూ భారత్ గురించి నోరుపారేసుకున్నారు. అలాగే తమ దేశంలో నివసిస్తోన్న అఫ్గాన్ శరణార్థులను లక్ష్యంగా చేసుకున్నారు. వారివల్ల పాక్‌కు ఎలాం టి ఉపయోగం లేకపోగా.. వారు ఉగ్రవాద చర్యలకు పాల్పడుతున్నారు. పాక్‌లో అక్రమంగా నివసిస్తోన్న వారిని గుర్తిస్తున్నాం. వారు వెంటనే మా దేశాన్ని వీడాలని వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్-అఫ్గానిస్థాన్ సరిహద్దుల్లో ఇరుదేశాల బలగాలు పలుచోట్ల పరస్పరం దాడులకు దిగిన సంగతి తెలిసిందే. దాంతో ఇరువైపులా ప్రాణనష్టం సంభవించింది.
పాక్ పై దాడు లు ప్రారంభమైనపుడు అఫ్గాన్ విదేశాంగ మంత్రి దిల్లీలోనే ఉన్నారని, భారత ఆదేశాల మేరకే తమపై దాడులు జరిగాయని పాక్ ఆరోపిస్తోంది. భారత్ తరఫున అఫానిస్తాన్ తమపై పరోక్షయుద్ధం చేస్తోందని పాకిస్థాన్ రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ ఆరోపణలు చేశారు. వీటికి భారత్ ప్రభుత్వం గట్టిగా కౌంటర్ ఇచ్చింది. పాక్ ఉగ్ర వాద సంస్థలకు ఆతిథ్యమిచ్చి వారి కార్యకలాపాలను ప్రోత్సహిస్తోంది. తన అంతర్గత వైఫల్యాలకు పొరుగువారిని నిందించటం ఆ దేశానికున్న అలవాటు.అఫ్గానిస్థాన్ తన సొంత భూభాగాలపై సార్వభౌమత్వాన్ని చెలాయించడం పాక్‌కు కోపం తెప్పిస్తోందని భారత విదేశాంగ శాఖ మండిపడింది.

# భగ్గుమంటున్న బంగారం ధరలు

## అందనంతగా రోజురోజుకూ పెరుగుదల
## ఏకంగా 3వేలు పెరిగిన తులం బంగారం ధర



**హైదరాబాద్,అక్టోబర్17(నినాదం):** బంగారం భగభగ మండుతోంది. సామాన్యులను ఊరిస్తున్న పుత్తడి సంపన్నులనూ సవాల్ చేస్తున్నది. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. ఏకంగా రూ.1.40 లక్షల వైపుకు దూసుకెళ్తోంది. ధనత్రయోదశికి ఒక్కరోజు ముందు బంగారం ధరలు భారీగా పెరిగాయి. శుక్రవారం ఒక్కరోజే ఏకంగా రూ.3 వేలకుపైనే పెరిగింది. ఫలితంగా తులం బంగారం రూ.1.35 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. మార్కెట్ వర్గాల ప్రకారం.. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో శుక్రవారం ఉదయం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,35,250గా నమోదైంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,21,725కి చేరుకుంది. ఇక కిలో వెండి ధర రూ.1,81,000 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో అతివిలువైన లోహాల ధరలు రాకెట్ వేగంతో దూసుకుపోతుండటం వల్లనే దేశీయంగా బంగారం ధరలు గరిష్ట స్థాయికి చేరుతున్నాయని మార్కెట్ వర్గాలు తెలిపాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ పడిపోతుండటం, అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు,ఫెడరల్ బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గించనుండటం, చైనా- అమెరికా మధ్య టారిఫ్‌లు కూడా ధరలు దూసుకుపోవడానికి ప్రధానకారణాలుగా పేర్కొంటున్నాయి. మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన బంగారం వైపు మళ్లించడం కూడా ఓ కారణంగా చెబుతున్నారు. అంతేకాదు, ధనత్రయోదశి. ఈ రోజున బంగారం, వెండి కొనుగోళ్లు శుభప్రదమని దేశంలోని మెజారిటీ ప్రజల విశ్వాసం. బంగారం కొనుగోలు చేస్తే సంపద, అదృష్టాన్ని తెస్తుందని నమ్ముతారు. ఆరోజు బంగారం కొనుగోళ్లు ఊపందుకుంటాయి. ఇది కూడా ధరల పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది.

# దీపావళి ముందురోజు ధనత్రయోదశి

## బంగారం వెండి కొనుగోళ్లపై ఉత్తరాదిలో నమ్మిక

**న్యూఢిల్లీ,(నినాదం):**
ధంతేరస్... దీపావళి పం డుగకు ముందు త్రయోదశి నాడు వస్తుంది. ఆశ్వయుజ బహుళ త్రయోదశి ధంతేరస్ పర్వ దినం జరుపుకుంటారు. అందుకే ధంతేరస్‌ను ధనత్రయోదశి అనికూడా పిలుస్తారు. ఈ ఏడాది అక్టోబర్ 18న శనివారం ధంతేరస్ వచ్చింది. ధంతేరస్‌తోనే దీపావళి పండుగ వేడుకలు మొద లవుతాయి. ఐదురోజులపాటు సాగుతాయి. అంతేకాదు.. దీపావళికి ముందు వచ్చే ఈ త్రయోదశిని ధంతేరస్.. ధన త్రయోదశి.. చోటీ దీపావళి అంటారు. ఇక ధంతేరస్‌ను ధనలక్ష్మిని ఆరాధించే పవిత్రమైన రోజుగా అభివర్ణిస్తారు. భక్తుల కోరికలను తీర్చడానికి 'అదృష్ట లక్ష్మి' తనను పూజించే ప్రతి ఇంటికీ ఈ రోజు అతిథిగా విచ్చేస్తుందన్నది ఒకనమ్మకం. అందుకే ఈ పండుగ రోజు బంగారం, వెండి వంటి వస్తువులు కొనుగోలు చేయడం శుభప్రదమని ప్రజల విశ్వాసం. ధనత్రయోది రోజున కొంచెంకానీ బంగారం,వెండికొనుగోలు చేస్తుంటారు ప్రజలు. ఇక వ్యాపారులు కొత్త ఒప్పందాలు చేసుకోవాలన్నా, నూతన వ్యాపార లావాదేవీలకు శ్రీకారం చుట్టాలన్నా, పెట్టుబడులు పెట్టాలన్నా 'ధన్‌తేరస్' అనువైన రోజుగా భావిస్తారు. ఒక్క మాటలో



చెప్పాలంటే ధంతేరస్‌ను 'అదృష్ట లక్ష్మి' అతిథిగా వచ్చే రోజుగా భావిస్తారు. ధన త్రయోదశి అంటే సంపద, శ్రేయస్సు పెంచే త్రయోదశి అని అర్థం. ధంతేరస్ నాడు ధన్వంతరికి, కుబేరుడితోపాటు లక్ష్మీదేవికి పూజలు చేస్తారు. దేవదానవులు సముద్ర మధనం చేస్తున్న వేళ.. ధన్వంతరి భగవానుడి చేతిలో కలశంతో దర్శనం ఆచ్చారని అంతా నమ్ముతారు. మరి కొన్ని చోట్ల అపమృత్యు నివారణ కోసం దీపాలను వెలిగించడం సంప్రదాయం. ధనత్రయోదశినే కొన్ని ప్రాంతాల్లో 'యమ త్రయోదశి' అని కూడా పిలుస్తారు. ఈ రోజున సాయంత్రం భక్తులందరూ లక్ష్మీదేవిని పూజిస్తారు. ఇంటి చుట్టూ దీపాలు వెలిగించి లక్ష్మీదేవిని ఆరాధిస్తారు. ఈ పూజలో భాగంగా గోధుమ, పెసలు, మినుములు, కందులు, బార్లీ .. మొదలైన వాటిని అమ్మవారికి సమర్పిస్తారు.అలాగే అపమృత్యు నివారణ కోసం నూనెతో దీపం వెలిగిస్తారు. దీనినే 'యమదీపం' అని కూడా అంటారు. దంతేరస్ నాడు బంగారం, వెండి.. విలువైన ఆభరణాలను కొనుగోలు చేస్తే కలిసిరావడంతోపాటు శుభప్రదం అని చెబుతారు. ఇది సంపద, అదృష్టాన్ని తెస్తుందని నమ్ముతారు. ఈరోజు ఏం కొనుగోలు చేసినా రెట్టింపవుతుందని విశ్వాసం.అందుకే ఈ పర్వదినం నాడు బంగారం, వెండితోపాటుగా ఇంట్లోకి అవసరమైన ఇతర వస్తువులను కూడా కొనుగోలు చేస్తారు. బంగారం, వెండి వస్తువులతోపాటు వెండి లక్ష్మి,గణేశుడి విగ్రహాలను కొనుగోలు చేయవచ్చు.చీపురును లక్ష్మీదేవి రూపంగా పరిగణిస్తారు.ఈ రోజు చీపురు కొనడంతో పేదరికం, కష్టాలు, అనారోగ్య సమస్యలతోపాటు ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయని ప్రతీతి. వాహనం కొనడం కూడా శ్రేయస్కరమే. అయితే పెరుగుతున్న బంగారం, వెండిలతో ప్రజల్లో ఆందోళన నెలకొంది.


# మా సొమ్ము మాకివ్వండి!" - రిటైర్డ్ ఉద్యోగుల అల్టిమేటం

**8,000 కోట్ల బకాయిలు**
**తెలంగాణ సర్కార్‌కు పెన్షనర్ల తుది హెచ్చరిక**
**(రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక అకాల మరణాలు,**
**ఆత్మహత్యలు- ఉద్యమానికి సిద్ధమవుతున్న**
**పెన్షనరీ సంఘాలు)**

తెలంగాణ ప్రభుత్వానికి తమ జీవిత సారాన్ని సేవగా అంకితం చేసిన వేలాది మంది రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధికారులు నేడు కనీస ఆర్థిక భద్రత కోసం కన్నీరు పెడుతున్నారు. తమ న్యాయమైన ఆర్థిక ప్రయోజనాల కోసం వారు వీధిన పడే దుస్థితి ఏర్పడింది. ఈ దుస్థితికి ప్రభుత్వ వైఫల్యమే కారణమంటూ, రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక జారీ చేసింది, పదవీ విరమణ బకాయిలను తక్షణమే చెల్లించకపోతే, రిలే నిరాహార దీక్షలతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సంఘం అల్టిమేటం ఇచ్చింది, గత రెండు ఆర్థిక సంవత్సరాల కాలంలో (2023-24 , 2024-25) పదవీ విరమణ పొందిన పెన్షనర్లందరికీ ప్రభుత్వం నుంచి రావాల్సిన రిటైర్మెంట్ బకాయిలు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయి, పదవీ విరమణ చేసిన ఉద్యోగికి ఆర్థిక భద్రత కల్పించే కీలక ప్రయోజనాలైన గ్రాట్యుటీ, జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (GPF), తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ లైఫ్ ఇన్సూరెన్స్ (TSGLI), సరెండర్ లీవ్స్ (లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్) వంటి మొత్తాలను ప్రభుత్వం ఒకేసారి (Lump Sum) చెల్లించాలి, ఉద్యోగుల స్థాయి, సర్వీసును బట్టి ఒక్కొక్కరికి రూ. 35 లక్షల నుంచి రూ. 75 లక్షల వరకు అందాల్సిన ఈ మొత్తం చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యం వారి జీవితాలను అల్లకల్లోలం చేస్తోంది, రాష్ట్రవ్యాప్తంగా ఈ పెండింగ్ బకాయిల విలువ సుమారు 8,000 కోట్ల వరకు ఉంటుందని అంచనా, ఈ భారీ ఆర్థిక భారం, అలాగే పెన్షనర్లకు రావాల్సిన తమ సొంత సొమ్మును ఇవ్వకుండా ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఆకలి చావులు,

**ఆత్మహత్యలకు దారి తీస్తున్న దుస్థితి**

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక నాయకులు మాట్లాడుతూ, సమస్య యొక్క తీవ్రతను వివరిస్తూ కన్నీళ్లు పెట్టుకున్నారు. పదవీ విరమణ ప్రయోజనాలు సకాలంలో చేతికి అందక అనేక మంది పెన్షనర్ మిత్రులు అకాల మరణం పాలవుతున్నారని, సరైన వైద్యం చేయించుకోలేక జీవితాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.




అంతకుమించి దారుణంగా, అప్పుల బాధలు, నిత్య జీవిత అవసరాల కోసం చేతిలో డబ్బు లేకపోవడంతో, కొందరు పెన్షనర్లు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని ఆరోపించారు. పిల్లల పెళ్లిళ్లు, ఉన్నత విద్య, కుటుంబ సభ్యుల అనారోగ్య చికిత్సల వంటి అత్యవసర అవసరాలకు ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం బకాయిలను తక్షణమే చెల్లించాలని సంఘం డిమాండ్ చేస్తోంది. సాధారణ రెగ్యులర్ పెన్షనర్లతో పాటు, పదవీ విరమణ పొందిన ప్రతి ఒక్కరికీ ఈ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరింది. పెన్షనరీ బెనిఫిట్స్ సకాలంలో అందక మరణిస్తున్న, ఆత్మహత్యలకు పాల్పడుతున్న పెన్షనర్ల మరియు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు.

**డియర్‌నెస్ అలవెన్స్ (డిఎ) బకాయిలపై మౌనం**

ఒకేసారి అందాల్సిన రిటైర్మెంట్ బకాయిలతో పాటు, ప్రతి నెలా పెన్షన్‌తో పాటు జీవన వ్యయానికి అనుగుణంగా అందాల్సిన డియర్‌నెస్ రిలీఫ్ (DR/DA) బకాయిలను సైతం ప్రభుత్వం సకాలంలో విడుదల చేయడం లేదు. ఈ కరువు భత్యం చెల్లింపులో జాప్యం జరగడం వల్ల పెన్షనర్లు నిత్యం పెరుగుతున్న ఖర్చులతో తీవ్ర ఆర్థిక భారాన్ని మోయాల్సి వస్తోంది. ఇది కూడా పెన్షనర్ల ఆందోళనకు ఒక ప్రధాన కారణం. తాము ప్రభుత్వానికి ఎన్నో సంవత్సరాలు సేవ చేసినందుకు ప్రతిఫలంగా ఈ ప్రయోజనాలను హక్కుగా అడుగుతున్నామని, దీన్ని భిక్షగా భావించి ప్రభుత్వం జాప్యం చేయకూడదని సంఘం స్పష్టం చేసింది. ప్రభుత్వం నిధుల లేమిని కారణంగా చూపి, ఇతర సంక్షేమ పథకాలకు నిధులు మళ్లిస్తూ, తమ సొంత డబ్బు విషయంలో నిర్లక్ష్యం వహించడం అత్యంత అన్యాయమని, ఇది ఆర్థిక క్రమశిక్షణా రాహిత్యమని రిటైర్డ్ ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**న్యాయస్థానం ఆదేశాలనూ లెక్కచేయని ప్రభుత్వం**

గతంలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించడంలో జరుగుతున్న జాప్యంపై అనేకమంది పెన్షనర్లు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు, రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన అన్ని ఆర్థిక ప్రయోజనాలను నిర్ణీత గడువులోగా వడ్డీతో సహా చెల్లించాలని ప్రభుత్వాన్ని స్పష్టంగా ఆదేశించింది. అయినప్పటికీ, ఆ ఆదేశాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా లెక్కచేయకుండా, ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తోందని పెన్షనరీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. రిటైర్డ్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న ఈ తీరు, పాలకులకు పౌరుల హక్కులపై ఉన్న గౌరవాన్ని ప్రశ్నిస్తోంది. తమకు రావాల్సిన సొమ్ము కోసం కోర్టుకు వెళ్లినా, అక్కడ గెలిచినా, ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని పెన్షనర్లు వాపోతున్నారు.

**ప్రభుత్వానికి తుది హెచ్చరిక.. ఉద్యమం అనివార్యం**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తీవ్రమైన సమస్యపై సరైనటువంటి స్పందన చూపక, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తే, పరిస్థితి మరింత చేయి దాటిపోతుందని సంఘం హెచ్చరించింది. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఈ సమస్యను రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్తామని ప్రకటించింది. పెండింగ్ బకాయిలతో పాటు ఇతర పెన్షనరీ సమస్యలపై కూడా ఏకకాలంలో రిలే నిరాహార దీక్షలకు సిద్ధమవుతామని స్పష్టం చేసింది. "హక్కుల కోసం మరోసారి ఉద్యమం చేయనున్నారు" అంటూ పెన్షనర్లందరూ అధైర్య పడకుండా, ప్రభుత్వంపై పోరాటానికి సన్నద్ధం కావాలని సంఘం పిలుపునిచ్చింది. సకాలంలో తమ సొంత డబ్బు అందకపోవడం వల్ల ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయం చేయాల్సిన బాధ్యత ఉంది. నిధులు లేవనే సాకుతో సాకులు చెప్పకుండా, ప్రజల ఆరోగ్య భద్రతకు, పెన్షనర్ల గౌరవానికి ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరుతున్నారు. పారదర్శకతతో కూడిన పాలనను ఆశిస్తున్న తమకు, ఈ జాప్యం తీవ్ర నిరాశను మిగుల్చుతోందని పెన్షనరీ సంఘాలు తెలియజేశాయి.



**వెంక గారి భూమయ్య,**
**సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ, 9848559863**

# పాకెట్‌లో ప్రపంచం: 1954 ట్రాన్సిస్టర్ రేడియో విప్లవం

## టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్ పరిచయం చేసిన ట్రాన్సిస్టర్ రేడియో - ప్రపంచ సాంకేతిక విప్లవానికి నాంది



1954 అక్టోబర్ 18న అమెరికాలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ సంస్థ టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్ ప్రపంచానికి ఒక విప్లవాత్మక సాంకేతిక ఆవిష్కరణను అందించింది ం అదే మొదటి ట్రాన్సిస్టర్ రేడియో. ఇది కేవలం ఒక కొత్త పరికరం పుట్టుక మాత్రమే కాదు, మానవ జీవితాన్ని సాంకేతికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా మార్చిన మహత్తర పరిణామం. 20వ శతాబ్దపు సమాచార యుగానికి ఇది పునాదిగా నిలిచి ప్రపంచ కమ్యూనికేషన్ విధానాన్ని విస్తృతంగా మార్చేసింది.1950 దశకానికి ముందు రేడియోలు "వాక్యూమ్ ట్యూబ్" సాంకేతికతపై ఆధారపడి ఉండేవి. అవి పెద్దవిగా, బరువుగా, విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉండే పరికరాలుగా ఉండేవి. ఇంట్లో ఒక పెద్ద పెట్టె లాంటి రేడియో ఉండటం ఒక గౌరవ సూచికగా పరిగణించ బడేది. కానీ 1947లో బెల్ లాబొరేటరీస్ శాస్త్రవేత్తలు విలియం షాక్‌లీ, జాన్ బార్డీన్, వాల్టర్ బ్రాట్టైన్ లు ట్రాన్సిస్టర్ అనే చిన్న ఎలక్ట్రానిక్ భాగాన్ని ఆవిష్కరించడం ద్వారా సాంకేతిక ప్రపంచాన్ని కొత్త దిశలో నడిపించారు. అదే ఆవిష్కరణను ప్రజల దైనందిన జీవితంలో ఉపయోగపడే విధంగా మార్చి పరిచయం చేసిన తొలి సంస్థ టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్.టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్ సంస్థ 1930లో స్థాపించబడింది. ఆరంభంలో ఈ సంస్థ నూనె పరిశ్రమలకు పరికరాలు తయారు చేసేది. అయితే 1950ల నాటికి ఈ సంస్థ సెమీ కండక్టర్ టెక్నాలజీ పరిశోధనల్లో ముందంజ వేసింది. ఆ క్రమంలోనే 1954లో రెజెన్సీ ఎలక్ట్రానిక్స్ అనే చిన్న కంపెనీతో కలిసి ప్రపంచపు తొలి ట్రాన్సిస్టర్ రేడియోను అభివృద్ధి చేసింది. దీనికి Regency TR-1 అనే పేరు పెట్టారు. ఇది చిన్న పరిమాణంలో ఉండే, బ్యాటరీతో నడిచే, ఎక్కడైనా సులభంగా మోసుకు పోయే పరికరం.1954 అక్టోబర్18న మార్కెట్‌లో విడుదలైన ఈ రేడియో ధర 49.95 అమెరికన్ డాలర్లు, అంటే ఆ కాలంలో సాధారణ కుటుంబానికి పెద్ద మొత్తమే. అయినప్పటికీ ప్రజల ఉత్సాహం ఆ ఆవిష్కరణను అప్రతిహత విజయంగా మార్చింది. ఈ చిన్న పరికరంలో కేవలం నాలుగు ట్రాన్సిస్టర్‌లు మాత్రమే ఉండేవి, కానీ అవే చరిత్ర సృష్టించాయి. ఇంతవరకు ఇంటి గోడల మధ్య మాత్రమే వినిపించే సంగీతం, వార్తలు ఇప్పుడు జేబులో దాచుకొని ఎక్కడైనా వినగలిగే స్థాయికి చేరాయి. " Regency TR-1" అమెరికా యువతలో కొత్త సంస్కృతికి ప్రతీకగా మారింది. రైలులో, వీధిలో, పాఠశాల ప్రాంగణంలోఎక్కడైనా రేడియో ధ్వనులు వినిపించడం ఆ కాలపు కొత్త దృశ్యమైంది.ట్రాన్సిస్టర్ రేడియో విజయం ప్రపంచ వ్యాప్తంగా ఎలక్ట్రానిక్స్ పరిశ్రమకు ఊపిరి పోసింది. చిన్న పరిమాణంలో ఎక్కువ పనితీరును అందించే పరికరాల తయారీకి మార్గం సుగమమైంది. అదే సాంకేతికత తరువాత కంప్యూటర్లు, టెలివిజన్‌లు, మొబైల్ ఫోన్లు, అంతరిక్ష పరికరాల అభివృద్ధికి పునాది వేసింది. టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్ ఆ ఆవిష్కరణతో ఆగిపోలేదు. 1958లో ఈ సంస్థ ఇంజనీరు జాక్ కిల్బీ ప్రపంచానికి మొదటి మైక్రోచిప్‌ను పరిచయం చేశారు. ఆ ఆవిష్కరణతో ఎలక్ట్రానిక్స్ ప్రపంచం మరో నూతన దశలోకి ప్రవేశించింది.టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్ అప్పటి నుండి మైక్రోచిప్‌లు, సెన్సర్‌లు, కంట్రోలర్‌లు, ప్రాసెసర్‌లు వంటి అత్యాధునిక ఎలక్ట్రానిక్ పరికరాల తయారీలో ప్రపంచ నాయకత్వం వహిస్తోంది. ఈ సంస్థ ఆవిష్కరణలు ఆధునిక కంప్యూటింగ్, మొబైల్ టెక్నాలజీ, వైద్య పరికరాలు, అంతరిక్ష పరిశోధనల వరకు విస్తరించాయి. 1954లో పుట్టిన Regency TR-1 మానవ చరిత్రలో సమాచారాన్ని "జేబులో పెట్టిన" తొలి పరికరం. ఈ రేడియో మనిషి చెవులకు ప్రపంచ ధ్వనులను అందించి, సమాచారాన్ని ప్రతి ఒక్కరి రోజువారీ జీవితంలో భాగం చేసింది. ఆ చిన్న ఆవిష్కరణ నుంచే ఆ తరువాతి దశలో స్మార్ట్ ఫోన్ రూపంలో పరిణామం చెందింది. అందువల్ల 1954లో టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్ పరిచయం చేసిన ట్రాన్సిస్టర్ రేడియోను కేవలం ఒక సాంకేతిక పరికరంగా కాకుండా, మానవ మేధస్సు విజయానికి ప్రతీకగా, శ్రవణ విప్లవానికి నాందిగా, సమాచార యుగానికి ఆరంభ ఘట్టంగా గుర్తించాలి. ఇది మనిషి సృజనాత్మకతను ప్రతిబింబిస్తూ ప్రపంచాన్ని మరింత దగ్గర చేసింది.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్,**
**కాలమిస్ట్..9440595494**

# జ్ఞానపీఠ అవార్డు గ్రహీత...

# రావూరి భరద్వాజ



ప్రతిష్టాత్మకమైన జ్ఞానపీఠ్ అవార్డు పొందిన మూడో తెలుగు రచయిత రావూరి భరద్వాజ. ఆయన కన్నా ముందు ఈ అవార్డు కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణకు, డాక్టర్ సి. నారాయణరెడ్డికి ఈ అవార్డు లభించింది. భరద్వాజ 2011లో త్రిపురనేని గోపీచంద్ పురస్కారాన్ని, 2009లో లోక్ నాయక్ ఫౌండేషన్ సాహిత్య పురస్కారాన్ని, 2012లో జ్ఞానపీఠ పురస్కారాన్ని అందుకున్నారు. రావూరి భరద్వాజ (జూలై 5, 1927 – (అక్టోబరు 18, 2013) తెలుగు లఘు కథా రచయిత, నవలా రచయిత, రేడియోలో రచయితగా పేరు తెచ్చు కున్నారు. గొప్ప భావుకుడైన తెలుగు కవి, రచయిత. రావూరి భరద్వాజ 37 కథా సంపుటాలు, 17 నవలలు, 6 బాలల మినీ నవలలు, 5 బాలల కథా సంపుటాలు, 3 వ్యాస, ఆత్మ కథా సంపుటాలు, 8 నాటికలు, ఐదు రేడియో కథానికలు రచిం చారు. ఈయన బాల సాహిత్యంలో కూడా విశేషకృషి సలిపారు. సినీ పరిశ్రమలో తెరవెనుక జీవితాన్ని కళ్లకు కట్టినట్టు చిత్రీకరించిన పాకుడు రాళ్ళు నవల భరద్వాజ యొక్క ఉత్కృష్ట రచనగా పరిగ ణింప బడుతుంది. ఆయన రచనలలో జీవన సమరం మరో ప్రముఖ రచన. తెలుగు రచనా ప్రపంచంలో వినూత్న సాహితీ ప్రక్రియకు శ్రీకారం చుట్టిన ఘనుడాయన. ఆడంబ రాలు లేని సాధారణ జీవితం ఆయనది. భరద్వాజకు దిగువ మధ్యతరగతి, పేదప్రజల భాషపై గట్టిపట్టు ఉంది. ఒక బీద కుటుంబంలో జన్మించిన భరద్వాజ కేవలం ఉన్నత పాఠశాల స్థాయి వరకే చదువు కున్నారు. ఆ తరువాత కాయకష్టం చేసే జీవితాన్ని ప్రారంభించారు. చిన్న తనంలో పొలాల్లో గడిపిన భరద్వాజ వ్యవసాయ కూలీల కఠినమైన జీవన పరిస్థితులను గమనించే వారు. అప్పుడే పల్లె ప్రజల భాష, యాస, ఆవేశాలు, ఆలోచనలు, కోపాలు, తాపాలు గమనించిన భరద్వాజ ఆ అనుభవాలను తర్వాత కాలంలో తన రచనలలో నిజమైన పల్లె వాతావరణాన్ని సృష్టించడానికి ఉపయోగించు కున్నారు. 2013 అక్టోబరు 18న రావూరి భరద్వాజ తిరిగిరాని లోకాలకు తరలి వెళ్ళారు. రావూరి 1927 జూలై 5వ తేదీన కృష్ణా జిల్లా లోని నందిగామ తాలూకా కంచికచర్ల సమీపం లోని మోగులూరు (నాటి హైదరాబాదు సంస్థానంలోని) గ్రామంలో రావూరి కోటయ్య, మల్లికాంబ దంపతులకు జన్మించారు. ఆయన విద్యాభ్యాసం 8వ తరగతి వరకే సాగింది. తొలి నాళ్ళలో రావూరి భరద్వాజపై చలం ప్రభావం ఎక్కువగా ఉండేది. యుక్త వయసులోనే తెనాలిచేరి అక్కడ ఒక ప్రెస్సులో పనిచేయటం ప్రారంభించారు. 1946లో నెల్లూరులోని జమీన్ రైతు వారపత్రిక సంపాదక వర్గంలో చేరారు. 1948లో దీనబంధు వారపత్రికకు బాధ్యులుగా ఉన్నారు. జ్యోతి,సమీక్ష, అభిసారిక, చిత్రసీమ, సినిమా, యువ పత్రికల్లో 1959వరకు కొన్నాళ్ళు ఫౌంటెన్ పెన్నుల కంపెనీలో సేల్స్‌మన్‌గా పని చేశారు. అక్కడ యజమాని అమానుషత్వాన్ని భరించలేక రాజీనామా చేసి కొన్నాళ్ళపాటు ఖాళీగా ఉన్నారు. ఆ తర్వాత హైదరాబాదు ఆకాశవాణి కేంద్రంలో 1959లో ప్రూఫ్ రీడింగ్ కళాకారునిగా చేరి చివరకు 1987లో ప్రసంగ కార్యక్రమాల ప్రయోక్తగా పదవీ విరమణ చేశారు. రావూరి భరద్వాజ గురించి చాలాకాలం పరిశోధన చేసి, రచనల గురించి సమగ్రమైన పరిశీలన చేసిన బొగ్గుల శ్రీనివాస్ ప్రకారం భరద్వాజ సుమారు 187 పైగా పుస్తకాలను వెలువరించారు, 500 పైగా కథలను 37 సంకల నాలుగా, 19 నవలలు, 10 నాటకాలు వ్రాశారు. భరద్వాజ తన తొలి కథ ఒకప్పుడును 16 ఏళ్ల ప్రాయంలో వ్రాశారు. ఇది జానపద శైలిలోసాగే కథ. భరద్వాజపై చలం ప్రభావం మెండుగా ఉంది. చలాన్ని అనుకరిస్తూ ఈయన అనేక సెక్సు కథలు వ్రాశారు. త్వరలోనే సెక్సు కథలు వ్రాయటంలో అందెవేసిన చెయ్యి అనిపించు కున్నారు. అనేక పత్రికలు ఆ వ్యాసంగంలో ఈయన్ను ప్రోత్సహించాయి. ఏ మాత్రం సంకోచం, జంకు లేకుండా జీవనోపాధికై ఆయన అనేక కథలు వ్రాశారు. 1983లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును పొందారు. నాలోని నీవు, అంతరంగిణి, ఒక ఏకాంతం, ఒకింత వేకువ కోసం వంటి కవితా సంకలనాలు రచించారు. భరద్వాజ రచించిన కౌముది, హిందీ, గుజరాతీ భాషల్లోకి అనువాద మైంది. ఆత్మగతం, బానుమతి, దూరపు కొండలు, జీవనాడి, మనోరత్నం, నీరు లేని నది, సశేషం, స్వప్న సీమలు, స్వర్ణ మంజరి వంటి 11 నాటకాలు రచించారు. బాల సాహిత్యానికి సంబంధించి 33 పుస్తకాలు రచించారు. పిల్లల కోసం ఏడు నవలలు రాశారు. విచిత్రమైన మానవ భావోద్వేగాలే ప్రధానాంశాలుగా కథలు వ్రాసే భరద్వాజ శైలి సరళమైనది. పాత్ర చిత్రీకరణలో, ఒక సన్నివేశాన్ని పరిచయం చేయటంలో రావూరి భరద్వాజకు ఉన్న ప్రజ్ఞ అద్భుత మైనది. రావూరి భరద్వాజ పేరు ప్రఖ్యాతులు తెచ్చిన రచనల్లో ముఖ్యమైనది, చలనచిత్ర పరిశ్రమను వస్తువుగా చేసుకొని తెలుగులో వెలువడిన మొట్ట మొదటి నవల పాకుడు రాళ్లు. భరద్వాజ దీనికి మాయ జలతారు అని నామకరణం చేశారు. అయితే శీలా వీర్రాజు పాకుడురాళ్లు అనే పేరు పెట్టాడు. మల్లంపల్లి సోమశేఖర శర్మ, ముదిగొండ సుబ్రహ్మణ్య శర్మల ప్రోత్సాహంతో రావూరి భరద్వాజ తాను అంతకు ముందే రాసిన 'పాలపుంత' అనే ఓ పెద్ద కథని పాకుడురాళ్లు నవలగా రాశారు. మూడు సంవత్సరాల పాటు కృష్ణా పత్రికలో ధారా వాహికగా వెలువడిన పాకుడురాళ్లు నవలపై శ్రీకృష్ణదేవ రాయ, శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయాల్లో పరిశోధనలు జరగడం విశేషం. రావూరి భరద్వాజకు 1980లో ఆంధ్ర విశ్వ విద్యాలయం, 1987లో జవర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం, 1991లో నాగార్జున విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేసి గౌరవించాయి. 1980లో కళాప్రపూర్ణ – ఆంధ్ర విశ్వవిద్యాలయం,1983లో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం, 1985లో సోవియట్ భూమి నెహ్రూ పురస్కారం ఇనుక తెర వెనకకు లభించింది. 1987లో రాజాలక్ష్మీ ఫౌండేషన్ అవార్డు,1987లో తెలుగు కళాసమితి కె.వి.రావు, జ్యోతిరావు అవార్డు, 1997లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి సాహిత్యలో విశిష్ట పురస్కారం, 2007లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కళారత్న అవార్డు, 2008లో లోక్ నాయక్ ఫౌండేషన్ పురస్కారం, (వినూత్న సాహితీ ప్రక్రియ కల్పించినందుకు, డిసెంబరు 4 వ తేదీన ప్రకటించారు), 2011లో కేంద్ర సాహిత్య అకాడమీ, వంగూరి ఫౌండేషన్, గోపీచంద్ జాతీయ సాహిత్య పురస్కారాలు లభించాయి. 2012లో జ్ఞానపీఠ అవార్డు తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన బహుముఖమైన కృషికి దక్కింది.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

## ఫ్రైడ్ చికెన్ స్టిక్స్



**కావలసిన పదార్థాలు...**
చికెన్ బ్రెస్ట్ పీసెస్ (బోన్‌లెస్) : రెండు, మైదాపిండి: అర కప్పు, గుడ్లు: మూడు, బ్రెడ్ క్రంబ్స్: ఒక కప్పు, మిరియాల పొడి: అర టీస్పూన్, ఉప్పు: తగినంత, కారం: అర టీస్పూన్, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారీ విధానం..** ముందుగా చికెన్ బ్రెస్ట్ పీసెస్‌ను జాగ్రత్తగా మధ్యలోకి కట్ చెయ్యాలి. ఒక కవర్‌పై ఒక్కో ముక్కను పెట్టి పైనుంచి కవర్ వేసి పప్పుగుత్తిలాంటి వస్తువుతో మెల్లగా కొట్టాలి. వాటిని తీసి ఒక ప్లేట్‌లో పరిచి రెండువైపులా కొద్దిగా ఉప్పు, మిరియాల పొడి చల్లాలి. ఒక గిన్నెలో గుడ్లు వేసి చిటికెడు ఉప్పు జోడించి బాగా కలపాలి. ఒక ప్లేట్‌లో బ్రెడ్ క్రంబ్స్, ఉప్పు, కారం, మిరియాల పొడి వేసి కలగలపాలి. కడాయిలో నూనె వేడిచేసి.. ఒక్కో చికెన్ ముక్కనూ మైదాలో దొర్లించి, గుడ్ల మిశ్రమంలో ముంచి, చివరగా బ్రెడ్ క్రంబ్స్ పట్టించి కాగిన నూనెలో వెయ్యాలి. సన్నని మంటపై రెండువైపులా దోరగా కాల్చుకుంటే ఫ్రైడ్ చికెన్ స్టిక్స్ సిద్ధం.

## రాగి పాన్‌కేక్



**కావలసిన పదార్థాలు..** రాగి పిండి: ఒక కప్పు, మైదా: అర కప్పు, కరిగించిన వెన్న: పావు కప్పు, బేకింగ్ పౌడర్: ఒక టీస్పూన్, బేకింగ్ సోడా: చిటికెడు, గుడ్లు: రెండు, చక్కెర: అర కప్పు, పాలు: అర కప్పు, ఉప్పు: చిటికెడు, వెనిలా ఎసెన్స్: నాలుగు చుక్కలు, తేనె: రెండు టేబుల్ స్పూన్లు.

**తయారీ విధానం...** ఒక గిన్నెలో రాగిపిండి, చక్కెర, మైదా, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా, గుడ్లు, పాలు, ఉప్పు, ఎసెన్స్ వేసి బాగా కలపాలి. కరిగించిన వెన్న కూడా జోడించి మరోసారి కలిపి పది నిమిషాలు పక్కన పెట్టాలి. స్టవ్‌మీద పాన్ పెట్టి కొద్దిగా వెన్నవేసి వేడయ్యాక పిండి మిశ్రమం వేసి సన్నని మంటపై రెండువైపులా కాల్చుకోవాలి. వాటి పైనుంచి తేనె వేసుకుంటే వేడివేడి రాగి పాన్ కేక్స్ సిద్ధం.



## సమయమెరిగి తింటేనే..!

***పోషకాలు అధికంగా ఉండే డ్రైఫ్రూట్స్‌ను సూపర్‌ఫుడ్‌గా చెబుతారు. ఆరోగ్యం కోసం ఇప్పుడు చాలామంది వీటిని ఆశ్రయిస్తున్నారు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌గా, ఆఫీసుల్లో చిరుతిండిగా, సాయంత్రాల్లో స్నాక్స్‌గానూ తీసుకుంటున్నారు. అయితే, డ్రైఫ్రూట్స్‌తోపాటు వాటిని తినే సమయం కూడా ముఖ్యమని ఆహార నిపుణులు చెబుతున్నారు. గింజలను ఎప్పుడు తింటారనే దానిపైనే వాటి పోషకాల శోషణ ఆధారపడి ఉంటుందని అంటున్నారు. ఈ క్రమంలో ఏ సమయంలో ఏ గింజలను తీసుకోవాలో సూచిస్తున్నారు.***

**బాదం:** ఇందులో ఫైబర్, ప్రొటీన్, విటమిన్ ఇ, మెగ్నీషియం లాంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర నియంత్రణకు, మెదడు పనితీరుకు మద్దతునిస్తాయి. పూర్తి ఆరోగ్య ప్రయోజనాలను పొందాలంటే.. బాదం పప్పులను ఉదయం పూట తీసుకోవడం మంచిది. రాత్రిపూట ఒక గుప్పెడు బాదం పప్పును నీటిలో నానబెట్టి.. ఉదయం పూట తీసుకుంటే మంచి ఫలితాలు కనిపిస్తాయి.

**జీడిపప్పు:** డ్రైఫ్రూట్స్‌లో రారాజుగా పిలుచుకునే జీడిపప్పులో ఫైబర్, ప్రొటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు సమృద్ధిగా లభిస్తాయి. బరువును తగ్గించడంలో, చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో ముందుంటాయి. రోగనిరోధక శక్తి, జీవక్రియకూ సహకరిస్తాయి. వీటిని మధ్యాహ్నం తినడం వల్ల.. రాత్రి భోజనం వరకూ కడుపు నిండినట్లుగా అనిపిస్తుంది. అదే సమయంలో శరీరానికి కావాల్సిన శక్తి కూడా అందుతుంది.

**వాల్‌నట్స్:** అత్యంత ఆరోగ్యకరమైన డ్రైఫ్రూట్‌గా వాల్‌నట్‌లను పరిగణిస్తారు. ఇందులో ఒమేగా-3, ప్రొటీన్, కొవ్వు ఆమ్లాలు, యాంటి ఆక్సిడెంట్లు, ఫైబర్ సమృద్ధిగా లభిస్తాయి. ఇందులోని మెలటోనిన్.. మెదడు ఆరోగ్యానికి భరోసా ఇవ్వడంతోపాటు మంచి నిద్రను ప్రోత్సహిస్తుంది. కాబట్టి, సాయంత్రం పూట వాల్‌నట్స్ తీసుకుంటే.. మంచి నిద్ర పడుతుంది. మెదడు పనితీరు మెరుగుపడుతుంది.

**పల్లీలు:** రోజులో ఏ సమయంలోనైనా వీటిని తీసుకోవచ్చు. వీటిలో రెస్వెరాట్రాల్, నియాసిన్ అనే పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. ఇవి గుండెతోపాటు మెదడు ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. శరీరానికి కావాల్సిన ప్రొటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులను అందిస్తాయి.

**పిస్తా:** ప్రొటీన్, ఫైబర్‌తో నిండి ఉండే పిస్తా.. శరీరంలో శక్తిని స్థిరీకరిస్తుంది. కడుపు నిండిన భావన కలిగించి.. ఆకలి కోరికలను అణచివేస్తుంది. వీటిని ఉదయంపూట తీసుకుంటే.. గరిష్ఠ ప్రయోజనాలు పొందవచ్చు. ముఖ్యంగా, వ్యాయామం చేయడానికి ముందు వీటిని తీసుకుంటే మంచిది.


## మార్కెట్

### గ్లోబల్ బ్రాండ్లలో

# టాప్ యాపిల్..

### ఐదో స్థానంలో శాంసంగ్

ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంపెనీల్లో విలువ పరంగా యాపిల్ మరోసారి అగ్రస్థానంలో నిలిచింది. మైక్రోసాఫ్ట్ రెండో స్థానంలో, అమెజాన్ మూడు, గూగుల్ నాలుగు, శాంసంగ్ ఐదో స్థానంలో ఉన్నాయి. సెమీకండక్టర్ తయారీ సంస్థ ఎన్విడియా గతేడాది 36వ స్థానంలో ఉండగా.. ఈసారి 15వ స్థానానికి చేరి వేగంగా పురోగతి సాధించిన గ్లోబల్ బ్రాండ్‌గా నిలిచింది. ఈ మేరకు ఇంటర్ బ్రాండ్స్ 'బెస్ట్ గ్లోబల్ బ్రాండ్స్' జాబితాను విడుదల చేసింది. ఏటా కంపెనీలు ప్రకటించే ఆర్థిక ఫలితాలు, వినియోగదారుల కొనుగోలు నిర్ణయాలపై బ్రాండ్ ప్రభావం, పోటీ సామర్థ్యాలను పరిగణనలోకి తీసుకొని ఈ ర్యాంకింగ్‌లను ఇస్తుంది. దక్షిణకొరియాకు చెందిన శాంసంగ్ వరుసగా ఆరో ఏడాదీ ఐదో స్థానంలో నిలిచింది. 2020 నుంచి ప్రపంచ టాప్-5 బ్రాండ్లలో ఉన్న ఏకైక ఆసియా కంపెనీగా గుర్తింపు పొందింది. టాప్-5 బ్రాండ్‌గా నిలవడంపై శాంసంగ్ మార్కెటింగ్ హెడ్ లీ వాన్-జిన్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి రోజూ వినియోగదారులకు ఏఐ అనుభూతిని అందించే విధంగా నిరంతరం కొత్త ఆవిష్కరణలతో ముందుకు సాగుతామని చెప్పారు. కొరియాకు చెందిన మరో సంస్థ హ్యుందాయ్ మోటార్ 24.6 బిలియన్ డాలర్ల బ్రాండ్ విలువతో ఈ జాబితాలో 30వ స్థానంలో నిలిచింది. కొరియాకు చెందిన కంపెనీల్లో ఇది రెండోది. 2005లో తొలిసారి గ్లోబల్ టాప్-100 బ్రాండ్లలో స్థానం దక్కించుకున్న హ్యుందాయ్.. 2010 నుంచి క్రమంగా తన బ్రాండ్ విలువను పెంచుకుంటూ వస్తోంది. మరోవైపు కియా కూడా టాప్ 100 జాబితాలో చోటు దక్కించుకుని 89వ స్థానంలో నిలిచింది. జపాన్ కంపెనీల్లో టయోటా 6వ స్థానంలో, సోనీ 34, యూనిక్లో 47, నింటెండో 53వ స్థానంలో నిలిచాయి. చైనా కంపెనీల్లో షావోమి 81వ స్థానం, బీవైడీ 90, హువావే 96వ స్థానంలో ఉన్నాయి.



# వాహన మార్కెట్‌కు కొత్త ఊపు..!

### దీపావళి సీజన్‌లో భారీగా పెరగనున్న కొనుగోళ్లు..!




యావత్ దేశం దీపావళి పండుగకు సిద్ధమైంది. ఈ క్రమంలో వాహన మార్కెట్‌కు భారీగా డిమాండ్ పెరుగుతున్నది. పండుగ సీజన్‌లో పెద్ద సంఖ్యలో జనం కార్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపి స్తున్నారు. ఈ క్రమంలో గ్రాంట్ థార్న్‌ట్ ఇండియా నిర్వహించిన ఓ సర్వే నిర్వహించింది. దేశవ్యాప్తంగా 2800 మంది అభిప్రాయాలు సేకరిం చింది. సర్వే ప్రకారం.. మారుతున్న జీవనశైలి, కొత్త సాంకేతిక పరిజ్ఞానం, జీఎస్టీ 2.0 వంటి ప్రభుత్వ సంస్కరణలు మార్కెట్‌కు బూస్ట్ ఇచ్చాయని సర్వే పేర్కొంది. సర్వేలో పాల్గొన్న 41శాతం మంది రాబోయే మూడునాలుగు నెలల్లో కొత్తగా కారును కొనుగోలు చేయాలని యోచిస్తున్నట్లుగా చెప్పారు. 72శాతం మంది జీఎస్టీలో మార్పుల నేపథ్యంలో కార్ల కొనుగోలును వాయిదా వేసినట్లు చెప్పారు. గ్రాంట్ థోర్న్టన్ విశ్లేషకుడు సాకేత్ మెహ్రా మాట్లాడు తూ.. ఈ పండగు సీజన్‌లో అమ్మకాలకు అవకాశం మాత్రమే కాదని.. వినియోగదారుల ప్రవర్తనలో మార్పులను ప్రతిబింబిస్తుందన్నారు. వాహనాల కొనుగోలుదారులు భద్రతతో పాటు ప్రీమియం ఫీచర్స్ కోసం అదనంగా చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. జీఎస్టీ సంస్కరణలతో వాహనాల ధరలు తగ్గాయని, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు ప్రజలు కార్లను కొనుగోలు చేసే విధానాన్ని పూర్తిగా మార్చివేశాయన్నారు. 38 శాతం మంది వినియోగ దారులు హైబ్రిడ్ కార్లను ఇష్టపడుతు న్నారని, పెట్రోల్ కార్లు 30 శాతం మంది, ఎలక్ట్రిక్ కార్లకు 21శాతం మంది ప్రాధాన్యం ఇచ్చినట్లుగా సర్వే తెలిపింది. భారత్‌లో యూఎస్‌వీల ఆధిపత్యం కొన సాగిస్తుందని.. 64శాతం మంది యూఎస్‌వీలను కొనుగోలు చేయనున్నట్లుగా సర్వేలో చెప్పారు. మార్కెట్‌లో ఎస్‌యూవీల వాటా 65శాతం ఉంది. ఇది రెండేళ్ల కిందట దాదాపు 50శాతం మాత్రమే ఉంది. 34శాతం మంది కొనుగోలుదారులు భద్రతే అత్యంత ప్రాధాన్యం అంశమని పేర్కొన్నారు. కఠినమైన భద్రతా నిబంధనలు, క్రాష్ టెస్ట్‌పై అవగాహన, అధునాతన సెక్యూరిటీ ఫీచర్స్‌తో కూడిన కార్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లుగా పేర్కొన్నారు. 35 శాతం కంటే ఎక్కువ మంది హై-ఎండ్ వేరియంట్‌లకు ఎక్కువ చెల్లించడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారని సర్వే తెలిపింది. కార్లను కొనుగోలు చేసే ముందు షోరూమ్‌లతో పాటు ఆన్‌లైన్‌లో విస్తృతంగా తెలుసుకుంటున్నారని సర్వే తెలిపింది. 52 శాతం మంది ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ నుంచి.. 35 శాతం మంది సోషల్ మీడియా, 23 శాతం మంది కార్ యాప్‌ల ద్వారా సమాచారాన్ని తెలుసుకుంటున్నట్లు చెప్పారు. దీని అర్థం డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు కారు కొనుగోలులో తొలి అడుగుగా మారాయని సర్వే అభిప్రాయం వ్యక్తం చేసింది. మార్కెట్‌పై జీఎస్టీ రేట్ల ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. చిన్న కార్లపై పన్నును 28 శాతం నుంచి 18 శాతానికి జీఎస్టీ తగ్గించిన విషయం తెలిసిందే. దాంతో కారు ధరలో దాదాపు రూ.లక్ష వరకు ఆదా అయ్యే అవకాశం ఉంది. దీని ప్రభావం టైర్-2, టైర్-3 నగరాల్లో ఎక్కువగా కనిపిస్తున్నది. ఇక్కడ గతంలో కంటే ఎక్కువ మంది కొత్త కార్ల కొనుగోలు కోసం ప్రయత్నిస్తున్నారు. గత నవరాత్రి సీజన్‌లో వాహనాల రిటైల్ అమ్మకాలు 34శాతం పెరిగిన విషయం తెలిసిందే. ఈ సారి మరింత అమ్మకాలు పెరగవచ్చని మార్కెట్ వర్గాలు ఆశిస్తున్నాయి.



# దీపావళికి ముందు

### లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!

దేశీయ స్టాక్ మార్కెట్లు దీపావళికి ముందు లాభాల్లో ముగిశాయి. బ్యాంకింగ్, చమురు స్టాక్స్‌తో పాటు విదేశీ పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతున్న నేపథ్యంలో వరుసగా మూడోరోజు మార్కెట్లు లాభప డ్డాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 83,331.78 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 83,206.08 పాయిం ట్ల కనిష్టానికి చేరగా.. 84,172.24 పాయింట్ల గరిష్టాన్ని తాకింది. చివరకు 484.53 పాయింట్ల లాభంతో 83,952.19 వద్ద ముగిసిం ది. అయితే, ఈ ఏడాది జూన్ 30 తర్వాత తొలిసారిగా సెన్సెక్స్ 84వేల పాయింట్లను తాటింది. నిఫ్టీ 124.55 పాయింట్ల లాభంతో 25,709.85 వద్ద స్థిరపడింది. మహీంద్రా అండ్ మహీంద్రా, భారతి ఎయిర్‌టెల్, ఐటీసీ, హిందుస్తాన్ యూనిలీవర్, ఐసీఐసీఐ బ్యాంక్, రిల యన్స్ ఇండస్ట్రీస్ లాభపడ్డాయి. ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్, ఎటర్నల్, టెక్ మహీంద్రా, టాటా స్టీల్ నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్ క్యాప్ ఇం డెక్స్ 0.3 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.4 శాతం పెరిగాయి. వారం లో బీఎస్ఈ సెన్సెక్స్, నిఫ్టీ ఒక్కొక్కటి 1.7 శాతం పెరగ్గా.. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ 2 శాతం పెరిగింది. మీడియా, ఐటీ, మెటల్, పీఎస్ యూ బ్యాంక్ సూచీలు 0.5-1శాతం తగ్గాయి. ఆటో, బ్యాంక్, హెల్త్‌కే ర్, ఎఫ్ఎంసీజీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్ 0.5 నుంచి ఒకశాతం పెరిగాయి. ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా కోస్పి సానుకూలంగా ముగియగా.. జపాన్ నిక్కీ 225 ఇండెక్స్, షాంఘై ఎస్ఎస్ఈ కాంపోజిట్ ఇండెక్స్, హాంకాంగ్ హాంగ్ సెంగ్ నష్టాల్లో ముగిశాయి.

# అదృష్టాన్ని తెచ్చే ధంతేరస్



ధంతేరస్ దీపావళి పండుగకు ముందు త్రయోదశి నాడు వస్తుంది. ఆశ్వయుజ బహుళ త్రయోదశి నాడు ధంతేరస్ పర్వదినం జరుపుకుంటారు. అందుకే ధంతేరస్‌ను ధనత్రయోదశి అని కూడా పిలుస్తారు. ఈ ఏడాది అక్టోబర్ 18న ధంతేరస్ వచ్చింది. ధంతేరస్‌తోనే దీపావళి పండుగ వేడుకలు మొదలవుతాయి. ఐదు రోజుల పాటు సాగు తాయి. ధంతేరస్ అంటే.. అంతేకాదు.. దీపావళికి ముం దు వచ్చే ఈ త్రయోదశిని ధంతేరస్.. ధన త్రయోదశి.. చోటీ దీపావళి అంటారు. ధన త్రయోదశి అంటే సంపద, శ్రేయస్సు పెంచే త్రయోదశి అని అర్థం. ధంతేరస్ నాడు ధన్వంతరికి, కుబేరుడితోపాటు లక్ష్మీదేవికి పూజలు చేస్తా రు. దేవదానవులు సముద్ర మథనం చేస్తున్న వేళ.. ధన్వం తరి భగవానుడి చేతిలో కలశంతో దర్శనం ఆచ్చారని అంతా నమ్ముతారు. మరి కొన్ని చోట్ల అప మృత్యు నివా రణ కోసం దీపాలను వెలిగించడం సంప్రదాయం. ధనత్ర యోదశినే కొన్ని ప్రాంతాల్లో 'యమ త్రయోదశి' అని కూడా పిలుస్తారు. ఈ రోజున సాయం త్రం భక్తులందరూ లక్ష్మీదేవిని పూజిస్తారు. ఇంటి చుట్టూ దీపాలు వెలిగించి లక్ష్మీదేవిని ఆరాధిస్తారు. ఈ పూజలో భాగంగా గోధుమ, పెసలు, మినుములు, కందులు, బార్లీ .. మొదలైన వాటిని అమ్మవారికి సమర్పిస్తారు. అలాగే అపమృత్యు నివారణ కోసం నూనెతో దీపం వెలిగిస్తారు. దీనినే 'యమదీపం' అని కూడా అంటారు. 'అదృష్ట లక్ష్మి' అతిథిగా వచ్చే రోజు.. ఇక ధంతేరస్‌ను ధనలక్ష్మిని ఆరాధించే పవిత్రమైన రోజుగా అభివర్ణిస్తారు. భక్తుల కోరికలను తీర్చడానికి 'అదృష్ట లక్ష్మి' తనను పూజించే ప్రతి ఇంటికీ ఈ రోజు అతిథిగా విచ్చేస్తుందన్నది ఒక నమ్మకం. అందుకే ఈ పండుగ రోజు బంగారం, వెండి వంటి వస్తువులు కొను గోలు చేయడం శుభప్రదమని ప్రజల విశ్వాసం. ధనత్ర యోది రోజున కొంచెంకానీ బంగారం, వెండి కొనుగోలు చేస్తుంటారు ప్రజలు. ఇక వ్యాపారులు కొత్త ఒప్పందాలు చేసుకోవాలన్నా, నూతన వ్యాపార లావాదేవీలకు శ్రీకారం చుట్టాలన్నా, పెట్టుబడులు పెట్టాలన్నా 'ధన్‌తేరస్' అనువ్కైన రోజగా భావిస్తారు. ఒక్క మాటలో చెప్పాలంటే ధంతేరస్‌ను 'అదృష్ట లక్ష్మి' అతిథిగా వచ్చే రోజుగా భావి స్తారు. బంగారం కొంటే శుభం.. ధంతేరస్ నాడు బంగా రం, వెండి.. విలువైన ఆభరణాలను కొనుగోలు చేస్తే కలిసిరావడంతోపాటు శుభప్రదం అని చెబుతారు. ఇది సంపద, అదృష్టాన్ని తెస్తుందని నమ్ముతారు. ఈ రోజు ఏం కొనుగోలు చేసినా రెట్టింపవుతుందని విశ్వాసం. అందుకే ఈ పర్వదినం నాడు బంగారం, వెండితోపాటుగా ఇంట్లోకి అవసరమైన ఇతర వస్తువులను కూడా కొనుగోలు చేస్తారు. లక్ష్మి, గణేశుడి విగ్రహాలు కొనొచ్చు.. బంగారం, వెండి వస్తువులతోపాటు వెండి లక్ష్మి, గణేశుడి విగ్రహాలను కొనుగోలు చేయవచ్చు. చీపురును లక్ష్మీదేవి రూపంగా పరి గణిస్తారు. ఈ రోజు చీపురు కొనడంతో పేదరికం, కష్టా లు, అనారోగ్య సమస్యలతోపాటు ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయని ప్రతీతి. వాహనం కొనడం కూడా శ్రేయస్కరమే.

## స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌కు సన్మానం



**వికారాబాద్, అక్టోబర్ 17(నినాదం):** ఇటీవల ఆర్డివో వాసు చంద్రకు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి కల్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ వికారాబాద్ ట్రెసా జిల్లా అధ్యక్షులు జి విజయేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ వికారాబాద్ జిల్లా పక్షాన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు లక్ష్మీ నారాయణ, మునిరుద్దీన్, విజయ్ కుమార్ , డిప్యూటీ తహశీల్దార్లు శ్రీలత, అనిత, శ్రీనివాస్ గౌడ్, నవీన్, వీరేష్ బాబు, ఆర్ఐ లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ బందును విజయవంతం చేయాలి



**అల్వాల్, అక్టోబర్ 17 (నినాదం):** బిసి బందును విజయవంతం చేయాలని ఓ బీసీడెమొక్రటిక్ ఛైర్మెన్ చిత్రాల సంతోష్ సాగర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో పైన హైకోర్టు స్టే విధించిందనీ ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం లోని బీసీ సంఘాలు జేఏసీగా ఏర్పడి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇట్టి రిజర్వేషన్ అమలుకు చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ 18 వ తేదీన తెలంగాణ రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చారు. ఈ బందు కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల వారు పాల్గొని బందు ను విజయవంతం చేయాలని కోరారు. బీసీ వర్గాలు రాజకీయంగా, ఆర్థికంగా ,సామాజికంగా వెనకబడి ఉన్నారు కాబట్టి వాళ్ళు పైకి రావాలంటే ఈ బీసీ రిజర్వేషన్ ఒక ముఖ్యమైన అంశమని వారు తెలిపారు..బీసీ రిజర్వేషన్ కొరకు బీసీ సంఘాలు అన్ని కూడా పోరాటం చేస్తున్నాయని కాబట్టి రేపు జరగబోయే బీసీ బందు కు ప్రజలు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ,వ్యాపార సంస్థలు ,విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బందు పాటించి తమకు సంఘీభావం తెలిపి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి డెమొక్రటిక్ నాయకులు, కోలా జనార్ధన్, రామగిరి ప్రకాష్ , అశోక్ కుమార్ , రాము, ఓం ప్రకాష్లి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల సమావేశం



**అల్వాల్, అక్టోబర్ 17 (నినాదం):** కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిధుల ఎన్నిక సందర్భంగా మన ప్రియతమ నాయకులు శ్రీ మైనంపల్లి హనుమంతరావు ఆదేశాలపై బాలాజీ ఫంక్షన్ హాల్ కాంగ్రెస్ పార్టీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో మేడ్చల్ మల్కాజి జిల్లా డిసిసి అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ మరియు అభిప్రాయ సేకర నిర్వహించడం జరిగింది.9 డివిజన్ల నుండి ఓటింగ్ లోపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐ సిసి అబ్జర్వర్ డాక్టర్ అంజలినిమ్బకర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘనపూర్ ఇంచార్జి ఇందిరా, డిసిసి అద్యక్షుడు హర్ష వర్ధన్ రెడ్డి,నక్క ప్రభాకర్ గౌడ్, కార్పొరేటర్లు, ప్రేమ్ కుమార్. జితేంద్ర నాథ్, ఎ బ్లాక్ అద్యక్షుడు అశోక్ రెడ్డి,బి బ్లాక్ అద్యక్షుడు వెంకటేష్ యాదవ్,చంద్ర శేఖర్, బీ కె శ్రీనివాస్,గుండా నిరంజన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మహిళలు రక్షణ చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి

**రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు**

**అవగాహన సదస్సులో పాల్గొన్న మహిళా ఫోరం జాయింట్ సెక్రెటరీ డాక్టర్ రాధికానాథ్, చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి**

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,అక్టోబర్17,(నినాదం):** రాచకొండ పోలీస్, ఆర్ కె ఎస్ సి ఆధ్వర్యంలో లైంగిక వేధింపుల నివారణ (పీఓఎస్‌హెచ్ ), అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ఐసిసి ) పనితీరుపై అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం రాచకొండ పోలీస్ కమిషనరేట్ రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్.సంయుక్తంగా లైంగిక వేధింపుల నివారణ, అంతర్గత ఫిర్యాదుల కమిటీ పనితీరుపై ఈ సదస్సును నిర్వహించాయి. సురక్షితమైన సమ్మిళిత కార్యాలయాలను ప్రోత్సహించడం, మార్గదర్శకాలపై అవగాహన పెంచడం సమ్మతి ఉత్తమ పద్ధతులను చర్చించడం ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా, కమిషనర్ జి. సుధీర్ బాబు, మాట్లాడుతూ... మహిళలపై వివక్షను నివారించడం, బాధితులైన మహిళలను ముందుండి నడిపించేలా ప్రోత్సహించడం సురక్షితమైన పని వాతావరణాన్ని సృష్టించడానికి ధైర్యమైన చర్యలు తీసుకోవడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. నిజమైన కేసులకు బాధితులకు పోలీసులు పూర్తి మద్దతు ఇస్తారని ఆయన హామీ ఇచ్చారు. డీసీపీ,




ఉమెన్ సేఫ్టీ వింగ్ మాట్లాడుతూ... మహిళల భద్రత రక్షణకు అంకితమైన ఎస్ ఎస్ హెచ్ ఈ టీమ్స్‌తో సహా ఉమెన్ సేఫ్టీ వింగ్ యొక్క కార్యక్రమాలను వివరించారు. కేసుల తీవ్రతను బట్టి వాటిని ఎలా పరిష్కరిస్తారో ఆమె చర్చించారు, ఆధారాల-ఆధారిత దర్యాప్తు ) యొక్క ప్రాముఖ్యతను స్పష్టం చేశారు. మెదక్ జిల్లాలోని సఖి వన్ స్టాప్ సెంటర్ నుండి వచ్చిన శ్రీమతి పి. పద్మావతి పిఓ ఎస్ హెచ్ మార్గదర్శకాలు ప్రక్రియలు, ఐసిసి పనితీరు పాత్రలు, అలాగే లోకల్ కంప్లైంట్ కమిటీ (ఎల్ సిసి ) విధానాలపై వివరణాత్మక ప్రజంటేషన్‌ను అందించారు. తయారీ సంస్థలు, ఐటీ కంపెనీలు, బిట్స్ పిలానీ,



ఇన్ఫోసిస్, టీసీఎస్, ఎయిమ్స్ (ఏ ఐ ఐ ఎంఎస్ ) మరిన్నింటితో సహా వివిధ సంస్థల ప్రతినిధులు హాజరైన ఇంటరాక్టివ్ చర్చతో సదస్సు ముగిసింది.
ఈ కార్యక్రమం సురక్షితమైన, గౌరవప్రదమైన సమానత్వంతో కూడిన పని వాతావరణాన్ని సృష్టించే దిశగా ఒక సహకార ప్రయత్నాన్ని పెంపొందించింది. ఈ సమావేశంలో డా. రాధికానాథ్, జాయింట్ సెక్రెటరీ, మహిళా ఫోరం, చీఫ్ కోఆర్డినేటర్ ఆర్ కె ఎస్ సి సావిత్రి, ఫోరం నాయకుడు కారాడి శివ, కోఆర్డినేటర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన సంస్కృతీ, సంప్రదాయాల పునరుజ్జీవన యాత్ర “ధర్మ విజయ యాత్ర

**శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి దివ్యాశీస్సులను అందుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దంపతులు**

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17 (నినాదం):** సనాతన ధర్మ పరిరక్షణ, ప్రచారం, ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం కలిగించడమే లక్ష్యంగా శృంగేరీ శారదా పీఠాధిపతి శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి ఆధ్వర్యంలో చేపట్టిన “ధర్మ విజయ యాత్ర” ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి ఎన్సీఎల్ కాలనీకి చేరుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన స్వాగత సేవలో భాగంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కుటుంబసమేతంగా హాజరై శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారికి ఘనస్వాగతం పలికి జగద్గురుల అనుగ్రహభాషణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దంపతులకు వారి దివ్యాశీస్సులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ వేద, శాస్త్ర, ఉపనిషత్తులపై విశాలమైన పరిజ్ఞానం కలిగిన శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి కుత్బుల్లాపూర్ ప్రాంతానికి రావడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యానికి చేపట్టిన ఈ యాత్ర ద్వారా సనాతన ధర్మ పరిరక్షణ, మనలోని సద్గుణాలు, సత్సంకల్పాలు పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో



నిర్వాహకులు రాచర్ల హైందవి - రవిచంద్ర శర్మ, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మా రెడ్డి, కె.వెంకట్ రాంరెడ్డి, కొంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శిరీష ప్రవీణ్ రావు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, శ్రీదుర్గా సేవా సమితి సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

**అదనపు కలెక్టర్ రాధిక గుప్త**



**జవహర్‌నగర్, అక్టోబర్ 17 (నినాదం):** కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని ఆ విధంగా ముందుకు వెళ్లాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా తెలిపారు. శుక్రవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను, మున్సిపల్ కమిషనర్ వసంతతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలకు పెద్దపీట వేస్తుందని, జవహర్ నగర్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు కావలసిన మౌలిక వసతులు, సౌకర్యాలు, ఫర్నిచర్ తదితర వసతులకు అయ్యే ఖర్చుల గురించి ఖర్చయ్యే అమౌంట్ గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. స్కూలుకి అయ్యే మౌలిక వసతులకు ఖర్చు తదితర వివరాలతో కూడిన ఎస్టిమేషన్ ఇవ్వవలసిందిగా మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ మాధవాచారి, స్కూల్ హెడ్మాస్టర్స్ ,తదితరులు పాల్గొన్నారు.

## పరిహారం చెల్లించకుండానే పనులు

**కలెక్టర్‌కు ఫిర్యాదు**

**వికారాబాద్, అక్టోబర్ 17(నినాదం):** జిల్లా పరిధిలోని ఆయా మండలాల మీదుగా కర్ణాటక బీదర్ నుండి రంగారెడ్డి శాబాద్ వరకు పవర్ గ్రిడ్ ఆధ్వర్యంలో భారీ విద్యుత్ లైన్ ఏర్పాటవుతుంది. ఈ నేపథ్యంలో జిల్లా పరిధిలోని నవాబుపేట మండలానికి చెందిన దాతపూర్, వట్టి మీనపల్లి రెవిన్యూ గ్రామాల మీదుగా కూడా విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తున్నారు. అయితే ఈ రెండు గ్రామాల రెవెన్యూ పరిధిలో సర్వే నెంబరు 29,65లో భారీ విద్యుత్ స్తంబాల పనులు కొనసాగుతున్నాయి. ఈ భూమి యజమానులు దేవరపు కిరణ్ కుమార్, పావని లకు ఏలాంటి పరిహారం అందించకుండా కేవలం వాట్సాప్ లో సమాచారం అందించి పనులు నిర్వహించడాన్ని నిరసిస్తూ శుక్రవారం భాదితులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సాధార వ్యవసాయభూమిగా ఉన్న ఈ భూమిని వ్యవసాఏతర భూమిగా మార్చామని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై న్యాయస్థానానికి కూడా వెళ్ళామని వారు వివరించారు. సంబంధిత అధికారులు స్పందించి తగిన పరిహారం ఇప్పించాలని వారు కలెక్టర్‌ను కోరారు.

# బీసీలతో మేము సైతం

**వికారాబాద్, అక్టోబర్ 17(నినాదం):** ప్రస్తుతం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిన బీసీ రిజర్వేషన్ల విషయం విధితమే ప్రభుత్వం బి సీలకు జనాభా దామాషా ప్రకారం వారికి 42 శాంతం రిజర్వేషన్ ఇవ్వాలని అందుకోసం ప్రభుత్వం చేయాల్సిన పనులు చేసిన నేపథ్యంలో 42 శాతం రిజర్వేషన్ అమలుకు న్యాయ పరమైన చిక్కులు ఏర్పడిన తరుణంలో బీసీ జే ఏ సీ ఏర్పాటై నేడు రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చారు. అందుకు కావాల్సిన మద్దతు కూడా లభిస్తోంది. శుక్రవారం అధికార పార్టీ కాంగ్రెస్ కూడా సంపూర్ణ మద్దతు తెలుపుతుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ప్రకటించారు. అదే విధంగా, సీ పీ ఐ పార్టీ మద్దతు ఇస్తున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి



ఇందుర్ పాటి గోపాల్ రెడ్డి, ఎమ్మార్పీఎస్, అనుభంద సంస్థ ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ తదితర బి సీ జె ఏ సీ లు వేరు వేరుగా సమావేశమై బంద్ పాటించే విధి విధానాలపై చర్చించుకున్నారు. సంపూర్ణ బంద్ నిర్వహించడానికి బీసీ సామాజిక వర్గంలో ప్రతి పౌరడు కదిలి రావాలని జే ఏ సీ పిలుపు నిచ్చారు. అదే విధంగా ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు కూడా బంద్ లో భాగస్వమ్యమై కదిలి రావాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎస్ఆర్ ద్వారా పాఠశాల అభివృద్ధి

**అల్వాల్, అక్టోబర్ 17 (నినాదం):** ప్రభుత్వ పాఠశాలలకుతన సహకారం చేసి పాఠశాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చానని ఏ డి వి సంస్థ చైర్మన్ దీప్తి రెడ్డి అన్నారు. ఏడివి ఫౌండేషన్ సంస్థ యొక్క సిఎస్ఆర్ కార్యక్రమం ద్వారా అభివృద్ధి చేసిన ఎంపీయూపీఎస్ మండల ప్రజా పరిషత్ పాఠశాల తుర్కపల్లి స్టేషన్ ప్రభుత్వ పాఠశాల ఘనంగా ప్రారంభించారు. ఈ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో అదనపు క్లాస్‌రూమ్, అదనపు క్లాస్‌రూమ్, అంగన్‌వాడీ గది, వాచ్‌మన్ గది మరియు మూడు వాష్‌రూమ్‌ల నిర్మాణం చేయబడింది. అదేవిధంగా ప్లే ఎక్విప్‌మెంట్ ఇన్‌స్టాలేషన్, మొక్కల నాటడం మరియు పాఠశాల శుభ్రత పనులు కూడా పూర్తి చేయబడ్డాయి. ఈ ప్రాజెక్టును ఏడివి ఫౌండేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి దివ్యా రెడ్డి ఆధ్వర్యంలో, శ్రీ సోమ జగన్ మోహన్ రెడ్డి, శ్రీమతి సాంగీత మరియు శ్రీ విజయ్ సహకారంతో విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మురళీకృష్ణ , పాఠశాల



విద్యార్థులు, అలాగే హెడ్‌మాస్టర్ నాగేశ్, శ్రీనివాస్, శ్రీమతి మాలతి మరియు శ్రీమతి లక్ష్మీ గారు పాల్గొని ఏడి విఫౌండేషన్ సంస్థ చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఎల్లమ్మ, పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ శివాజీ నగర్ కాలనీలో శ్రీఎల్లమ్మ, పోచమ్మ తల్లి ఆలయంలో నూతనంగా అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ మాహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ ఆవుల పావని జగన్ యాదవ్, ఆవుల పరశురామ్ యాదవ్ ఆహ్వాన మేరకు కొలను హనుమంత రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ:సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు హనుమంత రెడ్డి కార్యాలయం ద్వారా అందిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో బిజెపి గెలుపు తథ్యం

**అల్వాల్, అక్టోబర్ 17( నినాదం):** జూబ్లీహిల్స్ మద్యంతర ఎన్నిక సందర్భంగా జూబ్లీహిల్స్ లోని బోరబండ డివిజన్ లోని 357 బూతులో 135 వెంకటాపూర్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో అలాగే 357 బూత్ అధ్యక్షుడు భాస్కర్ గారి సహకారంతో బూతులో 135 డివిజన్ సభ్యులు ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి యువ నాయకులను నిఖిల్ నిఖిల్ రాజ్ కుమార్ మరియు ఇతర కార్యకర్తలు పాల్గొనడం జరిగింది డోర్ టు డోర్ క్యాంపెనుల భాగంగా గత 11 సంవత్సరాల నుండి మన భారత ప్రధాని మోడీ ఏ విధంగా పరిపాలిస్తున్నారు, ఈ దేశం అన్ని రంగాల్లో ఏ విధంగా ముందుకు పోతుందో, పది సంవత్సరాల దొరల పాలనలో రెండు సంవత్సరాల్లో, కాంగ్రెస్ పార్టీ దొంగల పాలనలో ఈ తెలంగాణ ఏ విధంగా వెనుకబాటు తనానికి గురైందో మనందరికీ తెలిసిన విషయం. ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని అత్యధిక మెజార్టీ గెలిపించి రానున్న రోజుల్లో ఈ



గెలుపు తెలంగాణ రాష్ట్రానికి ఒక మలుపురాగ కావాలని ఆలోచించి ఓటు వేసి మన దీపక్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

# చర్లపల్లి డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**కాప్రా, అక్టోబర్ 17 (నినాదం) :** చర్లపల్లి డివిజన్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీ, నాగార్జున నగర్, మీనాక్షి నగర్ లో 1 .15 కోట్ల రూపాయల నిధులతో మంజూరు అయిన పనులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక నాయకులు కాలనీ వాసులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బంద్‌ను విజయవంతం చేయండి

**జవహర్ నగర్ బిసి జేఏసీ**

**జవహర్ నగర్, అక్టోబర్ 17 (నినాదం):** బందు ఫర్ జస్టిస్ కు మద్దతు తెలుపుతూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బందును విజయవంతం చేయాలని జవహర్ నగర్ బీసీ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీసీ జేఏసీ పిలుపుమేరకు శనివారం జరగబోయే బీసీ బందును విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దళిత భవన్ లో సన్నాక సమావేశ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ పరిధిలోని బీసీ సంఘాలకు చెందిన అధ్యక్షులు, నాయకులు, వివిధ పార్టీ లకు చెందిన నాయకులు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శాంతియుత వాతావరణం లో శనివారం నాటి బందును విజయవంతం చేయాలని ఈ బందుకు కార్పొరేషన్ పరిధిలోని ప్రజలు, వర్తక ,వాణిజ్య సంస్థలు వ్యాపారులు ,వివిధ సంఘాల నాయకులు సహకరించాలని



పిలుపునిచ్చారు. తెలంగాణలో బీసీ సమాజం రాజకీయంగా అనగదొక్కబడిందని వారికి విద్య ఉద్యోగ రాజకీయ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అత్యధిక శాతంలో ఉన్న బీసీ జనాభాకు అన్ని రాజకీయ పార్టీలు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి వారికి చేయూత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, జవహర్ నగర్ పశ్చిమ బిజెపి అధ్యక్షుడు కలకోట కమలాకర్, బీఎస్పీ అధ్యక్షులు బిర్రు ఏక స్వామి, మారోజు సోమాచారి, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు భాస్కర్ , శనిగారపు నరసింహ, రంగుల శంకర్, క్రాంతి కళాబృందం వెంకటాచారి, పద్మశాలి సంఘం నాయకులు పాము బుచ్చయ్య, నరసింహ ,ఎంఆర్పిఎస్ అధ్యక్షులు కొయ్యాడా వెంకటేష్, సలహాదారులు రమేష్ బాబు, రమణాచారి, పిసిసి అధికార ప్రతినిధి, మేడ్చల్ జిల్లా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నిమ్మల నరసింహ, కొండల్ ముదిరాజ్, బండ కింది ప్రసాద్, తోటపల్లి శంకర్, శివ బాబు, కుమ్మరి సంఘం అధ్యక్షులు నరసింహ, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలు బంద్‌ను విజయవంతం చేయాలి

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**కాప్రా, అక్టోబర్ 17 ( నినాదం) :** బీసీ వర్గాల హక్కుల సాధన కోసం చేపట్టిన రాష్ట్రవ్యాప్త బంద్‌కు బిఆర్ఎస్ పార్టీ మద్దతు ప్రకటించింది. ప్రజలు బంద్‌ను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపు నిచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్ర వ్యాప్త బంద్ శాంతియుత నిరసన రూపమని బంద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీసీల శ్రేయస్సు కోసం పోరాటం కొనసాగుతుందని, సమాజ అభివృద్ధి కోసం ఇది ఒక ఆవశ్యక దశ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు, సంఘాలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని బీసీ సమాజ ఐక్యతను చాటాలని ఆయన అభిప్రాయపడ్డారు. బీసీల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ మద్దతు కొనసాగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.



# ఆశావహులు అనేకం.. జీవన్‌కు ప్రత్యేకం..!

### రసవత్తరంగా డిసిసి నామినేషన్ల ప్రక్రియ

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి తీవ్రమైన పోటీ



**జగిత్యాల అక్టోబర్ 17 నినాదం:** జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అభ్యర్థులు పదవిని ఆశిస్తున్న వారి నుంచి శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నామినేషన్ల ప్రక్రియ నిర్వహించారు. కోరుట్ల నియోజకవర్గం నుంచి. జువ్వాడి నర్సింగరావు కల్వకుంట్ల సుజిత్ రావు నామినేషన్లు దాఖలు చేశారు. జగిత్యాల నియోజకవర్గం నుంచి జీవన్ రెడ్డి ప్రతిపాదించిన గాజంగి నందయ్య నామినేషన్ సమర్పించారు. జగిత్యాల జిల్లా ఐదు నియోజకవర్గాలను కలుపుకొని ఉంటుంది. ధర్మపురి వేములవాడ చొప్పదండి నుంచి కూడా ఆశావాహులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు . డిసిసి అభ్యర్థి ఎన్నిక అభిప్రాయం ఫైనల్ చేసి జాబితా పంపుతుందని అభ్యర్థులు ప్రకటించారు. ఇదిలా ఉండగా గత రెండు సంవత్సరాలుగా జీవన్ రెడ్డి తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు కనీసం డిసిసి పదవిని జీవన్ రెడ్డి ప్రతిపాదించిన అభ్యర్థికి ఇచ్చి ఆయనను శాంత పరిచే యోచనలో ఏఐసిసి అధిష్టానం ప్రయత్నం చేసిన డిసిసి నుంచి జీవన్ రెడ్డి కావలసిన సపోర్ట్ దొరకడం లేదనే చర్చ నడుస్తుంది. ఈ నేపథ్యం లోడిసిసి పదవికి బీసీ నాయకున్ని ప్రతిపాదించడం సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పదవీకాలం ముగియడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది దీంతో మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి అభ్యర్థులతో కలిసి నామినేషన్ల ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ డిసిసి అధ్యక్ష ఎన్నిక పారదర్శకంగా జరుగుతుందని ఎవరి పైరవీలు నడవవని 100 సంవత్సరాల జాతీయ పార్టీలో పైరవీలకు తావుండదని స్పష్టం చేశారు ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి ఐదు నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## అల్ఫోర్స్‌లో క్రియేటివ్ గెలాక్సీని ప్రారంభించిన కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, అక్టోబర్ 17(నినాదం):** విద్యార్థులకు ప్రాథమిక దశ నుండి సృజనాత్మకంగా పోటీ తత్వాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ పమేలా సత్పతి, ఐఏఎస్ అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో నర్సరీ నుండి రెండో తరగతి విద్యార్థులచే అద్భుతంగా ఏర్పాటు చేసినటువంటి క్రియేటివ్ గెలాక్సీ పేరుతో ప్రదర్శన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులకు తరగతి గదిలోని విషయాలను చాలా విశ్లేషణాత్మకంగా సమగ్రంగా తెలిపినట్లైతే వారిలో సృజనాత్మకత పెరుగుతుందని ఆ సుజనాత్మకత ద్వారా నూతన విషయాలను తెలుసుకునేటువంటి అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు బోధిస్తున్నటువంటి విషయాలు విద్యార్థులు క్రమం తప్పకుండా సాధన చేసినట్లయితే అన్ని రంగాలలో విజయం సాధిస్తారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. తల్లిదండ్రులు సైతం ప్రాథమిక దశ నుండే విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందించడం ద్వారా చదువు పట్ల ఆసక్తితో పాటు విషయాలు నేర్చుకోవడానికి ఉత్సాహాన్ని చూపుతారని సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో నరేందర్ రెడ్డి సారధ్యంలో విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలతో నాణ్యతమైన విద్యను అందించడం జిల్లాకే గర్వకారణమని కొనియాడారు. అదేవిధంగా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి అహర్నిశలు కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే అన్ని విషయాలను పట్ల ప్రత్యక్ష మరియు పరోక్ష విధానాల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ వారిలో నేర్చుకునే ప్రక్రియను పెంపొందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమాన్ని తిలకించిన తల్లిదండ్రులు యజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేస్తూ భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలకు చేయూతనిస్తామని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తుల విశ్వాసానికి ప్రతీక కోడె మొక్కు చెల్లింపు

### రైతులకు ఉచితంగా కోడెల పంపిణీ

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్






**వేములవాడ, అక్టోబర్ 17(నినాదం):** దేశంలో ఎక్కడ లేని విధంగా ఆలయంలో స్వామి వారికి కోడె కట్టే సంస్కృతి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో ఉన్నదని, భక్తుల విశ్వాసానికి ప్రతీక కోడె మొక్కు చెల్లింపు అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ తిప్పాపూర్ గోశాలలో రైతులకు ఉచితంగా కోడెల పంపిణీ కార్యక్రమంలో విప్ ఆది శ్రీనివాస్ శుక్రవారం పాల్గొని కోడెలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వాల్లో ఉచితంగా కోడెలను రైతులకు పంపిణీ చేస్తున్నామని, కోడెలను నేరుగా రైతులకు అందించడం వలన వ్యవసాయానికి ఉపయోగిస్తున్నారన్నారు. కోడెల సంరక్షణ బాధ్యతలు సక్రమంగా చూసుకోవాలన్నారు. ఇతర అవసరాలకు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వేములవాడలో అధునాతన సౌకర్యాలతో 40 ఎకరాల్లో గోశాల నిర్మాణం చేయడం జరుగుతుంది అన్నారు. ఇందుకోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు.



## ఘనంగా గ్యార్మి షరీఫ్ పండగ

**జమ్మికుంట, అక్టోబర్ 17 (నినాదం):** ముస్లింల పవిత్ర మాసమైన రబ్బీ ఉల్ సానిలో ముస్లింలు జరుపుకునే గ్యారిమి షరీఫ్ (జెండా పండుగ )ను జమ్మికుంట పట్టణంలోని గుల్జార్ మస్జిద్ లో శుక్రవారం రోజున భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. భక్తులకు అన్నదానం చేసినారు.హజ్రత్ గౌసే ఆజమ్ దస్తగీర్ రహమతుల్లాహ్ అలై తన జీవిత కాలంలో ప్రదర్శించిన మహిమలు, ఇస్లాం బోధనలు, బాధితుల పట్ల చూపించిన కరుణ,దయ వల్ల ఎంతోమంది సుఖశాంతులతో జీవనం గడపగలిగారు. ప్రతి ఏటా వీరి స్మారకర్థం జరుపుకునే పండుగ గ్యారీమి షరీఫ్.గ్యారీమీ షరీఫ్ సందర్భంగా జెండాను గుల్జార్ మస్జిద్ వద్ద ఉన్న జెండా గద్దెలో ప్రతిష్టించారు. మత గురువు మౌలానా జహీరుల్ ఖాద్రి చదివి వినిపించిన ఖురాన్ లోని సూక్తులను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో గుల్జార్ మస్జిద్ అధ్యక్షుడు ఎంఏ హుస్సేన్, ఉపాధ్యక్షుడు మొహమ్మద్ సలీం, కార్యదర్శి అబ్బాస్, కోశాధికారి మొహమ్మద్ అక్బర్,రజా యూత్ సభ్యులు మహమ్మద్ జానీ,పర్వేజ్,చాంద్,పాష, యూనుస్, రషీద్, హీస్సాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట ఎంపీడీవోగా పద్మావతి



**జమ్మికుంట, అక్టోబర్ 17 (నినాదం):** జమ్మికుంట మండల పరిషత్ అధికారిగా పద్మావతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.జమ్మికుంట ఎంపీడీవోగా గతంలో బాధ్యతలు నిర్వహించిన విజయ్ కుమార్ చిగురు మామిడి మండలం కు బదిలీ కాగా జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం నుండి పద్మావతి జమ్మికుంట ఎంపీడీవో గా బదిలీ కావడం జరిగింది. శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం జమ్మికుంట మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులతో పాటు ఉపాధి హామీ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనితీరు విధానాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. విధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని గ్రామాలలో ప్రజలకు కావలసిన సమస్యలను పరిష్కరించే విధంగా కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. గ్రామాలలో సమస్యలపై అధికారులు స్పందించాలని ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.



## చర్మకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

**జమ్మికుంట, అక్టోబర్ 17 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని స్థానిక గాంధీ చౌరస్తా వద్ద లెదర్ పార్క్ చర్మకారుల హక్కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. పట్టణంలోని స్థానిక గాంధీ చౌరస్తా వద్ద లెదర్ పార్క్ చర్మ కారుల హక్కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షులు దండు సురేంద్ర మాదిగ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ మాట్లాడుతూ లెదర్ పార్క్ భూములను పరిరక్షించుతూ వాటి అభివృద్ధికి నిధులను మంజూరి చేయాలని డిమాండ్ చేశారు. ఆధునిక శిక్షణనిస్తూ లెదర్ పార్కులను పునర్ ప్రారంభించాలని కోరారు. మాస్టర్ ట్రేనర్స్ ఆర్టిజన్స్ కు ఉపాధి కల్పించాలని లెదర్ పార్కులకు సంబంధించిన భూములను పరిరక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోనంపాటి శ్రీనివాస్, మోతే స్వామి, మారపల్లి పోశెట్టి, వంతడుపుల కొమరయ్య, శనిగరపు సంపత్ ,దాసర రామస్వామి, శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# యువతలో ఎక్కువగా పార్కిన్సన్ వ్యాధి లక్షణాలు

### భారత్ లో ప్రతి లక్ష జనాభాకు 15 నుండి 43 కేసుల మధ్య వ్యాధి లక్షణాలు

### డాక్టర్ అలుగోలు రాజేష్ న్యూరో సర్జన్, స్పెషలిస్ట్ యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ హైదరాబాద్




**కరీంనగర్, అక్టోబర్ 17(నినాదం):** పార్కిన్సన్ వ్యాధి అనేది ప్రగతిశీల మెదడువ్యాధి. ఇది ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని ప్రభావితం చేస్తోంది. అని యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ హైద్రాబాద్ డాక్టర్ అలుగోలు రాజేష్ న్యూరో సర్జన్ అన్నారు. శుక్రవారం రోజున కరీంనగర్ యశోద హాస్పిటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఇది అల్జీమ రాత రెండవ అత్యంత సాధారణ న్యూరో డెజనరేటివ్వరిస్థితి, భారత్‌లో ఉన్న పార్కిన్సన్ వ్యాధి యొక్క వ్యాప్తి ప్రతి లక్ష జనాభాకు 15 నుండి 43 కేసుల మధ్య ఉంటుందని అంచనా వేయబడింది. జీవన దీర్ఘత్వం పెరుగు తుండడంతో, పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్న వారి సంఖ్య కూడా పెరిగే అవకాశంఉంది, అన్నారు. ఇది సామాజిక, ఆర్థిక భారాలు పెరిగే అవకాశంఉంది. మరింత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, ఈ వ్యాధితో యువకుల సంఖ్య పెరిగిపోతున్నది. పార్కిన్సన్ వ్యాధి ముఖ్యంగా మెదడులో డోపామిన్ అనే న్యూరో ట్రాన్స్మిటర్ ఉత్పత్తిచేసీసామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది, ఇది శరీరచలనాలను నియంత్రించడం లో సహాయపడుతుంది.పార్కిన్సన్ యొక్క ఖచ్చితమైన కారణం ఇంకా తెలియరాలేదు. కానీ నిపుణులు ఈవ్యాధి జన్యా పరిసర అంశాల మధ్య సంక్లిష్ట పరస్పర చర్య కారణంగా ఏర్పడిందని నమ్ముతున్నారు.

**ఈ వ్యాధి యొక్క లక్షణాలు**

పార్కిన్సన్ వ్యాధి లక్షణాలను రెండువర్గాల్లో విభజించవచ్చు: మోటార్కరి యునాన్మో టార్ల క్షణాలు. మోటార్లక్షణాలు ఇవి విశ్రాంతి సమయంలో కంపించడం షేకింగ్ గమనంలో మందగమనం. గట్టి పడటం, నడవడం కష్టమవడం, మాట్లాడడంలో, చేతి రాతలో మార్పు లు, వాసన కోల్పోవడం, నిద్రసమస్యలు, మెమరీసమస్యలు, మూత్ర సంబంధిత సమస్యలు, రక్తపోటుమార్పులు, నొప్పి, పార్కిన్సన్ వ్యాధికి లక్షణాలు అని కూర్పులేదు. కానీ అనేక చికిత్సలు ఉన్నాయి. ఇవిలక్షణాలను, నిర్వహించడంలో రోగుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో సహాయపడతాయి. నల్గిటిని మెర్గుపర్చవచ్చు అన్నారు. పార్కిన్సన్ యొక్క ప్రభావం యువతపై ఎక్కువ వుంటుందని అన్నారు. పార్కిన్సన్‌తో బాధపడుతున్న అనేక మందికి, ప్రాథమిక దశల్లో మందులు లక్షణాలను నిర్వహించగలవు. అయితే, వ్యాధి అభివృద్ధి చెందుతున్న కొద్దీ, మందులు తక్కువ ప్రభావకరమవవచ్చు.అలాంటి సందర్భాల్లో, డిస్ప్రెయిని మ్యులేషన్ అనే శస్త్రచికిత్స వైకల్యం ఒక ఆశను అందిస్తుంది. సంవత్సరాల పాటు ఉపయోగించబడింది రోగుల జీవనప్రమాణాలను మెరుగుపరచడంలో అద్భుతమైన ఫలితాలుచూపించింది. ఇది మెదడులో నిర్దిష్ట భాగాల్లో ఎలక్ట్రోడ్స్‌ను అమర్చడం వాటిని ఛాతీలోని చిన్న పరికరానికి కనెక్ట్ చేయడం ద్వారా చేసే ప్రక్రియ, ఇది మెదడు చర్యను సాధారణంగా ఉంచేందుకు ఎలక్ట్రికల్ అంపల్పులను పంపుతుంది. దీని ద్వారా గట్టిపడటం చలన మార్పుల వంటి లక్షణాలను నియంత్రించడంలో సహాయపడుతుంది. అన్నారు. హైదరాబాద్‌లోని యశోదా ఆసుపత్రిలో పార్కిన్సన్ వ్యాధి, చలన రుగ్మతలపరిశోధన కేంద్రంకోర్సు డైరెక్టర్మరి యుప్రముఖ న్యూరాలజిస్ట రూపమ్సరో హైనె తెలిపారు.అప్పుడు మందులకు ప్రతిస్పందించని రోగులకు ఉత్తమ ఫలితాలను చూపిస్తుంది. ఇది దీర్ఘకాలిక లాభాలను అందిస్తుంది వ్యాధి అభివృద్ధిచెందుతూ, చికిత్సను సర్దుబాటు చేయడాన్ని అనుమతిస్తుంది. పార్కిన్సన్‌ను శస్త్రచికిత్స ద్వారా చికిత్స చేసే విలక్షణ మార్గంగా ఉండగా, మరొక గ్యారెంటీ లేని పద్ధతి అయిన మెగ్నెటి క్రెసోనెన్స్ గైడెడ్ఫోకస్ట్ అల్ట్రాసౌండ్ ప్రస్తుతం గుర్తింపు పొందుతోంది. ఎంఆర్ ఉపయోగించి అల్ట్రాసౌండ్ రంగాలను మెదడులో త్రోవలుగా మార్పులు చేయడానికి గైడ్చేస్తుంది. ఇది గ్యారెంటీ లేని అయినప్పటికీ, దాని పరిమితులు ఉన్నాయి అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కరీంనగర్ యశోద హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌ను విజయవంతం చేయండి

### బీసీల ఉద్యమాలన్నింటికీ బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది..

### సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్



**జమ్మికుంట, అక్టోబర్ 17 (నినాదం):** నేడు రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న బీసీ బంద్ ను బీసీలంతా ఏకమై విజయవంతం చేయాలని జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొన్నగంటి సంపత్ పిలుపునిచ్చారు. శుక్రవారం జమ్మికుంట పట్టణ ఎంపిఆర్ గార్డెన్లో సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్ కొత్తపల్లి మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్ మాజీ ఎంపిటిసి తోట లక్ష్మణ్ లు మాట్లాడుతూ రేపు జరగబోయే బీసీ రిజర్వేషన్ తెలంగాణలో బిసి జేఏసీ ప్రకటనతో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తీసుకున్న నిర్ణయం అమలు కాకుండా జరుగుతున్న కుట్రలను నిరసనగా బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ బంద్ విజయవంతం చేయాలని వారు కోరారు.మొత్తం రిజర్వేషన్లు 50% దాటవద్దు అనే కుంటి సాకుతో బీసీలకు అన్యాయం చేస్తున్నారు.దేశంలో ఎస్సీ, ఎస్టీల మాదిరిగానే బీసీలు కూడా పేదరికంలో మగ్గుతున్నారు. సామాజిక వెనుకబాటుకు గురవుతున్నారు. అలాంటప్పుడు వారికి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడంలో తప్పు ఏమిటి? అని ప్రశ్నించారు. 10 శాతం జనాభా ఉన్న ఓసీలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించినప్పుడు అడ్డురాని 50% నిబంధన బీసీల విషయంలో ఎందుకు వస్తుందని అన్నారు.మొత్తం బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై జరిగే అన్ని పోరాటాలకు అన్ని కుల సంఘం అండగా ఉంటుందని తెలిపారు. నేడు జరిగే రాష్ట్ర బంద్ లో అన్ని ప్రాంతాల్లో స్వచ్ఛందంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాను. బీసీ కులాలు చెందిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద- సామాజిక సేవ కార్యకర్తలు, వివిధ సంఘాల్లో పనిచేస్తున్న నాయకులు ఈ బంద్ లో పాల్గొని బీసీ ఉద్యమాలకు అండగా నిలవాలని వారు విజ్ఞప్తి చేశారు.రాబోయే కాలంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగే బీసీ ఉద్యమాల్లో బి ఆర్ ఎస్ పార్టీ ఒక ప్రధాన పాత్ర పోషించబోతుందనే విషయాన్ని కూడా మీకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో పొనగంటి సంపత్. బొద్దుల రవీందర్. తోట లక్ష్మణ్. సైదాబాద్ మాజీ సర్పంచ్ రాజారాం మడిపల్లి మాజీ సర్పంచి పరశురాములు గౌడ్ యోబుసి కౌశిక్ . దయ్యాల శ్రీనివాస్.ఆకుల నారాయణ. పొనగంటి సందీప్. పొనగంటి శ్రీధర్. నీరటీ సతీష్. మొగిలి. పనికర్ రమేష్ పొనగంటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## నేటి బంద్‌ను విజయవంతం చేయాలి

### వందమందితో బైక్ ర్యాలీ తీసిన బిసి నాయకులు

**జమ్మికుంట, అక్టోబర్ 17 (నినాదం) :** నేడు రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే బందులో భాగంగా జమ్మికుంట పట్టణంలో ఉదయం 7 గటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వ్యాపార వాణిజ్య సంస్థలు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా సంపూర్ణంగా బంద్ నిర్వహించాలని జమ్మికుంట బీసీ జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వీణవంక రోడ్డులోని ఫన్ రూరల్ పోలీస్ స్టేషన్ నుండి మోత్కులగూడెం చౌరస్తా వరకు సుమారు 100 బైకులతో ర్యాలీ నిర్వహించారు. బీసీల ఐక్యత వర్ధిల్లాలని, 42 శాతం రిజర్వేషన్లు సాధించాలని నినాదాలు చేశారు. అనంతరం బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దబ్బేట రవీందర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి టంగుటూరి రాజ్ కుమార్, మండల అధ్యక్షుడు ఏ బూసి శ్రీనివాస్, ఆకుల రాజేందర్, కొలకాని రాజులు మాట్లాడారు. స్వచ్ఛందంగా అన్ని వ్యాపార వాణిజ్య సంస్థలు బంద్ పాటించి బీసీలకు సంఘీభావం తెలపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు ముద్రగడ నవీన్ కుమార్, దాసరి రామ్మూర్తి, ధర్ముల శంకర్, బండి ప్రభాకర్, గుడిమల్ల బలరాం, రాంబాబు, మల్లికార్జున్, ఆకుల పోచయ్య, ఆవుల తిరుపతి, రావుల అశోక్, బూరుగుపల్లి నాగరాజు, కొమ్ము నరేష్, కైలాసకోటి గణేష్, చుక్క భాస్కర్, రాజమౌళి, ఏ బూసి శ్రీనివాస్, తాళ్లపల్లి పల్లి కుమారస్వామి, ఏ బూసి ఓదెలు , పొనగంటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మా ఊరుకు బస్సు సౌకర్యం కల్పించండి

### కరీంనగర్ బస్టాండ్‌లో బారి ధర్నా

### పోలీసుల, బీజేపీ నాయకుల మధ్య తోపులాట

### తప్పించుకొని పోయిన, ఆర్టీసి ఆర్ ఏం

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్

**కరీంనగర్, అక్టోబర్ 17(నినాదం):** కరీంనగర్ పట్టణంలో జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి బస్టాప్ వరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో బారి ర్యాలీ నిర్వహించి, బస్టాప్ వద్దకు చేరుకొని ధర్నా కార్యక్రమం నిర్వంచారు , కాసేపు పోలీసులు బీజేపీ మధ్య వాగ్వాదానికి దిగారు అర్ఏం వో వచ్చేవరకు పోయేది లేదు అంటూ బిస్మించి కూర్చున్నారు, ఈ సందర్భంగా ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ, కొత్తపల్లి కొక్కెరకుంట, మోతే, వన్నారం, శానగర్ రామడుగు గోపాల్ రావు పేట గోలిరామయ్య పల్లి,రుద్రారం, రంగారంపల్లి దావాసుపేట, లక్ష్మీపురం, కిస్టంపేట వెంకటరావు పల్లి మీదగా నిత్యం వందల మంది రామడుగు మెడల్ స్కూల్ విద్యార్థులు, అదేవిధంగా నిత్యావసరాలు కరీంనగర్ వెళ్తూ వస్తుంటారు. ప్రజా అవసరాల దృశ్య బస్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు మాకు వెంటనే ఆర్ ఏం వో వచ్చి మాట ఇచ్చేవరకు కదులం అని అన్నారు, ఈ ధర్నా దాదాపు 2 గంటలవరకు కొనసాగింది, పోలీసులు జోక్యం చేసుకొని కింది స్థాయి, ఉద్యోగులు తో మాట్లాడి మీకు బస్సు సౌకర్యాలు అర్ ఏం వో తో మాట్లాడి న్యాయం చేస్తామని ఆమి ఇవ్వడం తో ధర్నా విరమించారు ఈ కార్యక్రమం లో మహిళలు, బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.



## సీసీఐ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**వెల్గటూర్,అక్టోబర్17(నినాదం న్యూస్):** సీసీఐ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగ పరచుకోవాలని,దళారులను నమ్మి మోసపోవద్దని వెల్గటూర్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయం లో పత్తి రైతులకు ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర లకు సంబంధించి పోస్టర్ ను కమిటీ సభ్యులు,కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ప్రభుత్వం పత్తి రైతులకు క్వింటాల్‌కు మద్దతు ధర 8110 రూపాయలు నిర్ణయించిందని, రైతులు గమనించాలని,దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు.రైతులు పత్తి అమ్మటకు ప్రభుత్వం నుండి కొత్తగా వచ్చిన కిసాన్ ఆప్ ద్వారా సంబంధిత వివరాలు నమోదు చేయాలని,వాటి ఆధారంగానే కొనుగోళ్లు జరుగుతాయని పేర్కొన్నారు.కార్యక్రమములో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి, పాలక వర్గ సభ్యులు,సప్ప లింగయ్య, ద్యావ మహిపాల్ రెడ్డి , జూపాక ప్రవీణ్,మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, బిడారి భూమయ్య,రామిండ్ల లక్ష్మణ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన స్వామి గౌడ్



**కరీంనగర్, అక్టోబర్ 17(నినాదం):** ప్రభుత్వం మంజూరు చేసిన కమాన్పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్లకు భూమి పూజ, ముగ్గు పోసిన, మండల పార్టీ అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్,ఈ సందర్భంగా మాట్లాడరు. నూతనంగా ఇండ్లకు భూమి పూజ చేసుకొన్నా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో హౌసింగ్ ఏఈ సంజీవ్, గ్రామ కార్యదర్శి దేవేందర్, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారుల ఆర్థిక పరిస్థితిపై ఆరా

**జమ్మికుంట, అక్టోబర్ 7 (నినాదం):** వ్యవసాయేతర రంగంలోని చిన్న వ్యాపారుల ఆర్థిక పరిస్థితిని వారి పనితీరును తెలుసుకోవడం కోసం అసంఘటిత సేవా సంఘం, భవన నిర్మాణం పై అయ్యే ఖర్చులు ఆదాయ వేయాలపై కేంద్ర గణాంక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ జాతీయ గణాంక బృందం జమ్మికుంట పట్టణంలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వేలో చిన్న వ్యాపారాలు చేసే వారి ఆదాయ వ్యాయాలకు సంబంధించిన ఆర్థిక పరిస్థితులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో గణాంక శాఖ అధికారులు గుర్రం శ్రీనివాస్ గౌడ్ ,ఆరే లక్ష్మీనారాయణ, జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఆయాజ్, మేనేజర్ రాజిరెడ్డి, వార్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, ఆర్పి భాను, శిరీష తోపాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం..

## తల్లి ఆరోగ్యమే బిడ్డకు శ్రీరామరక్ష

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని, తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డకు శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాస ముగింపు ఉత్సవాలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోషణ మాసంలో రాష్ట్ర స్థాయిలో మన జిల్లాకు 4వ స్థానం లభించడం పట్ల మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బందిని అభినందించారు. చిన్నారులు వ్యాధుల బారిన పడకుండా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే బాధ్యత అంగన్‌వాడి సిబ్బందిపై ఉందని తెలిపారు. తల్లి, బిడ్డ ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఇళ్లలో సహజసిద్ధంగా లభించే మునగ, కరివేపాకు వంటి ఆకు కూరలను ఆహారంలో చేర్చుకోవాలని, ఇవి శరీరానికి పుష్టి, శక్తిని అందిస్తాయని చెప్పారు. తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి అత్యంత శ్రేయస్కరమని, ఆహార అలవాట్లపై మహిళల్లో చైతన్యం పెంపొందించాలని సూచించారు. గర్భిణీలు ఆరోగ్యవంతంగా ఉండేందుకు తగిన ఆహారం, పోషకాహారం గురించి విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాల్లో భూపాలపల్లి జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు అందరూ సమిష్టిగా





కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలు, వసతి గృహాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించేందుకు నెల రోజుల పాటు నిర్వహించిన పోషణ మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. పోషణ లోపం ఉన్న చిన్నారులను గుర్తించి, వారిని పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఇలాంటి పిల్లల ఆరోగ్య పరిరక్షణపై అంగన్ వాడి సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లల ఎత్తు, బరువును ఎప్పటికప్పుడు పరిశీలించి ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో చిన్నారులకు బాలామృతం, న్యూట్రిషన్ సప్లిమెంట్లు అందించడంలో నిర్లక్ష్యం లేకుండా చూడాలని సూచించారు. అంగన్ వాడి కేంద్రాలు పిల్లల అభివృద్ధి కేంద్రాలుగా, ప్లే స్కూల్‌ల తరహాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నెల రోజుల పాటు షెడ్యూల్ ప్రకారం వివిధ కార్యక్రమాలు నిర్వహించిన అంగన్ వాడి సిబ్బందిని అభినందించారు. అంగన్ వాడి సేవల్లో భూపాలపల్లి జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. అనంతరం గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిఈఓ రాజేందర్, మెప్మా పీడీ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కాపర్ వైర్ దొంగల అరెస్ట్

### 120 కిలోల కాపర్ వైర్, రూ.1 లక్ష 30 వేల నగదు స్వాధీనం




**మహాదేవపూర్ అక్టోబర్ 17, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని అంబటిపల్లి మేడిగడ్డ బ్యారేజ్ వద్ద కరెంటు స్తంభాలకు ఉన్న కాపర్ వైర్ దొంగతనం కేసులో దొంగలను శుక్రవారం అరెస్టు చేసినట్లు మహదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గత జనవరిలో మేడిగడ్డ బ్యారేజ్ కుడి పక్కన గల కరెంటు స్తంభాలకు ఉన్న 300 మీటర్ల కాపర్ వైర్ ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించుకుపోయారని బ్యారేజ్ జూనియర్ ఇంజనీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు. మేడిగడ్డ బ్యారేజ్ ప్రాంతంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతూ పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకొని విచారించగా అంబటిపల్లి గ్రామానికి చెందిన వడ్ల వినోద్ కుమార్, నల్ల సతీష్, గుజ్జుల మహేష్ లు కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని కాగా తాగుడుకు బానిసలై, జలసాలకు అలవాటు పడిన వీరు కూలీ డబ్బులు సరిపోకపోవడంతో జనవరి నెలలో రాత్రిపూట బ్యారేజ్ వద్ద స్తంభాలకు ఉన్న 180 మీటర్లు, ఆగస్టులో 120 మీటర్ల కాపర్ వైర్ ను దొంగిలించారని, మరోసారి దొంగతనానికి వెళుతుండగా పట్టుకున్నామని వివరించారు. దొంగల నుండి 120 కిలోల కాపర్ వైర్, ఒక లక్ష 30 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నేరస్తులను పట్టుకోవడంలో సాంకేతిక ఆధారాలు, సీసీ కెమెరాలు, వాహన తనిఖీలు, టెక్నికల్ డాటా ద్వారా ఈ కేసును చేదించామని, అతి తక్కువ సమయంలో కేసును చేదించిన మహాదేవపూర్ పోలీసులను కాటారం డిఎస్పి సూర్యనారాయణ అభినందించారు.

## బీసీ సంఘాల బంద్‌ను విజయవంతం చేయాలి

### బీఆర్ఎస్ మండల కన్వీనర్ మార్క రాము గౌడ్

**మహాముత్తారం, అక్టోబర్ 17 (నినాదం):** నేడు బీసీ సంఘాల బంద్ పిలుపులో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రతి ఒక్కరు బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని మహాముత్తారం బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ మార్క రాము గౌడ్ పిలుపునిచ్చారు . బీసీల రాజ్యాధికారం, విద్యా ఉద్యోగాల కోసం బీసీ సంఘాలు కోరుతున్నాయో బీసీల పక్షాల న్యాయమైన కోరిక నెరవేరేందుకు బీసీ సంఘాలు ఇచ్చిన బంద్‌లో మహాముత్తారం మండలంలోని అన్ని వర్గాల ప్రజలు, వ్యాపారులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## భర్తనే హత్య చేశాడని బంధువులు ఆరోపణ

### న్యాయం చేయాలని ధర్నా, రాస్తారోకో



**మిర్యాలగూడ అక్టోబర్ 17(నినాదం):** అనుమానాస్పద స్థితిలో మహిళా మృతి చెందిన సంఘటన అడవిదేవులపల్లి మండల కేంద్రంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం బాపన్ భాయ్ తండాకు చెందిన రజితను అడవిదేవులపల్లి మండలంలోని బాల్నేపల్లి గ్రామానికి చెందిన రూపావత్ ఆంజనేయులు కు ఇచ్చి 2015 లో వివాహం జరిపించారు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఇద్దరు కుమారులు కవలలుగా ఉన్నారు. ప్రస్తుతం ఈ దంపతులు అడవిదేవులపల్లి మండల కేంద్రంలో ఉన్న తేజ టాలెంట్ స్కూల్ ను నడుపుతున్నారు. ఆంజనేయులు వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకోవడంతో వీరి మధ్య గత కొన్ని నెలలుగా కుటుంబ కలహాలతో తరచూ భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నట్లు తండ్రి పరశురాములు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా గురువారం రాత్రి రజిత ఆత్మహత్య చేసుకుందని, ఏరియా ఆస్పత్రిలో ఉందని ఆంజనేయులు తన స్నేహితుడైన కృష్ణ నాయక్ తో రజిత తల్లిదండ్రులకు సమాచారం అందించారు. దీంతో ఆస్పత్రికి వచ్చిన మృతురాలి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు రజితను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని భర్త ఆంజనేయులు, అత్త బాజు, మామా సూర్య, మరిది భోగ్య కారణమని వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏరియా ఆస్పత్రి ముందు ధర్నా, గాంధీ విగ్రహం వద్ద రాస్తారోకో చేశారు. ఆంజనేయులకు ఉన్న ఆస్తిని పిల్లల పేరున చేయాలని డిమాండ్ చేశారు. రజిత ఆత్మహత్య చేసుకునే అంత పిరికిరాలు కాదని, భర్త ఆంజనేయులు హత్య చేసి ఆత్మహత్యకు చిత్రీకరిస్తున్నాడని రజిత మృతిపై అనుమానాలు ఉన్నాయని విచారించి చర్యలు తీసుకోవాలని మృతురాలి తండ్రి పరశురాములు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అడవిదేవులపల్లి ఎస్సై వి శేఖర్ కేసు నమోదు చేసుకున్న దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఆందోళన సమయంలో ఎలాంటి సంఘటన జరగకుండా ఉండేందుకు పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## అనంతగిరి పోలీసుల పనితీరు అభినందనీయం

### సూర్యాపేట ఎస్పీ కే. నరసింహ

**కోదాడ, అక్టోబర్ 17 (నినాదం):** అనంతగిరి పోలీసుల పనితీరు అభినందనీయమని, మండల ప్రజల నుండి కూడా మంచి ప్రశంసలు అందుతున్నాయని సూర్యాపేట జిల్లా ఎస్పీ కే. నరసింహ అన్నారు. శుక్రవారం అనంతగిరి పోలీస్ స్టేషన్ ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. .పోలీస్ స్టేషన్ డైరీ ని తనిఖీ చేసి మండల పరిధిలో తరచుగా నమోదవుతున్న నేరాలు, పిర్యాదుల తీరుతెన్నులు, కేసుల స్థితిగతులు మొదలగు అంశాలను పరిశీలించారు. గ్రామ రిజిస్టర్లు, హిస్టరీ షీట్స్, రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్, పెండింగ్ కేసు ఫైల్స్, కోర్టు డ్యూటీ విధులను, రిసెప్షన్ విధులు, బ్లూ కోట్ విధులు, పెట్రో కార్ విధులు, కేసుల అంతర్జాల నమోదు, సిసి టిఎన్ఎస్ సిస్టం, సి సి కెమెరాల పని తీరు, సెక్షన్ విధులు, ఎస్ హెచ్ ఓ విధులు, పోలీసు పని విభాగాలు, అమలౌతున్న పని విభాగాలను పరిశీలించారు. అనంతరం శాంతినగర్ గ్రామానికి వెళ్లే రహదారిలో నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ స్టేషను పరిశీలించారు. పనులు త్వరగా పూర్తిచేసేలా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని స్థానిక ఎస్సై నవీన్ కుమార్ కు సూచించారు..... సరిహద్దు గ్రామాలపై ప్రత్యేక నిఘా వేయాలని పోలీసులకు సూచించినట్లుగా తెలిపారు. కేసులను త్వరితగతిన పూర్తి చేసి




బాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి అని తెలిపారు. మండలం లో దొంగతనాల కట్టడిపై దృష్టి పెట్టాలి. సాయంత్రం వేళల్లో రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ లు నిర్వహించాలని అన్నారు. బాల్య వివాహాలు, సాంఘిక దురాచారాల కట్టడికి చర్యలు తీసుకోవాలన్నారు. లోన్ యాప్, సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, మహి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఇస్లావత్ రవీందర్‌కు నివాళులర్పించిన

# కిసాన్ పరివార్ టీం సభ్యులు

### కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేత



**దోర్నకల్/మరిపెడ అక్టోబర్ 17(నినాదం):** మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలం రూప్ల నాయక్ తండాలో చిన్న వయసులోనే అనారోగ్యంతో మృతి చెందిన ఇస్లావత్ రవీందర్ దశ దినకర్మకు ప్రముఖ పారిశ్రామికవేత్త యువ దళపతి నునావత్ భూపాల్ నాయక్ విదేశాల్లో ఉన్న కూడా వెంటనే స్పందించి నిరుపేద కుటుంబానికి పదివేల రూపాయలు,ఒక క్వింటా బియ్యం ను అందజేశారు.కిసాన్ పరివార్ టీం జిల్లా కోఆర్డినేటర్ హరిబాబు,సీరోల్ మండల ఇంచార్జ్ బానోత్ విష్ణు నాయక్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు పదివేల నగదును,రైస్ ను అందజేసి కిసాన్ పరివార్ కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,భరోసా కల్పించారు. భవిష్యత్తులో కూడా ఇస్లావత్ రవీందర్ కుటుంబానికి అండగా నిలుస్తామని కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ పరివార్ మండల ఇన్చార్జులు బానోత్ విష్ణు నాయక్, హరిబాబు,ఎడెల్లి వెంకన్న,వెంకటరమణ,తేజావత్ రామ్మూర్తి నాయక్, రవి నాయక్, బానోత్ శంకర్ నాయక్, రామ్మూర్తి, అశోక్,మహేష్,సాయికుమార్, డాక్టర్ అలీ,మూడు సోమాజి నాయక్ మల్లెపంగా విజయ్, జక్కుల యాకన్న,బొమ్మ చంద్రశేఖర్ గ్రామ వాస్తవ్యులు ఇస్లావత్ వెంకన్న,వీరన్న,తేజావత్ వినోద్ నాయక్,తేజావత్ జితేంద్ర, తేజావత్ బాలాజీ నాయక్, ఇస్లావత్ దశరథ్,ఇస్లావత్ భీముడు నాయక్,ఇస్లావత్ కిరణ్ నాయక్ తండా పెద్దలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## ఎడిటర్‌పై అక్రమ కేసులు ఎత్తివేయాలి

**మిర్యాలగూడ అక్టోబర్ 17(నినాదం):** ఓ దిన పత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డిపై ఏపీ ప్రభుత్వం అక్రమ కేసులను నిరసిస్తూ శుక్రవారం మిర్యాలగూడ జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సబ్ కలెక్టర్ నారాయణ అమిత్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం పలువురు జర్నలిస్ట్‌లు మాట్లాడుతూ..రాజ్యాంగంలో నాలుగో స్తంభంగా పేర్కొంటూనే ఏపీ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను హరించి వేస్తుందని అన్నారు. పత్రిక కార్యాలయనికి పోలీసులు నోటీసుల పేరిట ఉద్దేశపూర్వకంగానే ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఏపీ ప్రభుత్వం తక్షణమే ఎడిటర్ ధనుంజయ రెడ్డిపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి, పత్రిక స్వేచ్ఛను కాపాడాలి డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎపిలో ఆ పత్రికకు సంబంధించిన టివి ప్రసరాలను కూడా అడ్డుకుంటుదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు ఖాజా వాడపల్లి రమేష్. ఎం డి అస్లాం. అయ్యుబ్.రంగా శ్రీనివాస్. ఖాజా నాజీముద్దీన్. నామిరెడ్డి నరేందర్ రెడ్డి సునీల్. జంగా లక్ష్మన్. కాతోజు నాగాచారి. రాచకొండ




రమేష్ బాలాజీ రావు. కరుణాకర్. అశోక. వేణుగోపాల్ రెడ్డి. వెంకన్న రామకృష్ణ. పుప్పాల యాదగిరి. శేఖర్. వెంకటేశ్వర్లు. హరీష్. తోఫిక. రఫీ. ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓంకార్ స్ఫూర్తి ఎప్పటికీ చావదు

### నల్లబెల్లిలో ఘన నివాళి

**నల్లబెల్లి అక్టోబర్ 17 (నినాదం):** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ప్రజా నాయకుడు, మాజీ శాసనసభ్యుడు, అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 17వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఘనంగా స్మరణ సభ నిర్వహించబడింది. ఈ కార్యక్రమం మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో కామ్రేడ్ ఓంకార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎం సి పి ఐ (యు) మండల కార్యదర్శి దామ సాంబయ్య మాట్లాడుతూ 1926 మే 12న ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆత్మకూర్ (ఎస్) మండలం ఏపూరి గ్రామంలో మద్ది కాయల రామయ్య, అనంతలక్ష్మి దంపతుల మొదటి సంతానంగా జన్మించిన కామ్రేడ్ ఓంకార్ చిన్ననాటి నుంచే దొరల దౌర్జన్యాలు, భూస్వాముల ఆధిపత్యం వల్ల ప్రజలు పడుతున్న కష్టాలను గమనించి, ఆ పరిస్థితులకు వ్యతిరేకంగా పోరాడే తత్వం ఏర్పరచుకున్నారు. ఆంధ్ర మహాసభ పిలుపులు విప్లవ చైతన్యాన్ని రగిలించాయి,అని తెలిపారు. 1939లో రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. ఆ సమయంలో కామ్రేడ్ స్టాలిన్ నాయకత్వంలోని సోవియట్ యూనియన్ సాధించిన విజయాలు కొత్త చైతన్యాన్ని నింపాయి. నైజాం ప్రభుత్వం యుద్ధ లేవీ పేరుతో ప్రజలపై దౌర్జన్యాలు చేయడం తీవ్రంగా కలచివేసింది. బోనగిరిలో జరిగిన ఆంధ్ర మహాసభ సమావేశంలో పాల్గొని ప్రజలను చైతన్యం చేయడం ప్రారంభించారు. ఖమ్మంలో జరిగిన ఆంధ్ర మహాసభకు ఈ ప్రాంతం నుండి ప్రతినిధిగా ఎంపికయ్యారు,అని గుర్తుచేశారు. ఎం సి పి ఐ (యు)నర్సంపేట డివిజన్ కమిటీ సభ్యుడు మార్తా నాగరాజు మాట్లాడుతూ, 1946 జూలై 4న కామ్రేడ్ దొడ్డి కొమరయ్య అమరత్వం పొందడం తెలంగాణ సాయుధ పోరాటానికి కొత్త దిశను ఇచ్చింది. ఆ సందర్భం నుండి కామ్రేడ్ ఓంకార్ ఉద్యమంలో సక్రియంగా పాల్గొని రైతాంగ పోరాటాలకు నాయకత్వం వహించారు. దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడటానికి చేసిన కృషి



చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది,అని అన్నారు. 1947 ఆగస్టు 15న భారత్ స్వతంత్రం పొందినా, హైదరాబాద్ సంస్థానంలో ప్రజాస్వామ్యం అణచివేతలోనే కొనసాగింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆదేశాలపై 1948 సెప్టెంబర్ 13 నుండి 17 వరకు భారత సైన్యం పోలో ఆపరేషన్ నిర్వహించింది. ఈ సమయంలో తెలంగాణ రైతాంగ సాయుధ దళాలు సైన్యానికి ప్రతిఘటనగా పోరాడి వేలాదిమంది వీరులు అమరులయ్యారు. కొంతమంది నాయకులు సాయుధ పోరాట విరమణ కోరినప్పటికీ, కామ్రేడ్ ఓంకార్ మాత్రం ప్రజా హక్కుల కోసం పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు,అని పేర్కొన్నారు. భూవిభజన, లేవీ రద్దు, ఎట్టి చాకిరి రద్దు, విశాలాంధ్రలో సమాన హక్కులు వంటి ప్రజా డిమాండ్లను ముందుకు తెచ్చి, ఉద్యమాన్ని బలోపేతం చేశారు. నర్సంపేట తాలూకా ఉద్యమాలను నడిపి ఐదు సార్లు శాసనసభ్యుడిగా ఎన్నికై ప్రజా సేవలో అహర్నిశలు శ్రమించారు. అనేక దాడులు, అరెస్టులు, జైలు జీవితం ఎదురైనా వెనుదిరగలేదు. అలాంటి మహానుభావుడి జ్ఞాపకాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం ప్రజలకు గర్వకారణం,అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐ ఎఫ్టి డబ్ల్యు మహిళా సంఘం వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మార్తా సుధా, మండల నాయకులు అల్లే సుభాష్, జె. సుదర్శన్, కె. వెంకటయ్య, నాగలి రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవ్యవస్థ గౌరవం కాపాడాలి

### చీఫ్ జస్టిస్‌పై దాడికి వ్యతిరేకంగా నిరసన

**నల్లబెల్లి, అక్టోబర్ 17 (నినాదం):** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ నల్లబెల్లి మండలంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ నిరసన కార్యక్రమం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పరికి రత్నం మాదిగ అధ్యక్షతన, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ.. అక్టోబర్ 7న సుప్రీంకోర్టులో వాదనలు కొనసాగుతున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి చీఫ్ జస్టిస్ గవాయి పై షూస్ విసరడం ద్వారా దాడి చేయడం అత్యంత అనాగరిక చర్య. ఇది ప్రజాస్వామ్య విలువలపైనా, రాజ్యాంగ పునాదులపైనా దాడిగా పరిగణించాలి. ఈ సంఘటన భారత ప్రజలను, ముఖ్యంగా దళిత పీడిత వర్గాలను తీవ్ర మనోవేదనకు గురిచేసింది అన్నారు. దళితుడైన చీఫ్ జస్టిస్ పదవిలో ఉన్నందుకు కొన్ని ఆధిపత్య శక్తులు అసహనం ప్రదర్శిస్తున్నాయి. దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్‌పై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి. ఈ ఘటన వెనుక ఉన్న కుట్రశక్తులను గుర్తించి తగిన శిక్షలు విధించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



చర్యలు తీసుకోవాలి. అలాగే సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జిలతో దర్యాప్తు జరగాలని డిమాండ్ చేస్తున్నాము, అని పేర్కొన్నారు. నిరసన అనంతరం తహసీల్దార్ ముప్పు కృష్ణ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పరికి కోర్నెల్ మాదిగ, బీసీ సంఘం జిల్లా నాయకులు చింతకింది కుమారస్వామి, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు పరికి పవన్ మాదిగ, విహెచ్పీఎస్ నాయకులు ఈదునూరి విజయ్, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు నాగెల్లి అనిల్ మాదిగ, బీసీ నాయకులు బత్తినీ మల్లయ్య యాదవ్, ఎమ్మార్పీఎస్ నాయకులు బొట్ల శ్రీను, మనుగొండ సూర్య పవన్, నాగెల్లి సురేష్, కొండి అశోక్, హర్షం కొమురయ్య, కనకం నవీన్, నాగెల్లి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**మహాముత్తారం, అక్టోబర్ 17(నినాదం):** దళిత వితంతు మహిళపై అగ్రవర్ణాలు కులం పేరుతో దూషించి హత్య చేయడానికి ప్రయత్నం చేసిన నిందితులపై హత్యాయత్నం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేసి జైలుకు పంపాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మహాముత్తారం మండలం గండికామారం గ్రామానికి చెందిన పక్కల శంకరమ్మపై గత వారం రోజుల క్రితం అదే గ్రామానికి చెందిన కొంతమంది అగ్రవర్ణ కులస్తులు ఇంట్లో ఉన్న శంకరమ్మను బయటకు లాగుకొచ్చి రోడ్డు మీద పడేసి ఇష్టమైన రీతిలో కొట్టడం జరిగిందని తెలిపారు. కొట్టడంతో పాటు హత్య చేయడానికి ప్రయత్నించిన సంఘటనపై ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిజనిర్ధారణ కొరకు గ్రామానికి వెళ్లినట్లు తెలిపారు. గత వారం రోజుల క్రితం మచ్చిక సారంగపాణి. మచ్చిక కొమరమ్మ. మంచిక ఐలయ్య లు శంకరమ్మ పై దాడి చేసి ఇంట్లో నుండి ఈడ్చి కులం పేరుతో దూషించి హత్య చేస్తామని కొట్టినట్లు తమ విచారణలో తేలిందన్నారు. సంబంధిత వ్యక్తులపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు హత్య చేయడానికి ప్రయత్నం చేసిన క్రమంలో వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. శంకరమ్మకు చెందిన 4 ఎకరాల పోడుభూమిని ఒక ఫారెస్ట్ అధికారితో కుమ్మక్కై ఆక్రమించుకోవడం కూడా జరిగిందని, అగ్రవర్ణ కులాలకు కొన్ని రాజకీయ పార్టీలు సపోర్ట్



చేస్తున్నాయని గ్రామంలో చర్చించుకుంటున్నారని వారు తెలిపారు. అగ్రవర్ణాలకు కొమ్ముకస్తే వచ్చే స్థానిక ఎన్నికల్లో మీ పార్టీలకు దళితుల ఓట్లతో బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహా ముత్తారం మండల అధ్యక్షులు రామగిరి రాజు, మాల మహానాడు జిల్లా నాయకులు రేవెల్లి లక్ష్మణ్, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు పులియాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బంద్‌ను విజయవంతం చేయాలి

### బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి

**కోదాడ, అక్టోబర్ 17(నినాదం):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని నిరసిస్తూ బీసీ సంఘాలు ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ విజయవంతానికి అన్ని వర్గాల ప్రజలూ సహకరించాలని అనంతగిరి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి ఓ ప్రకటన ద్వారా కోరారు .రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ,కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుచేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు,మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ శ్రేణులు కూడా బంద్‌లో పాల్గొననున్నట్లు చెప్పారు. జాతీయ స్థాయిలో ఓబీసీ సంక్షేమ శాఖ ఉండాలని



కోరిన ఏకైక తొలి నాయకుడు కేసీఆర్ అని అన్నారు. బీసీ రిజర్వేషన్లపైన తమ పార్టీ విధానాన్ని చాలా స్పష్టంగా కేటీఆర్ చెప్పారని తెలిపారు. గతంలో శాసనసభలో రెండుసార్లు రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపించిందని చెప్పారు. కానీ కాంగ్రెస్ పార్టీ లెక్క ప్రచారం చేసుకోలేదని విమర్శించారు. ఈ బంద్ కు మండలంలోని విద్యాసంస్థలు,వ్యాపారవేత్తలు, ఉద్యోగులు, యువకులు, విద్యార్థులు సహకరించాలని కోరారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటాలు ఆగవని,తెలంగాణలోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఈ బందులో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి

**నూతనకల్ అక్టోబర్ 17 (నినాదం):** సీపీఆర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సిహెచ్ఓ చరణ్ నూతనకల్ జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం నాడు విద్యార్థులకు వైద్య సిబ్బందిలతో అవగాహన



కల్పించారు. సీపీఆర్ పక్రియ ద్వారా గుండె కొట్టుకోవడంతోపాటు ప్రాణాలు కాపాడుట, అపస్మారక స్థితి నుంచి రక్షించడంలో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాము నాయక్,చిన్ని,జ్యోతి,నగేష్, అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి సన్నిధిలో అన్నదానం

**కోదాడ, అక్టోబర్ 17(నినాదం):** తెలంగాణ శబరిమల పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో 11 వ రోజు శుక్రవారం సుమారుగా 530 మంది అయ్యప్ప మాలదారులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అన్నప్రసాద వితరణ దాతలుగా హైదరాబాద్ వాస్తవ్యులు అక్కినపల్లి రవి దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు గురుస్వామి, పందిరి వీరయ్య, కొండపల్లి కిషన్ రావు, గాదం లింగయ్య, ఎర్రసాని మన్మథ కుమార్, పి సంగబోయిన ఉపేందర్, అల్లబోయిన కోటయ్య, గాదం శ్రీను, పాలికి కుమార్, భక్తులు పాల్గొన్నారు.



# ముదిరాజుల భూమిని కాపాడాలని అడిషనల్ కలెక్టర్‌కు వినతి

**కలెక్టర్ కార్యాలయం ఎదుట ముదిరాజ్ కులస్తులు ఆందోళన**

**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 17 (నినాదం) :** నిర్మల్ జిల్లా కేంద్రం లోని దివ్య నగర్ సమీపంలో గల ముదిరాజ్ కులస్తులకు చెందిన భీమనగుట్ట ప్రాంతాన్ని కొందరు కబ్జా చేస్తున్నారు. శుక్రవారం రోజు భీమన్నగుట్ట ప్రాంతంలోని కొన్ని ఎకరాల భూమిని ప్రోక్లిన్ సహాయంతో చదును చేయడం గమనించిన ముదిరాజ్ కులస్తులు దానిని అడ్డుకున్నారు. ఈ విషయమై ముదిరాజులకు కేటాయించిన భూమిని అన్యాక్రాంతం కాకుండా చూడాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ ( రెవెన్యూ) కిషోర్ కుమార్ కు ముదిరాజ్ కులస్తులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజులు మాట్లాడుతూ



గతంలో హైకోర్టు ఉత్తర్వుల ద్వారా తమ కులస్తులకు ప్రభుత్వం భూమిని కేటాయించడం జరిగిందని ముదిరాజ్ సంఘ సభ్యులు తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుండి ముదిరాజులకు జీవనోపాధి కల్పిస్తున్న, భీమన్నగుట్ట ప్రాంతాన్ని కబ్జాకు గురికాకుండా చూడాలని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ను కోరారు. గతంలో కూడా కొన్ని ఎకరాల భూమిని కొందరు కబ్జాకు గురిచేశా రని, ఈ విషయంపై అధికారులకు తెలియజేసినప్పటికీ ఉన్నతా ధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు భీమనగుట్ట ప్రాంతం అన్యాక్రాంతం కాకుండా చూడాలని వేడుకున్నారు. లేనియెడల జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా ఉద్య మాన్ని చేపడతామని ముదిరాజ్ కులస్తులు అధికారులకు హెచ్చరించారు.

## నిర్మల్ నుండి కాశి అయోధ్యకు బస్సు సర్వీసులు



**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 17 ( నినాదం) :** నిర్మల్ ఆర్టీసీ డిపో నుండి ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమం,కాశీ ( వారణాసి) అయోధ్యకు ఈ నెల 27 వ తేదీ సోమవారం బస్సు ప్రారంభిస్తున్నట్లు డిపో మేనేజర్ కే పండరి తెలిపారు. 27వ తేదీ మధ్యాహ్నం 1 గంటలకు నిర్మల్ నుండి బయలుదేరి తెల్లవారు జామున 28వ తేదీన ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం ఆచరించి మధ్యాహ్నం 2 గంటలకు కాశీ (వారణాసి)కి చేరుకుంటుందని తెలిపారు. అదేరోజు రాత్రి కాశీలోనే బస్సు ఉంటుందని, భక్తులు కాశీ విశ్వనాథ టెంపుల్, విశాలక్షి టెంపుల్,అన్నపూర్ణ టెంపుల్, గంగా హారతి అన్ని ఘాట్ లు దర్శించుకున్న తర్వాత 29 వ తేదీ మధ్యహ్నమ్ 3 గంటలకు అయోధ్యకు చేరుకుంటుందని అన్నారు. అక్కడ బాల రాముని దర్శనం, అయోధ్యలో వివిధ దేవాలయాలు దర్శించుకొని రాత్రి అయోధ్య నుండి బయలు దేరి 30 వ తేదీ రాత్రి నిర్మల్ చేరుకుంటుం దన్నారు. ఒకరికి రూపాయలు 6400/- ఉంటుందని, భోజన వసతి ఖర్చులు ప్రయాణికులే భరించాలని సూచించారు. బుకింగ్ కొరకు నిర్మల్ బస్టాండ్ కాని, మా అధికారిక వెబ్ సైట్ టీజీఎస్ఆర్టీసీబస్.ఇన్ సర్విస్ నంబర్ 99999 లో కాని టికెట్ బుక్ చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9959226003, 83280 21517, 7382842582 లో సంప్రదించాలని ఆయన కోరారు.ఈ సౌకర్యాన్ని నిర్మల్ పట్టణ, పరిసరప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలని డిపోమేనేజర్ కే పండరి తెలిపారు.

# రిజర్వేషన్ల బహుజనబందుకు సంపూర్ణ మద్దతు

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ నేతలు**

**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్17( నినాదం) :** బి.సి సంఘాల ఆద్వర్యంలో 18న తెలంగాణబందుకు సంపూర్ణ మాద్దతునిస్తున్నామని తెలంగాణా రాజ్యాధికార పార్టీ నేతలు ప్రకటించారు.శుక్రవారం ప్రెస్ భవన లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, కాంగ్రెస్,టిఆర్ఎస్,బిజెపి పార్టీలు బిసిల జపంచేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.బీసీలకు మేలుచేసినట్లు నటించి నట్టేట ముంచిన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలను హెచ్చరిస్తున్నామన్నారు. నిబద్ధతతో కూడిన తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చిన జీవోతో 42శాతం రిజర్వేషన్ తీసుకరావాలని, లేనిపక్షంలో రాబోయే స్థానిక సంస్థల్లో మిమ్ములను చిత్తుగాఓడించి బీసీలను గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు, వ్యాపారవేత్తలు, కాలేజీలు బందులో స్వచ్ఛందంగా పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా



అధ్యక్షులు గుండవేణ స్వామి,కాజీపేట ఉదయ్, జిల్లా ఉపాధ్యక్షులు అడ్లూరి గంగారం, జిల్లా నాయకులు బొప్పు జాషువా, ఉమ్మల రాజేందర్,పోలుదాసరి రాజయ్య, న్యాతరీ రాజశేఖర్, ఇందారపు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేటి బందును విజయవంతం చేయాలి

**జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు పొన్నం నారాయణ గౌడ్**




**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 17.(నినాదం) :** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని ఈనెల 18 న చేపడుతున్న రాష్ట్రవ్యాప్త బంద్ ను విజయవంతం చేయాలని జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు పొన్నం నారాయణ గౌడ్ పిలుపునిచ్చరు. శుక్రవారం నిర్మల్ ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడారు. అగ్ర కులాలు వారు ఓర్వలేక హైకోర్టులో కేసు వేసి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను నమ్మిస్తూ.. రాజకీయ డ్రామా చేస్తుందని మండిపడ్డారు. రాజకీయంగా బీసీలను ఎదగకుండా అడ్డుపడుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 60 శాతం ఉన్న బీసీలకు రాజకీయంగా వెనుకకు నెట్టుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్ అమలు కాకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే.. రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకోలు, బంద్ లు పాటిస్తూ.. ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బంద్ కు అన్ని పార్టీలు మద్దతు తెలిపాయని, ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా బంద్ పాటించాలని కోరారు.ఇందులో బీసీ సంఘం జాతీయ నాయకులు అనుముల భాస్కర్, డాక్టర్ కత్తి కిరణ్, అశోక్ నాయక్ , ప్రశాంత్ , శివాజీ గౌడ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారుల ఇంత నిర్లక్ష్యమా..?

**ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం**
**అక్రమ కట్టడాన్ని తొలగించాలని కలెక్టరుకు ఫిర్యాదు**

**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్17( నినాదం) :** మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం తో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురయ్యింది. ఏకంగా పట్టణంలోని నడిరోడ్డును ఆనుకొని అక్రమదర్గా నిర్మాణం జరుగుతోంది.రోడ్డును ఆక్రమించుకొని మరీ నిర్మాణం జరుగుతున్నా అధికారులకు పట్టించుకోవడం లేదనే ప్రశ్న తలెత్తుతోంది. అక్రమ నిర్మాణాన్ని వెంటనే కూల్చివేయాలని జిల్లా కలెక్టరుకు సైతం ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 18వ వార్డు పెద్దపల్లి నుండి చందపల్లికి వెళ్లే రోడ్డులో కొంతమంది వ్యక్తులు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని దర్గా నిర్మాణం చేపడుతున్నారని రాష్ట్రీయ హిందూ



పరిషత్ జిల్లా అధ్యక్షుడు జాపతి రాజేష్ జిల్లా కలెక్టరుకు, ఆర్డివో, మున్సిపల్ కమీషనరుకు శనివారం ఫిర్యాదు చేశారు. నిర్మాణాన్ని తొలగించి ప్రభుత్వ భూమిని కాపాడాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి వారు అనుమతి లేకుండా కట్టుకునే చిన్నచిన్న నిర్మాణాలకే పారలు, తట్టలు, పనిముట్లు ఎత్తుకెల్లే మున్సిపల్ సిబ్బందికి, పట్టణ నడిబొడ్డున అక్రమ దర్గా నిర్మాణం కనిపించడం లేదా అని నిలదీశారు. ఇదిలా ఉండగా పలు హిందూ సంఘాలు సైతం అక్రమ దర్గా నిర్మాణం విషయమై మున్సిపల్ కమీషనరుకు సమాచారం ఇచ్చినా పట్టించుకోలేదనే ఆరోపణలు ఉన్నాయి. మున్సిపల్ అధికారులు స్పందించని పక్షంలో హిందూ సంఘాల ఆద్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని వారు హెచ్చరించారు.

# కబ్జారాయుళ్లపై ఉక్కు పాదం

**అయ్యప్ప ఆలయం ముందు ప్రభుత్వ స్థలం అక్రమ నిర్మాణాలను తొలగింపు**
**నిర్మల్‌లో భూ కబ్జా రాయుళ్లపై ఉక్కుపాదం**







**నిర్మల్ ప్రతినిధి ,అక్టోబర్ 17 (నినాదం) :** ప్రభుత్వ భూములను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలను చేపడుతున్న కబ్జా రాయుళ్లపై నిర్మల్ జిల్లా యంత్రాంగం కొరడా ఝుళిపించింది. పట్టణంలోని అత్యంత విలువైన ప్రాంతంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని, అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు. వివరాల్లోకి వెళ్తే.. నిర్మల్ పట్టణం, దివ్యనగర్‌లోని అయ్యప్ప టెంపుల్ ముందు గల సర్వే నెం. 534 లోని ప్రభుత్వ స్థలాన్ని కొందరు భూ కబ్జాదారులు ఆక్రమించి, రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపట్టారు. ఈ విషయం రెవెన్యూ, మున్సిపల్ అధికారుల దృష్టికి రావడంతో, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం కూల్చివేత ఆపరేషన్ ప్రారంభమైంది. తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణలో రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది భారీ బందోబస్తు మధ్య జేసీబీలను ఉపయోగించి అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను కూల్చివేశారు. సుమారుగా కోట్ల రూపాయల విలువ చేసే ఈ ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకుని, చుట్టూ ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారు.


**భూ కబ్జాదారులకు అధికారుల హెచ్చరిక**

భూ కబ్జాలను సహించేది లేదని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములపై కన్నేసి, అక్రమంగా నిర్మాణాలు చేపడితే ఎంతటివారినైనా ఉపేక్షించబోమని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా, నిర్మాణాలను కూల్చివేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను కాపాడటం తమ ప్రాథమిక విధి అని, భవిష్యత్తులో ఈ స్థలాన్ని ప్రభుత్వ అవసరాలకు లేదా ప్రజల ప్రయోజనాలకు వినియోగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిర్మల్ పట్టణంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు అధికమవుతున్న నేపథ్యంలో, అధికారుల ఈ ఆకస్మిక చర్యతో భూ కబ్జాదారుల్లో కలవరం మొదలైంది.

# ప్రతిక స్వేచ్ఛకు సంకెళ్లు.. ప్రజాస్వామ్యానికి చేటు

**పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్**
**సాక్షి ఎడిటర్ పై వేధింపులకు**
**నిరసనగా పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన**
**సంఘీభావం ప్రకటించిన వామపక్ష పార్టీలు,బీఆర్ఎస్ నేతలు**
**పత్రిక స్వేచ్ఛ పై దాడి హేయమైన చర్య**
**సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**





**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 17(నినాదం) :** పత్రికలు స్వేచ్ఛగా పనిచేయగల సమాజంలోనే ప్రజాస్వామ్యం పరఢవిల్లుతుంది. అటువంటి ప్రతిక స్వేచ్ఛకు సంకెళ్లు వేస్తే ప్రజాస్వామ్యానికి చేటు చేసినట్లేనని పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సాక్షి ఎడిటర్ పై ఏపీ పోలీసులు వేధింపులు, అక్రమ కేసులకు నిరసనగా తెలంగాణ స్తూపం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, అనంతం రాజీవ్‌రహదారి పై వివిధ ప్రజాసంఘాలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఏపీ ప్రభుత్వానికి, ఏపీ పోలీసుల వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేసి ప్లేకార్డులు ప్రదర్శించారు. ఈసందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ,విమర్శనాత్మకమైనస్వతంత్రమైన, పరిశోధనాత్మకమైన పత్రిక స్వాతంత్ర్యం ఏ ప్రజాస్వామిక రాజ్యానికైనా జీవనాడి వంటింద ని నోబెల్ శాంతి బహుమతి గ్రహీత నెల్సన్ మండేలా చెప్పారని గుర్తుచేశారు. ప్రజాస్వామ్యానికి మూల స్తంభాల్లో ఒకటైన మీడియా ప్రతిపక్ష పాత్ర పోషించడం సర్వసాధారణం. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతున్నారనే కక్షతో సాక్షి పై కత్తికట్టి, సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి పై పోలీసుల వేధింపులు చేయటం సరికాదన్నారు. పత్రికల్లో సమాజంలో జరుగుతున్న వివిధ అంశాలను ప్రచురిస్తుంటారని దాని పై ప్రభుత్వానికి ఏవైనా అభ్యంతరాలుంటే వివరణ ఇవ్వాలి తప్ప కేసులు బనాయించి బెదిరించాలని చూడటం పత్రికా స్వేచ్ఛను హరించడమేనన్నారు. బీఎన్ఎస్ 179(1) వంటి అసంబద్ధమైన సెక్షన్ల కింద నోటిసులు ఇవ్వటం, సోర్స్ వివరాలను అడగటం వంటి చర్యలు అధికార దుర్వినియోగం పరిధిలోకి వస్తాయని సుప్రీకం కోర్టు రోమేష్ థాపర్, ఆర్ణబ్ గోస్వామి, న్యూస్‌క్లిక్ కేసులల్లో సుప్రీంకోర్టు వ్యాఖ్యనించింది. ఏప ముఖ్య మంత్రి చంద్రబాబు అనుసరిస్తున్న ధోరణులు హిట్లర్, ముస్సోలిని లాంటి నియంత పోకడలను తలపిస్తూ మీడియా గొంతుకను నొక్కాయాలని చూస్తున్న ప్రభుత్వ వైఖరిని ముక్తకంఠంతో ఖండించటం ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పై ఉందన్నారు. ఇది కేవలం సాక్షి సమస్య కాదు. ఈరోజు ఇది సాక్షికి సమస్య కావచ్చు. పాత్రికేయులు, ప్రజాస్వామిక వాదులు మేల్కొనకోకపోతే ఇది రేపు అందరికి, ముఖ్యంగా ప్రజాస్వామ్యంకు పెనుసమస్యగా పరిణమిస్తుందన్నారు. అందుకే పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ తరుపున ఈ నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ప్రభుత్వాలు పత్రికా స్వేచ్ఛ పై దాడి చేయడం దారుణమని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పత్రికలు పనిచేస్తున్నాయి. ప్రభుత్వం చేసే తప్పిదాలను ఎత్తి చూపితే ప్రభుత్వం దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేయడం హేయమైన చర్ అన్నారు. సుప్రీం కోర్టు గైడ్ లైన్స్కు విరుద్ధంగా పత్రికల్లో వచ్చిన వార్తల సోర్సు వివరాలు అడగడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. సాక్షి ఎడిటర్ పై కక్ష సాధింపు చర్యలు ఆపాలని డిమాండ్ చేశారు. విచారణ పేరుతో సాక్షి కార్యాలయాల్లో పోలీసులు హల్చల్ చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అన్నారు. ఈకార్యక్రమంలో ఆరెల్లి మల్లేష్, ఎర్రోజు వేణుగోపాల్ , బెజ్జంకి నరేష్ ,కాల్వ రమేష్, ముద్దసాని సమ్మయ్య, మోత్కూరి శ్రీనివాస్, కీర్తి రమేష్, లైశెట్టి రాజు , కేతిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, ఆరుకుటి మల్లేష్ యాదవ్, అద్దగుంట రాజేందర్, మర్రి సతీష్‌రెడి,కొయ్యాడ తిరుపతి,మొగిలి, కత్తెర్ల చందర్, మేకల సంతోష్, వెంకటేష్ , మరుపాక అంజయ్య, సంకే రాజు, తోట సతీష్, చందర్, ప్రసాద్ , దొమ్మటి రాజేష్, నల్లాపు తిరుపతి, తిరుమల సురేష్, నాగపూర్ తిరుపతి, హరిప్రసాద్, మామిడాల కుమార్, గాదె బాలయ్య, తాళ్ల రమేష్, గుర్రం వంశీ, జంగ సంపత్ యాదవ్, గొర్రె తిరుపతి, ముంజే శ్రీనివాస్, అమర్, శ్రీనివాస్, బాలయ్య, వినయ్, కుమార్, శ్రీనివాస్, వామపక్ష నాయకులు కల్లేపల్లి అశోక్, సీపల్లి రవీందర్, మానస్ కుమార్, బీఆర్ఎస్ నేతలు ఉప్పు రాజ్ కుమార్, పెంచల శ్రీధర్, బొడ్డుపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకేరోజు నాలుగు మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే రామారావు పటేల్

**251 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ**




**నిర్మల్ ప్రతినిధి,(భైంసా). అక్టోబర్ 17(నినాదం) :** శుక్రవారం నియోజకవర్గంలోని పర్యటనలో భాగంగా పేద కుటుంబాలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆసరా పథకాలు ఇస్తాయని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. అయన కుంటాల, బాసర, ముధోల్, లోకేశ్వరం మండలాల్లో పర్యటించి 251 మందికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులనుఅందించిన సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు త్వరిత గతిన అందించాలన్న ఉద్దేశంతో చెక్కుల పంపిణీ ప్రక్రియ . వెంటనే చేపట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా వారి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఇచ్చిన మాట ప్రకారం లక్ష రూపాయలతో పాటు 10 గ్రాముల బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా లోకేశ్వరం మండలంలోని అర్లీ వంతెనకుప్రభుత్వం నిధులు మంజూరు చేసి టెండర్ ప్రక్రియ ప్రారంభించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు. దశలవారీగా నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి పాటు పడతానన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ లు, ఆయా శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.




# మంథనిలో కోట్లు ముంచిన కేటుగాడి అరెస్టు



**మంథని టౌన్ అక్టోబర్ 17 (నినాదం):** మంథని పట్టణంలో వ్యాపారాల పెట్టుబడి పేరిట భారీ ఎత్తున అప్పులు తీసుకొని నమ్మించి మోసం చేసిన కేటుగాడు బంధం చంద్రశేఖర్ ను పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు. మంథని పట్టణానికి చెందిన బండారి రాజేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం రాత్రి బంధం చంద్రశేఖర్ ను మంథని పోలీసులు అరెస్ట్ చేసి మంథని కోర్టులో జడ్జి లేని కారణంగా గోదావరిఖని జడ్జి ఎదుట హాజరుపరచి కరీంనగర్ జైలుకు రిమాండ్ చేయడం జరిగింది. బాధితుల వద్ద రూ. 5 కోట్ల నుండి రూ.6 కోట్ల మేరకు పథకం ప్రకారము నమ్మించి సుమారు 25 మంది బాధితుల నుండి వడ్డీ ఎక్కువ ఇస్తాను అని ఆశ చూపి కోట్ల వసూ లు చేసినట్లు సమాచారం. మంథని పరిధిలో జులాయిగా తిరుగుతూ మోసాలకు పాల్పడు తున్న చంద్రశేఖరను కఠినంగా శిక్షించాలని బాధితులు కోరుతున్నారు. మరో బాధితుడు ఆకుల కిరణ్ మాట్లాడుతూ భర్త కు తెలియకుండా భార్య దగ్గర భార్యకు తెలియకుండా భర్త దగ్గర లక్షల రూపాయలు అప్పులు తీసుకొని మోసం చేశారని బ్యాంకులను సైతం తప్పుడు డాక్యుమెంట్లు పెట్టి మోసం చేసి లక్షల రూపాయలు అప్పులు చేశాడని ఆయన పేర్కొన్నారు ఇలాంటి మోసగాళ్లను నమ్మి ఎవరు అప్పులు ఇవ్వకూడదని సూచించారు. బంధం చంద్రశేఖర్ పై మరో ఐదుగురు బాధి తులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వారెంట్లు పెండింగ్లో ఉన్నట్లు సమాచారం. హెడ్మాస్టర్ తాడిచర్ల రాజేశ్వరరావు, ఆకుల కిరణ్, కమ్మగోని రవి లు పోలీసులు ఫిర్యాదులు చేసినట్లు సమాచారం.

# బీసీ బంద్‌ను విజయవంతం చేయండి

**బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎగోళపు శంకర్ గౌడ్**



**మంథని టౌన్, అక్టోబర్17 (నినాదం) :** కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల లో 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ప్రజల ముందు వాగ్దానాలు చేసి జీవోల పేరట రెండు సంవత్సరాల సమయాన్ని వృధా చేసి బహుజన బిడ్డలను దగా చేసిన ప్రజా వంచన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పై నేడు చేపట్టిన బీసీ బంద్ కు మంథని డివిజన్ కు చెందిన బీసీ సంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు తెలియజేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎగోళం శంకర్ గౌడ్ తెలిపారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు మంథని లోని బస్సు డిపో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అన్ని రకాల వ్యాపార సముదా యాలు బంద్ కు సహకరించాలని వారు కోరారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్**

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 17(నినాదం) :** 2025-26 ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వర్ రావు తో కలిసి జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారులు, విస్తరణాధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యదర్శులు, ఐ కె పిఏపిఎంలు, సిసిలు, విఓఏలకు నిర్వహించిన శిక్షణ కార్యక్ర మానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ (వానాకాలం) సీజన్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సంబంధిత శాఖల సమన్వయంతో పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జిల్లాలో సుమారుగా 44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని, దాదాపు 30 వేల టన్నుల ధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ నెల 24వ తేదీలోగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, 40 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం ఏ గ్రేడ్ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 369 రూపాయలు మద్దతు దడగా నిర్ణయించడం జరిగిందన్నారు. సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకుని తేమ శాతం నిబంధనలకు లోబడి ఉండేలా చూసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను ఎత్తు ప్రదేశంలో ఏర్పాటు చేయాలని, దొడ్డు రకం, సన్న రకం ధాన్యాలను కొనుగోలు చేసేందుకు వేరువేరు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, గన్ని సంచులను సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. టార్పాలిన్ కవర్లు, ప్యాడి క్లీనర్లు, డ్రయ్యర్లు, తేమశాతం యంత్రాలు ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, ట్యాబ్ లను అందుబాటులో ఉంచి రైతుల వద్ద నుండి క్రమ పద్ధతిలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించాలని, తూకం వేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు మాత్రమే తరలించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. రైస్ మిల్లులకు తరలించిన ధాన్యాన్ని మిల్లర్లు త్వరగా దిగుమతి చేసుకునే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో వరి ధాన్యం కొనుగోలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్వక్ అహ్మద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ధాన్యం అమ్మిన రైతుల ఖాతాలలో
# 72 గంటల్లో డబ్బులు జమ

**రైతులు సన్నధాన్యాన్ని పండించాలి**

**అత్యధిక ధాన్యం పండించే జిల్లాలలో నల్గొండ రెండవది**

**రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 17 (నినాదం):** ధాన్యం అమ్మిన రైతుల ఖాతాలలో ధాన్యం డబ్బులను 72 గంటలు జమ చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు .శుక్రవారం అయన నల్గొండ జిల్లా ,తిప్పర్తి మండలం, కంకణాలపల్లి ,అంతాయ గూడెం, మామిడాలపల్లి గ్రామాలలో ఐకెపి ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అంతేగాక కంకణాలపల్లి లో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. తిప్పర్తి మండల కేంద్రంలో దాన్యాన్ని తరలించే లారీలను జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మాట్లాడుతూ రైతుల కళ్ళల్లో సంతోషాన్ని చూడడమే తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. అందుకే ప్రభుత్వం రైతులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, ఇందులో భాగంగా ఈ సంవత్సరం ఖరీఫ్ ధాన్యం అమ్మిన రైతులకు డబ్బులు చెల్లించేందుకుగాను 25వేల కోట్ల రూపాయలను క్యాబినెట్ కేటాయించినట్లు వెల్లడించారు. రైతులు ధాన్యం అమ్మిన డబ్బుల కోసం నిరీక్షించాల్సిన అవసరం లేదని, 72 గంటల్లో వారి ఖాతాలలో జమ చేస్తామని, ఒకవేళ డబ్బులు జమ కాకుంటే తనకు నేరుగా ఫోన్ చేయవచ్చు అని తెలిపారు. రాష్ట్రంలోనే నల్గొండ జిల్లా అత్యధికంగా ధాన్యం పండించే రెండవ జిల్లాగా నిలిచిందని, అయితే రైతులు సన్న ధాన్యాన్ని ఎక్కువగా పండించాలని, ఈ దిశగా అధికారులు ప్రోత్సహించాలని సూచించారు. ధనవంతుల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం పెదలందరికి రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నదని, అందువల్ల సన్నబియాని ఎక్కువగా పండించాలన్నారు. నిజామాబాద్ జిల్లాలో 75% సన్న బియ్యం పండిస్తున్నారని, అందువల్ల నల్గొండ జిల్లాలో సైతం సన్నబియ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ధాన్యం సేకరణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని, ఇందులో భాగంగా ఆర్ అండ్ బి శాఖ ద్వారా 6600 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణం చేపట్టామని,4500 కోట్ల రూపాయలకు ఇటీవలే క్యాబినెట్ అనుమతి తీసుకున్నామని త్వరలోనే టెండర్లు పిలిచి జనవరిలో రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్లు,గ్రామాల నుండి మండలాలకు సింగిల్ రహదారి సౌకర్యాన్ని కల్పిస్తున్నామని, ఇందుకు క్యాబినేట్ కూడ అనుమతించడం జరిగిందని ఆయన వెల్లడించారు. రహదారి, రవాణా సౌకర్యం బాగున్నప్పుడే రైతులు పండించిన ఉత్పత్తులను మార్కెట్ కు తీసుకు వెళ్ళేందుకు వీలు కలుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పేదలకు 7 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని, 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని ,గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి. అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి , డి ఎస్ ఓ వెంకటేష్,పౌర సరఫరాల డి ఎం గోపికృష్ణ ,డి సి ఓ పత్యానాయక్, డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి, పాశం రాంరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతోనే
# నగరాభివృద్ధి సాధ్యం

**మంత్రి తుమ్మల**

**ఖమ్మం తాగునీటి పనులకు రూ.220 కోట్లు మంజూరు**

**ముస్తఫానగర్ బీసీ బాలుర వసతి గృహానికి శంకుస్థాపన చేసిన మంత్రి**





**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 17 (నినాదం):** ఖమ్మం నగరంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.మంత్రి శుక్రవారం ముస్తఫానగర్‌లో రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీసీ బాలుర వసతి గృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముస్తఫానగర్‌లో బీసీ వసతి గృహానికి రూ.3 కోట్లు, నగరంలోని పాతబడి కూలిపోతున్న మూడు సంక్షేమ హాస్టల్స్ పునర్నిర్మాణానికి మొత్తం రూ.9 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. హాస్టల్ నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేసి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల అంగీకారం ఉంటే బోనకల్ రోడ్డు వెడల్పు పనులు చేపడతామని మంత్రి పేర్కొన్నారు. నగర అభివృద్ధికి రోడ్డు విస్తరణ అవసరమని అన్నారు.ప్రజలు ప్లాస్టిక్, చెత్తను రోడ్లు, కాల్వల్లో వేయకుండా పరిశుభ్రత పాటించాలని సూచించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచితేనే ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుంది. లేకపోతే అనవసరంగా ఆసుపత్రుల పాలు కావలసి వస్తుందని హెచ్చరించారు.ఖమ్మం నగర త్రాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం రూ.220 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు.రాబోయే వేసవిలో ఎక్కడా నీటి కొరత లేకుండా ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు అందించడమే లక్ష్యమని అన్నారు.పేద విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి గురుకులాల్లో డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచినట్లు తెలిపారు. మన సంపాదనను పిల్లల భవిష్యత్తు కోసం వినియోగించాలి, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మన చేతుల్లోనే ఉంది, అని మంత్రి పేర్కొన్నారు.రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించాలని, నష్టపోయిన వారికి పూర్తి పరిహారం అందిస్తున్నామని తెలిపారు. రైల్వే స్టేషన్ రోడ్డు వెడల్పు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. కార్పొరేటర్లు తమ డివిజన్లలో విస్తరించాల్సిన రోడ్ల వివరాలు అందించాలని మంత్రి సూచించారు.భగవంతుని దయ, ప్రజల ఆశీర్వాదంతో ఖమ్మం జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం వహించే అవకాశం దక్కిందని, భవిష్యత్తులో కూడా నగరాభివృద్ధి దిశగా నిరంతరం కృషి చేస్తాను అని మంత్రి తుమ్మల అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, స్థానిక కార్పొరేటర్ రోజ్‌లీన, బీసీ సంక్షేమ అధికారిణి జి.జ్యోతి, ఆర్డీవో నర్సింహారావు, ఇఇలు రంజిత్, కృష్ణలాల్, సహాయ కమిషనర్ అనిల్‌కుమార్, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**శ్రీ విధుశేఖర భారతి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన**
# ధర్మ విజయ యాత్రలో ఈటల రాజేందర్


**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లిలో నిర్వహించిన శృంగేరి పీఠం జగద్గురువులు శ్రీ విధుశేఖర భారతి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్మ విజయ యాత్ర కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శ్రీ విధుశేఖర భారతీ స్వామి ధర్మ విజయ యాత్రను ప్రారంభించారన్నారు. దేశ ప్రజానీకంలో ఆధ్యాత్మిక చింతన పెంచేందుకు, ప్రజలకు మనశ్శాంతిని కలిగించాలని మీరు చేస్తున్న ఈ కర్తవ్యం సంపూర్ణంగా నెరవేరాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. సంపద ఎంత ఉన్నా మానవాళికి కావలసింది శాంతి, సంపద మాత్రమే శాంతిని, సుఖాన్ని ఇవ్వలేదని ప్రజలకు అర్థమైందన్నారు. ప్రపంచ మానవాళికి దిక్సూచి మన భారతదేశం, మన సనాతన ధర్మం. ఈ సనాతన ధర్మం గొప్పతనాన్ని సర్వేజనా సుఖినోభవంతు అనే సిద్ధాంతాన్ని మరొకసారి ప్రపంచానికి చాటి చెప్పడం సంతోషం అన్నారు. ఒకనాడు శంకరాచా ర్యులు ప్రవచించిన ఆధ్యాత్మిక చింతన మరోసారి గుర్తుచేస్తూ ప్రపంచానికి విశ్వగురు స్థానంలో భారతదేశాన్ని నిలిపేందుకు మీరు చేస్తున్న ప్రయత్నానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# రాంపల్లిలో హనుమాన్ విగ్రహం ధ్వంసం



**హిందువు మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిన ఘోర ఘటన**









**కీసర, అక్టోబర్ 17, (నినాదం):** మేడ్చల్ జిల్లా, కీసర మండలం నాగారం మున్సిపల్ రాంపల్లి గ్రామంలో రామాలయం ముందు ఉన్న శ్రీ హనుమాన్ విగ్రహం అర్ధరాత్రి దుండగులు ఎడమ చేతి వైపు ఉన్న గదను, విగ్రహమును ధ్వంసం చేశారు. ఇది ప్రతి హిందూ మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిన ఘోర ఘటన అని ఈ దారుణ చర్యకు పాల్పడ్డ దుండగులకు కఠిన శిక్ష వేయాలని రాంపల్లి రామాలయం వద్ద హిందూ సనాతన ధర్మం ఎటువంటి పార్టీలకు సంబంధం లేకుండా హిందువులందరూ విచ్చేసి హనుమాన్ విగ్రహం ధ్వంసం పై ఆగ్రహం చెంది అన్ని వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, భక్తులు, హిందూ సంఘాల ప్రజలు, గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. గ్రామస్తుల వివరాలు ప్రకారం.. రాంపల్లి రామాలయం ముందు శ్రీ హనుమాన్ విగ్రహం దుండగులు అర్ధరాత్రి ధ్వంసం చేశారని చుట్టుప్రక్కల సీసీ కెమెరాలు పనిచేయకపోవడంపై కాలనీవాసులు ప్రజాప్రతినిధులపై, పోలీసులపై అదేవిధంగా ఎటువంటి పార్టీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎటువంటి పార్టీలకు సంబంధం లేకుండా ప్రజలు రామాలయంకి చేరుకొని ధర్నా నిర్వహించారు, విషయం తెలుసుకున్న కీసర పోలీస్ స్టేషన్ సీఐ, సిబ్బంది, ఏసిపి వెంకట్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ఎవరైతే ఇటువంటి విగ్రహ ధ్వంసానికి చేపట్టారో వారికి త్వరలో పట్టుకొని కఠిన శిక్ష వేస్తామని మరల దేవత విగ్రలపై ధ్వంశాలకు పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం పలు కాలనీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు మీడియాతో మాట్లాడుతూ... ఇటువంటి విగ్రహ ధ్వంసాలకు పాల్పడిన దుండగులకు కనివిని ఎరుగని విధంగా శిక్షపడేటట్టు చేస్తామని తెలిపారు. అదేవిధంగా ఘటన స్థలానికి బిజెపి నాయకుడు రామచంద్ర రావు, ఈటెల రాజేందర్, నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్ర రెడ్డి విచ్చేసి విగ్రహం ధ్వంసం చేసిన వారిపై కఠినమైన చర్య తీసుకునే వరకు ఈ దీక్ష కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి నాగారం మున్సిపల్ అన్ని వార్డుల కౌన్సిలర్లు, హిందూ సంఘం ప్రజలు, భక్తులు, గ్రామస్తులు భారీ ఎత్తున పాల్గొని ధర్నా నిర్వహించారు.



# 650 కోట్ల వసూళ్లను దాటేసిన కాంతారా

**కన్నడ నటుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో వచ్చిన కాంతార చాప్టర్ 1 చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. ఇప్పటికే ఇప్పటికే రూ.650 కోట్లను అలవోకగా దాటి బాహుబలి ది బిగినింగ్ రికార్డును బద్దలుకొట్టిన ఈ చిత్రం తాజాగా గదర్ 2 రికార్డును అధిగమించింది. గదర్ 2 చిత్రం వరల్డ్ వైడ్‌గా రూ.700 కోట్ల వసూళ్లను సాధించగా.. ఈ రికార్డును చెరిపివేస్తూ.. కాంతార రూ.717 కోట్లతో దూసుకుపోతుంది. దీంతో దేశంలో అత్యధిక వసూళ్లు సాధించిన టాప్-20 చిత్రాల్లో కాంతార 16వ స్థానానికి ఎగబాకింది. 2025లో అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాల్లో రెండో ప్లేస్ దక్కించుకుంది. ఈ సినిమాలో రుక్మిణి వసంత్ కథానాయికగా నటించగా గుల్షన్ దేవయ్య, జయరాజ్ కీలక పాత్రల్లో నటించారు.**





NINADAM CINEMA

## ఎల్లమ్మ సినిమా హీరోగా
# దేవిశ్రీప్రసాద్

**కోడై కూస్తున్న సోషల్ మీడియా**

బలగం వేణు నిర్మించనున్న ఎల్లమ్మ సినిమాకు అరుదైన హీరో దొరికాడు. బలగం వంటి సూపర్ సక్సెస్ తర్వాత వేణు ఎల్లమ్మ అనే మరో చిత్రాన్ని తెరకెక్కించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. దిల్ రాజు ఈ సినిమాను నిర్మిస్తోండగా ఎడాదిన్నరగా హీరో విషయంలో తర్జన భర్జనలు జరుగుతూ ఉన్నాయి. నాని, నితిన్, శర్వానంద్, నిఖిల్, బెల్లంకొండ శ్రీనివాస్ ఇలా నలుగురైదుగురు పేర్లు తెరమీదకు వచ్చి పోవడం జరిగిపోయాయి. ఇక కథానాయకల విషయంలోనూ సాయి పల్లవి, కీర్తి సురేశ్‌ల మధ్యే చర్చలు నడుస్తున్నట్లు వార్తలు ఎప్పటినుంచో ఉన్నాయి. అయితే.. తాజాగా ఈ స్థానంలోకి సంగీత దర్శకుడు దేవీ శ్రీ ప్రసాద్ పేరు రావడం సినీ లవర్స్‌ను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో హాల్‌చల్ చేస్తోంది. అంతేగాక ఈ సినిమాకు దేవీనే సంగీతం కూడా అందించనున్నట్లు సమాచారం.ఇప్పటికే డ్యాన్స్, నటనలోనూ దేవీకి అద్భుత ప్రతిభ ఉంది. అయితే ఈ వార్తల విషయంలో ఇప్పటివరకు అధికారిక ప్రకటన అయితే లేదు. మేకర్స్ , దర్శకుడు వేను, దిల్ రాజు, దేవీ శ్రీ ప్రసాద్ స్వయంగా స్పందిస్తే తప్ప ఈ వార్తలపై క్లారిటీ రాదు. ఇదిలాఉంటే.. కుమారి 21ఎఫ్ సినిమా సమయంలో దేవి శ్రీ ప్రసాద్‌ని నా ఎస్వీసీ బ్యానర్ లో సుకుమార్ దర్శకత్వంలో హీరోగా పరిచయం చేస్తాను అని దిల్ రాజు గతంలోనే మాట ఇచ్చాడు. కానీ దశాబ్దం గడిచినా అది ముందుకు పడలేదు. ఇప్పుడు ఈ చిత్రంతో అటు వేణు, ఇటు డీఎస్పీ ఇద్దరిని కలిపి సినిమా తీస్తే దిల్ రాజు ఇచ్చిన మాట కూడా నేరవేరినట్లే అవుతుందని టాక్ వినిపిస్తోంది. అయితే ఎల్లమ్మ సినిమా విషయంలో ఎలాంటి వార్తలు వస్తాయో ఎదురు చూడాలి.

## ఆకట్టుకోలేక పోయిన
# తెలుసు కదా మూవీ

డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్న సిద్ధు జొన్నలగడ్డను 'జాక్' సినిమా రిజల్ట్ నిరాశ పర్చింది. దాంతో కాస్తంత జాగ్రత్త పడుతూ 'తెలుసు కదా' మూవీని చేశాడు. నీరజ కోనను దర్శకురాలిగా పరిచయం చేస్తూ, ఈ మూవీని టీజీ విశ్వప్రసాద్, ఆయన కూతురు కృతి నిర్మించారు. వరుణ్ (సిద్ధు జొన్నలగడ్డ) ఓ అనాథ. అతని స్నేహితుడు అభి (వైవా హర్ష). ఇద్దరూ చిన్నప్పటి నుంచి కలిసే పెరుగుతారు. మొదటి నుండి తనకంటూ ఓ సొంత కుటుంబం ఉండాలని కలలుకంటూ ఉంటాడు సిద్ధు. తన ప్రమేయం లేకుండానే జరిగిన ఓ బ్రేకప్ తర్వాత బుద్ధిగా అంజలి (రాశీఖన్నా)ని పెళ్లి చేసుకుంటాడు వరుణ్. పెళ్ళి అయిన కొన్ని నెలలకే అంజలికి పిల్లలు పుట్టరనే విషయం తెలుస్తుంది. దాంతో సరోగసీ ద్వారా పిల్లలను కనాలని అనుకుంటారు. అందుకోసం రాగ కుమార్ (శ్రీనిధి శెట్టి) అనే డాక్టర్ ముందు కొస్తుంది. వరుణ్, అంజలికి తాను సరోగసీ ద్వారా బిడ్డ కంటానని చెబుతుంది. అందుకు వరుణ్ అంగీకరించాడా? వరుణ్ కూ రాగాకు ముందే పరిచయం ఉందా? ఆ పరిచయాన్ని ఎందుకు వీళ్ళిద్దరూ అంజలి దగ్గర దాచి పెట్టారు? దాని పర్యవసానం ఏమిటీ? అనేది మిగతా కథ. ముక్కోణ ప్రేమకథా చిత్రాలకు కొదవలేదు. ప్రతి యేడాది ఎన్నో అలాంటి సినిమాలు వస్తూనే ఉంటాయి. ఇది అదే తరహా రోమ్ కామ్ మూవీ అయినా... ఇందులో విషయం కాస్తంత భిన్నమైంది. ముక్కోణ ప్రేమకథ కంటే కూడా పెళ్ళైన తర్వాత ఓ యువకుడి జీవితంలో జరిగిన విచిత్రమైన సంఘటనలను బేస్ చేసుకుని సాగే కథ ఇది. కొత్తగా పెళ్ళైన ఓ జంట మధ్యలోకి సరోగసీ మదర్ గా ఎక్స్ గర్ల్ ఫ్రెండ్ వస్తే ఎలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయనే అంశంతో నీరజ కోన ఈ కథను రాసుకున్నారు. ఫస్ట్ హాఫ్ ఆసక్తికరంగా సాగినా... సెకండ్ హాఫ్ లో వరుణ్ నిజాన్ని బయటపెట్టిన తర్వాత మూవీ స్పీడ్ తగ్గిపోయింది. అక్కడ నుండి క్లయిమాక్స్ వరకూ లవ్ అండ్ హేట్ రిలేషన్ లోనే కథంతా సాగింది. ఈ మూడు పాత్రల్లో ఎవరికి వారు... తాము తీసుకున్న నిర్ణయం కరెక్ట్ అనే భావనలో ఉన్నా... థియేటర్లోని ప్రేక్షకుడు మాత్రం ఎవరి పక్షానా నిలబడే పరిస్థితి ఉండదు. నాలుగు పాత్రల చుట్టూనే సినిమా అంతా సాగడం బోర్ కొట్టిస్తుంది. ద్వితీయార్థంలో డ్రామాను పక్కన పెట్టేసి, డైలాగ్స్ మీద మూవీని నడిపే ప్రయత్నం చేసింది నీరజా కోన. తీవ్రమైన భావోద్వేగాలను పండించాల్సి చోట పై పై సన్నివేశాలతో సినిమా సాగిపోయింది. లైఫ్ లో చిల్ అవ్వాలనుకునే కేర్ ఫ్రీ గర్ల్ గా శ్రీనిధి శెట్టి బాగానే చేసింది. రాశీ ఖన్నా పాత్ర హుందాగానే సాగినా సెకండ్ హాఫ్ లోని ట్విస్ట్ అండ్ టర్న్ ను ఎక్స్ ప్రెస్ చేయడంలో లోటు కనిపించింది. హీరో స్నేహితుడిగా వైవా హర్ష బాగా చేశాడు. అతని పాత్రే సినిమాలో కొంత రిలీఫ్ ను ఇచ్చింది. మిగిలిన మూడు, నాలుగు పాత్రలు ఇలా వచ్చి అలా వెళ్ళిపోయేవే... ఏ పాత్రకూ ప్రాధాన్యం లేదు.





## సామ్రాజ్యం
# ప్రోమో విడుదల చేసిన ఎన్టీఆర్

తమిళ అగ్ర హీరో శిలంబరసన్ టీఆర్ అలియాస్ శింబు హీరోగా జాతీయ అవార్డు దర్శకుడు, క్రియేటివ్ జీనియస్ వెట్రిమారన్ తెరకెక్కిస్తున్న చిత్రం అరసన్. తెలుగులో సామ్రాజ్యం పేరుతో రానుంది. తాజాగా ఈ చిత్రం ప్రోమోను యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఎక్స్ ద్వారా శుక్రవారం ఉదయం విడుదల చేశారు. ఇంకా షూటింగ్ పూర్తిగా పట్టాలెక్కని ఈ చిత్రం ఉత్తర చెన్నై నేపథ్యంలో గ్యాంగ్‌స్టర్ కథతో రూపొందుతుండగా అనిరుధ్ సంగీతం అందిస్తున్నాడు. తాజాగా విడుదల చేసిన ప్రోమో 4 నిమిషాలకు పైగా ఉండడమే గాక చూస్తే చాలా రా అండ్ రస్టిక్ లాగా ఉంది. హాత్యా నేరం అభియోగంతో కోర్టుకు వచ్చిన హీరో జడ్జి ముందు నాకేమీ తెలియదు నన్ను ఇరికించారు అని చెబుతూనే మరో వైపు యంగ్ హీరో ముగ్గురిని నరికి చేతులు కడిగే సన్నివేశాలను ప్రజెంట్ చేశారు. బ్యాగ్రౌండ్ స్కోర్ కూడా బాగానే ఉంది. ప్రోమో ఆరంభఃలో జైలర్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ ఎంట్రీ అతనితో హీరో మాట్లాడే డైలాగ్స్ అదిరిపోయాయి. ముఖ్యంగా నా స్టోరీని ఎవరితో చేపిద్దామనుకుంటున్నారు.. ఎన్టీఆర్‌తో చేపించండి కుమ్మేస్తాడు అంటూ శింబ ఉచెప్పే డైలాగ్ ఆకట్టుకునేలా ఉంది. గతంలో వెట్రిమారన్, ధనుష్ కాంబోలో వచ్చిన వడ చెన్నై సినిమాను యూనివర్స్‌గా మార్చి అందులో ఓ పార్ట్‌గా ఈ సినిమాను తీసుకు వస్తున్నారు. ఇదిలాఉంటే ఈ చిత్రంలో సమంత, కీర్తి సురేశ్, సాయి పల్లవిలు ముగ్గురిలో ఇద్దరు కథానాయికలుగా చేయనున్నట్లు తెలుస్తోంది.



## సరదాగా సాగే కథతో కె ర్యాంప్

ఈ సినిమా చేయాలని అనుకున్నప్పుడే దీపావళికి విడుదల చేయాలని నిర్ణయించుకున్నాం. ఖచ్చితంగా కుటుంబ సభ్యులందరూ కలసి చూసే చిత్రం అవుతుందని నమ్మాం. మేము అనుకున్న దానికంటే సినిమా బాగా వచ్చింది. నన్నూ, మా చిత్ర బృందాన్ని నమ్మండి. ఈ దీపావళి పండుగ 'కె.ర్యాంప్' తో మరింత సరదాగా ఉంటుంది. ఇకపై నా అభిమానులు గర్వపడేలా సినిమాలు చేస్తా' అని హీరో కిరణ్ అబ్బవరం అన్నారు. కిరణ్ హీరోగా జైన్స్ నాని తెరకెక్కించిన చిత్రమిది. యుక్తి తరేజా కథానాయిక. హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బేనర్లపై రాజేశ్ దండా, శివ బొమ్మక్ నిర్మించారు. ఈ నెల 18న విడుదలవుతోన్న సందర్భంగా గురువారం చిత్రబృందం ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ఈ సందర్భంగా ఇంకా ఆయన మాట్లాడుతూ.. మాపై నమ్మకంతో రండి కడుపుబ్బా నవ్వించి తీరుతాం అని థియేటర్‌లో ఒక్కొక్కడికి బుర్రపాడు.. గుడ్డలు జారుడే అనేలా సినిమా ఉంటుందన్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787